ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
4-3-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 33 పేజీలు: 10+4 వెల: 6.50

జైలు బద్దలు కొట్టి 3వేల మంది పరార్

అధ్యక్ష రేసులో దూసుకుపోతున్న ట్రంప్

5లో




# సస్యవిప్లవం సాధిస్తున్నాం



- వ్యవసాయంలో అధిక దిగుబడుల కోసం 'ప్లాంట్ డాక్టర్' • వేలకోట్ల పెట్టుబడులతో సాగు అభివృద్ధి • ఆధునిక సేద్యపు విధానాలు అమలు
- ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం: సిఎం జగన్

**విజయవాడ,మార్చి 3 ,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అతిపెద్ద ఆర్ధిక వనరుగా వ్యవసాయ రంగాన్ని తీర్చిదిద్దుతున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వ్యవసాయానికి సంబంధించి ఉత్పత్తిరంగంలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇప్పటికే ఈ ఆలోచనా విధానంలో వ్యవసాయ రంగంలో పలు క్రియాత్మక చర్యలు తీసుకున్నామన్నారు. పంటల సాగుకు ఈ ఉద్దేశం సహకరిస్తుందన్నారు. మట్టి నమునాలను సేకరించి పరీక్ష చేయడం. భూసార వృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అత్యంత సేంద్రీయ విధానాన్ని తక్కువ పెట్టుబడితో నిర్వహించే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయం, ఆక్వా ఇతరంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు. అమలు అంశాలపై సిఎం జగన్ ఆయారంగాల అధికారులతో తరచు నిర్వహించే సమీక్షల్లో భాగంగా పలు మార్గదర్శకాలు అందిస్తున్నారు. సీఎంవో,వ్యవసాయ పశుసంవర్ధకశాఖలను నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి వ్యవసాయం, సంబంధిత ఆధార పరిశ్రమలపై ప్రత్యేక శ్రద్ధను పెట్టే విషయంలో ఆయా రంగానికి సంబంధించిన అధికార యంత్రాలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుంది. ప్లాంట్ కాన్సెప్ట్ అంశంతో పాటుగా 127 కొత్త వైఎస్ఆర్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేసామన్నారు. వరికి సాగుబడికి సహకరిస్తునే ఇతర ప్రత్యామ్నుయ పంటల సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, చిరు ధాన్యాలు,ఇతర ఆహర ఉత్పత్తి పంటల సాగుకు ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఉద్యానరంగంలోని వివిధ పథకాల ద్వారా 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి జరిగేలా 4,363 కోట్లు అందించామన్న విషయం దృష్టిలో ఉంచుకోవాలన్నారు. 2,356 మంది గ్రామ స్థాయి ఉద్యాన సహాయకులను రైతు భరోసా కేంద్రాల్లో నియమించినట్లు తెలిపారు.

జగనన్న పాల వెల్లువ ద్వారా అమూల్ సంస్థ సహకారంతో రూ.365 కోట్ల పెట్టుబడితో చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చేసిన విషయాన్ని గమనించాలన్నారు. దీని వలన 5వేల మందికి ప్రత్యక్షంగా,2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుంది. 340 సంచార పశు వైద్యశాలల సేవలను అందుబాటులోకి తెచ్చాం. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా క్రింద 2 లక్షల43 వేల మంది మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని 4వేల నుండి 10 వేలకు పెంచాం. 20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్,ఆయిల్‌పై సబ్సిడీని పెంచాం.10 ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణం చేపట్టాం. 2వేల ఫిష్ ఆంధ్రా రిటైల్ దుకాణాలు స్థాపించాం. 2 లక్షల 12 వేల హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆక్వా కల్చర్ క్రింద తీసుకొచ్చాం.15 లక్షల 5 వేల మందికి కొత్త జీవనోపాధి అవకాశాలు కల్పించి, రాష్ట్రాన్ని దేశానికే ఆక్వా హబ్‌గా తీర్చిదిద్దామన్నారు.రాష్ట్రంలో ఇతర సంక్షేమ కార్యక్రమాల గురించి సీఎం జగన్ లేఖా రూప సందేశపత్రాలను ప్రజలకు పంపిస్తున్నారు. వార్డు/ గ్రామ వలంటీర్లు వీటిని ఇంటింటికి తిరిగి అందిస్తున్నారు.వీటిలో వైఎస్ఆర్ పెన్షన్‌లను మూడు వేలకు పెంచిన విషయాన్ని ప్రస్తావిస్తూ 66.35 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం.పెన్షన్లకు ఐదేళ్ళలో 84,731 కోట్లు ఖర్చు చేశాం.9260 వాహనాల ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ వైఎస్ఆర్ భీమా క్రింద 650 కోట్లు ఖర్చు. ఇబిసి నేస్తం క్రింద రూ.1257 కోట్లుకుపైగా పంపిణీ, కళ్యాణమస్తు, షాదీ తోఫా క్రింద రూ.350 కోట్లకు పైగా పంపిణీ,కాపు నేస్తం క్రింద రూ.39.247 కోట్లకు పైగా పంపిణీ, నేతన్న నేస్తం క్రింద రూ.983 జాతీయ స్థాయిలో విద్యావిధానంలో అనుహ్య మార్పులను గత అయిదేళ్లలో తమ ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు.

తమ ప్రభుత్వ హయాంలో విద్యారంగంలో వచ్చిన మార్పులను గమనించాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో భోధన అమలు చేస్తున్నామని చెప్పారు. >>2



## 'వికసిత్ భారత్' లక్ష్యంగా
# కొత్త కార్యాచరణ
### చివరి కేబినెట్ భేటీలో మంత్రులతో ప్రధాని మోడీ
### గత ఐదేళ్ల సమావేశాలపై సమీక్ష

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఎన్నికలు ముగిసిన వెంటనే వందరోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రధాని నరేంద్రమోడీ దృష్టిపెట్టారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సుదీర్ఘంగా జరిపిన సమావేశంలో 2047నాటికి అభివృద్ధిచెందిన భారత్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చలుజరిపారు. మోడీ రెండోసారి ప్రభుత్వంలో చిట్టచివరి కేబినెట్ సమావేశంగానే పేర్కొంటున్న ఈ భేటీలో ప్రధాని పలు అంశాలపై కేబినెట్ సహచరులతో సమగ్ర చర్చలు జరిపారు. వికసిత్‌భారత్ 2047 అనేది ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మోడీ సూచించారు. ఈ ప్రణాళికలో పౌరులను స్వయం సమృద్ధి సాధికారత దిశగా తీర్చిదిద్దేందుకు అనువైన సుస్థిర ఆర్థికవ్యవస్థను నెలకొల్పాలని ఆయన అన్నారు. సాంకేతికత, కొత్తకొత్త సృజనాత్మక కృషితో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించేదిశగా తీర్చిదిద్దేప్రణాళికను అమలుచేయాల్సిన అవసరాన్ని మోడీ చెప్పారు.

విజన్ డాక్యుమెంట్‌గా పేర్కొంటున్న ఈ పత్రాన్ని రూపొందించేముందు 2700 సార్లు సమావేశాలు జరిగాయని, వివిధ మంత్రిత్వశాఖలపరంగా 2021 డిసెంబరునుంచి 2024 జనవరివరకూ కూడా సమావేశాలు జరిగినట్లు మోడీతెలిపారు. ప్రభుత్వం 450కిపైగా వచ్చిన సిఫారసు >>2



ఆదివారం జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను కలిసిన ఆరణి శ్రీనివాసులు

## చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి
# జనసేనలోకి జంప్
### శ్రీనివాసులపై సస్పెన్షన్ వేటు వేసిన వైఎస్సార్సీ

**చిత్తూరు, మార్చి 3 ప్రభాతవార్త:** చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైఎస్సార్సీకి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గట్టి షాక్ ఇచ్చారు. రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ను ఆయన స్వగృహంలో ఆదివారం చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి తాను జనసేన పార్టీలో చేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. తాను ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా జనసేన పార్టీలోకి చేరుతానని జనసేనాని పవన్ కల్యాణ్‌కు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆరణి శ్రీనివా సులు జనసేనాని పవన్ >>2

# రాష్ట్రం నుంచి పరారైన పోలియో

2008 తర్వాత ఒక్క కేసు నమోదు కాలేదు..

53.36 లక్షల మంది చిన్నారులకు 'చుక్కలు' లక్ష్యం

మరో మూడు రోజులు పిల్లలకు 'చుక్కలు'

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీ



ఆదివారం గుంటూరులో పోలియో చుక్కలు వేస్తున్న మంత్రి రజనీ

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** సమష్టి కృషి వల్లే నేడు దేశంలో పోలియో రహిత సమాజాన్ని స్థాపించుకోగలిగామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ మంత్రి విడదల రజనీ అన్నారు. జాతీయ పోలియో నిర్మూలనా దినోత్సవం సందర్భంగా ఆదివారం దేశవ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రానికి సంబంధించి గుంటూరు శ్రీనివాసరావు తోటలోని యూపిహెచ్‌సిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి రజనీ హాజరై అధికారికంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం మంత్రి రజనీ మాట్లాడారు.. 15 ఏళ్ల చరిత్రలో మన రాష్ట్రంలో ఒక్క పోలియో కేసుకూడా నమోదు కాలేదని, ఇది మన రాష్ట్రం సాధించిన విజయం అని అన్నారు.

వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎంతో చిత్తశుద్ధితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం వల్లే ఈ ఘనత సాధించగలిగామని అన్నారు. 2008 తర్వాత ఒక్క పోలియో కేసు కూడ మన రాష్ట్రంలో నమోదు కాలేదని అన్నారు. పల్స్‌పోలియో కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 53.36 లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు >>2

# నేటినుంచి టెన్త్ హాల్ టిక్కెట్లు
### 18 నుంచి పరీక్షలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పదో తరగతి పరీక్షల ఈ నెల 18 నుంచి 30వ తేది వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30గంటలనుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. ఈ ఎగ్జామ్‌కు సంబంధించిన హాల్‌టిక్కెట్లు ఈనెల 4న అంటే సోమవారం విడుదల కానున్నాయి. సోమవారం మధ్యాహ్నం 12గంటల నుంచి పాఠశాలల లాగిన్‌తో పాటు విద్యార్థులే నేరుగా డౌన్‌లౌడ్ చేసుకోవచ్చు. హాల్ టిక్కెట్లును డౌన్ లోడ్ చేసుకొనేందుకు విద్యార్థి పేరు, జిల్లా పేరు, పాఠశాలపేరు, పుట్టినతేది వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బిఎస్ఇ.ఎపీ.ఐఎన్ (ఆంగ్లంలో) అనే వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తరువాత హోమ్ పేజీలో ఎపి ఎస్ఎస్‌సి(ఆంగ్లంలో) టికెట్లు డౌన్ లోడ్ లింకుపై క్లిక్ చేయాల్సి ఉంటుంది.

అక్కడ అడిగిన అన్ని వివరాలను ఎంటర్ చేసి సబ్మిట్ చేయాలి. హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకుని ప్రింటవుట్ తీసి భద్రపరుచుకోవాల్సి ఉంటుందని టెన్త్ పరీక్షల నిర్వాహణ విభాగం అధికారులు వెల్లడించారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన జగన్
### -చంద్రబాబు నాయుడు

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి ఎంత అవమానకరం.. ఎంత బాధాకరం.. ఎంత సిగ్గుచేటు ..అంటూ టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆదివారం ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు.. ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థకు గుండెకాయ >>2

## పలువురు ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పలువురు ఐపిఎస్‌లను ప్రభుత్వం బదలీ చేసింది.ఎన్నికల వేళ రాష్ట్రంలో ఉన్నత స్థాయి అధికార యంత్రాంగంలో పలు మార్పులు జరుగుతున్నాయి.ఈ క్రమంలో ఎపి అంతరంగిక వ్యవహారాల శాఖ పరిధిలోని పలువురు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సిఐడి ఎస్పీగా మలికా గార్గ్, తిరుపతి ఏస్పీగా కృష్ణకాంత్ పటేల్‌ను, విజయవాడ శాంతి భద్రతలు(లా అండ్ ఆర్డర్) డిసిపిగా ఆధిరాజ్‌సింగ్,విజయనగరం ఐదో బెటాలియన్ కమాండెంట్‌గా గౌతమిశాలిని నియమించినట్లు ప్రభుత్వం పేర్కొంది.

# సెక్రటేరియట్ తాకట్టుకా?



### ప్రజల ఆస్తుల్ని తాకట్టుపెట్టే అధికారం జగన్‌కు ఎవరిచ్చారు?
### ఎన్నికల తర్వాత జగన్ లండన్ పారిపోతారు..
### టిడిపి-జనసేన కూటమిదే గెలుపు
### మీడియాతో మాజీ మంత్రి దేవినేని ఉమ

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్ ఎన్నికల తంతుపూర్తిచేసుకుని లండన్‌కు పారిపోయేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు.. ఆదివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్ రూ.500 కోట్లు ఖర్చుచేసి విశాఖలోని రుషికొండను బొడిగుండు చేసి ఆ స్థానంలో ఓ గొప్ప ప్యాలెస్ నిర్మించుకున్నారన్నారు. కొద్దిరోజుల్లో వైజాగ్‌లో క్యాంప్ ఆఫీస్ పేరిట జగన్ ఆ ప్యాలెస్‌లో ఫ్యామిలీ పెట్టనున్నారని అన్నారు. జగన్ కుటుంబం రుషికొండ ప్యాలెస్‌కు త్వరలో వెళ్లబోతోందని అన్నారు. విజయవాడ నుంచి సింగపూర్ వెళ్లే విమానాన్ని వైజాగ్ నుంచి వెళ్లేలా మార్చారన్నారు. ఎన్నికల తంతు పూర్తిచేసుకుని విశాఖపట్నం రుషికొండ ప్యాలెస్ నుంచి సింగపూర్ విమానంలో జగన్‌రెడ్డి కుటుంబం లండన్ పారిపోబోతోందని అన్నారు.

**జగన్ అఘాయిత్యాలతో అమరావతి రైతులు అగచాట్లు:** జగన్ అఘాయిత్యాల వల్ల అమరావతి రైతులు కొంతమంది జైళ్లకెళ్లగా, మరికొంతమంది గుండె పోటుతో ప్రాణాలర్పించారని దేవినేని పేర్కొన్నారు.. ప్రభుత్వ భవనాల్ని, సచివాలయాన్ని తాకట్టుపెట్టే హక్కు జగన్‌కు ఎవరిచ్చారని ప్రశ్నించారు.. రాష్ట్రానికి 12 లక్షల కోట్లు అప్పు తెచ్చి, జగన్ ఏంచేశారు? అని నిలదీశారు.. చంద్రబాబు రూ.68 వేల కోట్లతో పెండింగ్ ప్రాజెక్టులను పరుగులెత్తించారని అన్నారు. చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును 72శాతం పూర్తిచేస్తే.. జగన్ అనేక ప్రాజెక్టులను పడకేయించారని అన్నారు. నిన్న విశాఖ ప్రభుత్వ కార్యాలయాలు, నేడు రాష్ట్ర సచివాలయం,రేపు ప్రైవేటు భూములు ఇలా తాకట్టు పెడ్తూ పోతునారని అన్నారు.

ఆర్టీసీ చార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు, చెత్త పన్ను, విద్యుత్ చార్జీలతో జనం విలవిలలాడుతు న్నారని, సెంటు పట్టా పేరుతో >>2

# పొత్తులపై తేలని లెక్కలు!
### ఒంటరి పోటీకే ముఖ్య నేతలు మొగ్గు
### బిజెపి అధిష్టానంతో ముగిసిన చర్చలు

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ గత రెండు రోజులుగా విజయవాడలో నిర్వహిస్తున్న పార్టీ ముఖ్యనేతలు, జిల్లా కీలకనేతలతో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివప్రకాష్ నిర్వహించిన వరుస సమావేశాలు ముగిసాయి.పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆదేశాల మేరకు శివప్రకాశ్ పార్టీ కీలకనేతలతో బేటీ అయ్యారు.ఈ సమావేశంలో 125 మందికిపైగా నేతలతో శివప్రకాష్ వరుసగా బేటీలు నిర్వహించి, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆరా తీసారు. బిజెపి ఛీఫ్ పురందేశ్వరి, ఎంపి సిఎం రమేష్, విష్ణుకుమార్ రాజు, సత్యకుమార్‌లు, ఆదినారాయణరెడ్డిలతో ఇతర నాయకులతో తొలిరోజే శివప్రకాష్ విడివిడిగా భేటీలు నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆరా తీసారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు పొత్తులుంటే మంచిదని,ఎలియన్స్‌లోనే తాను విశాఖ నార్త్‌లో గతంలో గెలిచానని,ఎంపీగా హరిబాబు గెలిచారని వాదించినట్లు సమాచారం. మొన్నటి దాకా పొత్తుపట్ల ఆసక్తి చూపిన పురందేశ్వరి చర్చలో కొంత మంది ఆమె జగన్‌ను తిట్టడానికి ఇచ్చిన ప్రాధాన్యత, బిజెపి భాగస్వామ్య ప్రభుత్వంలో చంద్రబాబు వ్యవహరించిన తీరుపై స్పందించకపోవడాన్ని శివప్రకాష్ ఎదుట తప్పు పట్టారంటున్నారు. భానుప్రకాశ్‌రెడ్డి తటస్థంగా వ్యవహరించారంటున్నారు. ఈ క్రమంలో ఆగ్రహించిన పురందేశ్వరి పొత్తుల విషయం అధిష్టానం తీసుకోవాలని, >>2




ఆదివారం హైదరాబాద్‌లో 'గవర్నర్‌పేట టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ సిఎం రేవంత్

# జాతీయ రాజకీయాల్లో తగ్గుతున్న 'తెలుగు'

## కేంద్ర కేబినెట్‌లో తెలుగువాళ్లు తక్కువ

## జాతీయ స్థాయిలో మనం రెండో స్థానంలో ఉండాలి

## 'గవర్నర్‌పేట టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆవిష్కరించిన తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి3:** జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోతోందన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్ట్‌టైమ్ రాజకీయ నాయకులు రావడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. మర్రి చెన్నారెడ్డి హెచ్ఆర్‌డీలో ఆదివారంనాడు తమిళనాడు మాజీ గవర్నర్,మాజీ డిజిపి పిఎస్ రామ్మోహన్‌రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్తకం పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుందని భావిస్తున్నట్లు చెప్పారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర కాలక్రమేణా తగ్గుతూ వస్తోందని, ఇది అందరం నిశితంగా గమనించాల్సిన అంశం అని పేర్కొన్నారు. నాడు నీలం సంజీవరెడ్డి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీయాలను శాసించారని, ఇది తెలుగువారిగా మనందరికీ గర్వకారణమన్నారు. ఆ తరం తర్వాత మళ్లీ జైపాల్‌రెడ్డి,వెంకయ్యానాయుడు ఒక స్థాయి వరకు నిలబెట్టే ప్రయత్నం చేశారన్నారు. ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్తే... ఎవరిని కలవాలో,ఎవరు మనవాళ్లు ఉన్నారో తెలియని పరిస్థితి, మన ప్రాంతానికి సంబంధించిన అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించాలన్నా మాట్లాడే నేతలే కనిపించడం లేదన్నారు. రాను రాను... ఇది మన గుర్తింపు, గౌరవానికి సంబంధించిన అంశంగా మారుతుందేమో, ఫుల్ టైమ్ రాజకీయ నేతలు లేకపోవడమో... పార్ట్‌టైమ్ పాలిటిక్స్,ఫుల్‌టైమ్ బిజినెస్ చేసేవాళ్లు రాజకీయాల్లోకి రావడం వల్ల జరుగుతుందో తెలియదన్నారు. గతంలో నంద్యాలలో పీవీ పోటీ చేసినప్పుడు తెలుగువాడు ప్రధానిగా ఉండాలని ఎన్టీఆర్ పీవీపై తమ పార్టీ అభ్యర్థిని పోటీకి పెట్టకుండా ఏకగ్రీవం చేసే ప్రయత్నం చేశారన్నారు. రాజకీయాల్లో అప్పుడప్పుడు ఒక మంచి సంప్రదాయాన్ని పాటించడంలో తప్పులేదన్నారు. తమ ప్రభుత్వం కూడా అలాంటి మంచి సంప్రదాయాన్ని పాటిస్తుందని చెప్పారు. రాష్ట్రాలుగా విడిపోయినా మనుషులుగా మనం కలిసి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ రోజు జరుగుతున్న పరిణామాలు మన గుర్తింపునకు,దేశ రాజకీయాల్లో తెలుగు భాషకు,ఈ ప్రాంతం నుంచి వచ్చే నాయకులకు ఏ మాత్రం ప్రయోజనం కాదన్నారు. ఈ పరిణామాలను మేధావులు ప్రస్తావించాలి. మళ్లీ తెలుగువారంతా కలిసి ప్రయాణించాల్సిన అవసరముంది అని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చెబుతోన్న 5 ట్రిలియన్ ఎకానమీలో తెలుగువారి పాత్ర ఉండాలి. దేశ రాజకీయాల్లో మన నిర్ణయం, ప్రభావం ఉండాలి అని పేర్కొన్నారు. జాతీయ రాజకీయాల్లో తెలుగువవారి పాత్ర కాలక్రమంగా తగ్గుతోందన్నారు. దేశంలో హిందీ తర్వాత ఎక్కువ మంద మాట్లాడే భాష తెలుగు, జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నప్పుడు రాజకీయాల్లో కూడా అదే విధంగా ప్రభావం చూపించాలన్నారు.

# సస్యవిప్లవం సాధిస్తున్నాం

>> వెయ్యికి పైగా స్కూళ్లల్లో సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. బోధనలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని,ఐబీ విధానం,విన్నూత్న పద్ధతులను అవలంభిస్తున్నామని చెప్పారు.
ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిచ్చామని వివరించారు. పేదరికం కారణంగా విద్యార్థులు చదు వుకు దూరం కాకూడదనే జఉద్దేశ్యజంతో జగనన్న విద్యాకానుక పథకాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఈ పథకంతో రాష్ట్రంలోని 47లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నార న్నారు. ఇందు కోసం రూ.3367 కోట్లు ఖర్చు చేసామని వివరించారు. మరో 34 లక్షల మంది విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందించేందుకు తమ ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. జగనన్న విద్యాదీవెన పథకానికి రూ.11,901 కోట్లు,జగనన్న వసతి దీవెన పథకానికి రూ.4,267 కోట్లు వెచ్చించిట్లు తెలిపారు.ఈ పథకాలతో 52 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చూకూరిందన్నారు. స్కూళ్లలో గతంలో విద్యార్థుల డ్రాపౌట్ 20.37 శాతంగా ఉండగా,తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు, తీసుకున్న చర్యలతో ఇది 6.62 శాతానికి తగ్గింద న్నారు. ఇక విదేశీ విద్యాదీవెన క్రింద ఇప్పటి వరకు 1,858మంది విద్యార్థులు ప్రపంచం లోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నారని పేర్కొన్నారు. చదువు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తగిన ఉద్యోగం సాధించుకునేలా వర్చువల్ ల్యాబ్‌లు ఏర్పాటుచేసి నైపుణ్య శిక్షణ అందించామన్నారు.

# పరారైన పోలియో

>> వేయటం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 37,465 కేంద్రాల ద్వారా పల్స్‌పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రి రజనీ తెలిపారు.

**4,5,6 తేదీల్లో కూడా పోలియో చుక్కలు:**
పల్స్‌పోలియో కార్యక్రమాన్ని ఈనెల 4,5,6 తేదీల్లో కూడా నిర్వహించబోతున్నామని తెలిపారు. ఈ మూడు రోజులు వైద్యసిబ్బంది ఇంటింటికీ వచ్చి సర్వేచేస్తారని తెలిపారు. ఎవరైనా పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులుంటే వారిని గుర్తించి పోలియో టీకాలు వేస్తారని మంత్రి తెలిపారు. 1,693 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.
ఏకంగా 74,930 బృందా లను నియమించామని వెల్లడించారు. 1693 మొబైల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామని, రాష్ట్ర వ్యాప్తంగా బస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, ఎయిర్ పోర్ట్‌లు, ముఖ్య కూడళ్లు, పర్యాటక ప్రాంతాల్లో పోలియో చుక్కల కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 67.76 లక్షల డోసుల టీకా అందుబాటులో ఉందని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థమేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, స్టేట్ నోడల్ అధికారి జె.విజయలక్ష్మి, డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా ఇమ్మ్యూనైజేషన్ అధికారి కెవి సుబ్బరాజు, ఎన్‌సిడి ప్రాజెక్టు అధికారి డాక్టర్ శ్రావణ్‌బాబు, డిపిఎంఒ డాక్టర్ రత్నమన్మోహన్, కార్పొరేటర్ గేదెల నాగరంగమణి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మండల ఇన్‌చార్జిలు, వైఎస్సార్సీ అనుబంధ విభాగాల నాయకులు, బూత్‌కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ ఓకే

## సందిగ్ధంలో హమాస్!

**వాషింగ్టన్, మార్చి 3:** ఇజ్రాయెల్ -హమాస్ యుద్ధం కారణంగా గాజాలో పరిస్థితులు రోజు రోజుకు దిగజారుతున్నాయి. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారిని విడిపించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెరుగుతోంది. ఈ క్రమంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా ఉన్నతాధికారి తెలిపారు. అయితే, తన వైఖరిని హమాస్ ఇంకా స్పష్టం చేయలేదన్నారు. 'బందీలను విడిచిపెట్టేందుకు అంగీకరిస్తే .. ఆరువారాల పాటు కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంది. ప్రస్తుతం బంతి హమాస్ కోర్టులో ఉంది. బందీల్లో వృద్ధులు, మహిళలు, గాయపడిన వారు, అనారోగ్యంతో బాధపడే వారు ఉన్నారు. వాళ్లను విడిచిపెట్టేందుకు హమాస్ అంగీకరిస్తే కాల్పులు విరమణ తక్షణం అమల్లోకి వస్తుంది' అని తెలిపారు. మార్చి 10 నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకు ముందే.. ఇరువర్గాల మధ్య ఒప్పందం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు యుద్ధం కారణంగా గాజాలో తీవ్రఆహార సంక్షోభం తలెత్తింది. మానవతా సాయం అందించే యుఎన్ ట్రక్కులపై దాడులు జరుగుతుండటంతో గాజా వాసులకు ఉపశమనం కలిగించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే జోర్డాన్ సమన్వయంతో ఆహార పొట్లాల పంపిణీ ప్రారంభించారు.



ఆదివారం పాట్నాలో 'జన్ విశ్వాస్ ర్యాలీ'లో రాహుల్‌తో పాటు పల్గొన్న ఆర్జేడి నేత తేజస్వి యాదవ్

# కొత్త కార్యాచరణ

>>లను సమీక్షించిందని, 15 విభిన్నరంగాల ప్రతినిధులతోకూడా సమావేశాలు నిర్వహించి వారిఅభిప్రాయాలను సేకరించినట్లు తెలిపారు. సుమారు గంటకుపైగా ప్రసంగించిన ప్రధాని సమావేశంలో కేబినెట్‌మంత్రులు, జూనియర్ మంత్రులతోసహా వివిధప్రభుత్వశాఖల అధికారులందరూ పాల్గొన్నారు. అంతేకాకుండా భావితరం టెక్నాలజీ అభివృద్ధిచేసేందుకుగాను లక్షకోట్ల నిధులను బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నట్లు తెలిపారు. కొత్త సృజనాత్మక అన్వేషణలకు భారత్‌ను వేదికచేసే లక్ష్యంతోపనిచేయాలని అందుకోసమే భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. అలాగే భారత్‌లో రానున్న కాలంలో వృద్ధతరం జనాభా సమస్యలపై ఫోకస్‌పెంచాలన్నారు. ఈ సవాళ్లను అధిగమించే ఆలోచనలు ముందుకు తీసుకురావాలన్నారు. వికసిత్‌భారత్ సెమినార్లను ప్రతి ప్రభుత్వశాఖ అజెండాల్లో చేర్చాలని, కార్యాచరణప్రణాళికలు రూపొందించాలని కోరారు. కార్పొరేట్ బిజినెస్ సంఘాలు సిఐఐ, ఫిక్కీ వంటి వాటినికూడా సమావేశాల్లో భాగస్వాములనుచేసి వారి ఆలోచనలు, కార్యాచరణలను కూడా పరిగణనలోనికి తీసుకోవాలని పేర్కొన్నారు. గడచిన 25 ఏళ్లలో తీసుకున్న నిర్ణయాలు, అలాగే పాతికేళ్లుగా మారుతూవస్తున్న ఆలోచనలను కూడా పరిశీలిం చా లని మంత్రులు అధికారులకు సూచించారు. ప్రగతిశీల ప్రభుత్వంలో చురుకైన సుపరిపాలన దిశగా ఫోకస్‌పెంచాలని మంత్రులు, అధికారులకు ప్రధానిమోడీ ఉద్బోదించారు.

## తాకట్టు పెట్టిన జగన్

>>లాంటి రాష్ట్ర సచివాలయాన్ని తాకట్టు పెట్టి అప్పుతేవడమా? అంటూ పేర్కొన్నారు. రూ.370 కోట్లకు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కూర్చునే భవనాన్ని, ఒక పరిపాలనా కేంద్రాన్ని తాకట్టు పెట్టటం అంటే ఏంటో ఈ ముఖ్యమంత్రికి తెలుసా? అని పేర్కొన్నారు. నువ్వు తాకట్టు పెట్టింది కేవలం భవనాలను కాదు.. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని, నువ్వునాశం చేసింది సమున్నతమైన ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌ని అనిపేర్కొన్నారు. ప్రజలారా.. అసమర్ధ, అహంకార, విధ్వంస పాలనలో మనం ఏం కోల్పోతున్నామో ఆలోచించండి..అంటూ చంద్రబాబు ట్వీట్‌లో పేర్కొన్నారు.

# టైమ్స్‌స్క్వేర్‌లో గ్రెనేడ్ కలకలం

**న్యూయార్క్,మార్చి 3:** అమెరికా న్యూయార్క్ నగరంలోని ప్రఖ్యాత టైమ్‌స్క్వేర్‌వద్ద బాంబు కలకలం రేగింది. దీనితో పోలీసులు ఆప్రాంతం మొత్తం బ్లాక్‌చేసి బాంబు స్క్వాడ్‌తో తనిఖీలుచేపట్టారు. శనివారం టైమ్స్ స్క్వేర్‌నుంచి ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా పాలస్తీనా మద్దతుదారులు ఒకర్యాలీ తీసారు. ఈ ర్యాలీ సమయంలో అటుగా వచ్చిన అక్కడికివచ్చిన క్యాబ్‌డ్రైవర్‌ప్రయాణీకుడిని దించినవెంటనే తన కారువెనుక సీటులో గ్రెనేడ్‌ను గమనించాడు. దీనితో వెంటనే ఆతడు పోలీసులకు సమాచారం ఇచ్చాడు. సమాచారం అందుకున్న క్యాబ్‌ఉన్నప్రదేశానికి వస్తున్న బాంబ్ స్క్వాడ్ ఎమర్జెన్సీ వాహనాన్ని ర్యాలీచేస్తున్న




వారు అడ్డుకున్నారు. దీనితో బాంబ్‌స్క్వాడ్ వాహనం గ్రెనేడ్ ఉన్న క్యాబ్‌వద్దకు వచ్చేసరికి ఆలశ్యం అయింది. చివరకు అక్కడకు చేరుకున్న పోలీసులుగ్రెనేడ్ నిర్వీర్యమైనదేనని తేల్చారు. బాంబు స్క్వాడ్ వాహనాన్ని అడ్డుకున్నవారికి జైలు తప్పదని పోలీసులు ట్వీట్‌చేసారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/03/24

DAY - SINGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 768785
2nd Prize Rs.7000/- 89924
3rd Prize Rs.3500/-
12881 20063 23119 38236 40249
54179 68295 90365 95669 97457
4th Prize Rs.200/-
0267 1490 1493 1983 2948 3908 7254
9288 9654 9693
5th Prize Rs.100/-
0342 1841 2184 2862 3258 3906 5057
5286 8293 8935
6th Prize Rs.50/-
0090 1796 3245 5084 6425 8122 9065
0099 2008 3265 5162 6461 8146 9124
0339 2262 3700 5285 6529 8245 9172
0346 2285 3981 5352 6583 8258 9509
0396 2344 4028 5373 6638 8334 9533
0498 2395 4043 5629 6694 8493 9592
0607 2591 4385 5662 6705 8556 9726
0762 2660 4450 5665 7277 8726 9740
1064 2761 4451 5675 7358 8732 9896
1066 2765 4537 5745 7614 8743 9903
1153 2833 4556 5965 7672 8778
1296 2873 4597 5997 7694 8794
1533 2966 4762 6151 7842 8881
1545 2995 4851 6190 7892 8928
1666 3073 4948 6357 7960 9022

DAY - KUIL SERIES Dr No:228
1st Prize Rs.100000/- 659924
2nd Prize Rs.7000/- 35307
3rd Prize Rs.3500/-
11001 28049 42288 45189 45288
48517 51676 82380 85500 94386
4th Prize Rs.200/-
0702 0747 3009 4243 5202 6065 7506
8005 8380 8750
5th Prize Rs.100/-
0219 0367 0661 1811 3029 3707 4157
7694 7750 7880
6th Prize Rs.50/-
0073 1935 3285 4201 5776 7350 8803
0142 1971 3371 4299 5828 7456 9149
0382 2101 3385 4454 5908 7507 9150
0403 2103 3391 4611 6403 7667 9198
0417 2325 3467 4815 6494 7685 9278
0604 2356 3622 4859 6752 7837 9556
1140 2442 3713 4898 6881 7844 9642
1197 2537 3732 4949 6884 7962 9851
1275 2728 3793 4989 7023 8083 9953
1302 2830 3803 5380 7089 8263 9971
1318 2844 3878 5553 7239 8362
1396 2892 3893 5556 7260 8385
1523 3001 4012 5562 7296 8487
1860 3003 4021 5567 7299 8551
1865 3251 4112 5660 7323 8553

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/03/24

DAY - ROSA SERIES Dr No:228
1st Prize Rs.100000/- 246442
2nd Prize Rs.7000/- 51620
3rd Prize Rs.3500/-
06598 36208 41151 52495 59318
68160 81977 88320 96670 99013
4th Prize Rs.200/-
0183 1328 2433 6181 6685 6996 7089
8429 9735 9952
5th Prize Rs.100/-
0195 0301 3343 4613 5317 5390 7920
9533 9798 9881
6th Prize Rs.50/-
0084 0938 2605 4544 6160 7423 8851
0108 0947 2703 4599 6175 7436 9129
0198 1015 2729 4756 6248 7532 9232
0239 1179 2912 4764 6290 7645 9306
0395 1242 2967 4888 6347 7834 9329
0405 1282 2997 5103 6522 7866 9520
0426 1788 3197 5292 6807 8056 9851
0437 1845 3228 5426 6826 8200 9949
0514 1911 3443 5439 6896 8276 9950
0590 2135 3596 5548 7014 8308 9998
0634 2247 3846 5623 7101 8339
0649 2267 3899 5688 7152 8436
0746 2300 4000 5983 7219 8589
0780 2416 4331 5989 7253 8701
0932 2476 4396 6139 7361 8825

DAY - DEAR SERIES Dr No:228
1st Prize Rs.100000/- 174583
2nd Prize Rs.7000/- 38849
3rd Prize Rs.3500/-
05156 14856 25569 26308 29115
50860 64316 70860 85826 93212
4th Prize Rs.200/-
0202 0378 1129 4736 5093 6694 9214
9705 9725 9861
5th Prize Rs.100/-
0315 1289 4022 6580 7147 7613 8042
8416 9209 9735
6th Prize Rs.50/-
0024 1383 3636 5685 6984 8063 9500
0084 1463 3746 5760 7042 8171 9595
0110 1555 3757 5899 7099 8186 9643
0361 1742 3856 6026 7140 8290 9652
0475 1797 3996 6083 7177 8308 9670
0551 2064 4025 6292 7223 8336 9687
0579 2201 4027 6297 7338 8893 9692
0584 2206 4230 6345 7451 8894 9716
0587 2842 4301 6524 7581 8909 9842
0626 2860 4452 6549 7690 9069 9965
0704 3128 4481 6556 7778 9138
0744 3188 4522 6616 7802 9194
0944 3251 4814 6852 7913 9287
1039 3383 5081 6953 7933 9356
1257 3618 5508 6960 7980 9384

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/03/24

DAY - THANGAM SERIES Dr No:228
1st Prize Rs.100000/- 534626
2nd Prize Rs.7000/- 64994
3rd Prize Rs.3500/-
03052 13128 45032 53726 56348
68541 76138 90404 96307 96454
4th Prize Rs.200/-
0296 0485 2277 2863 3402 4518 4549
5277 7621 9535
5th Prize Rs.100/-
1395 2633 3086 3821 6265 7930 8064
8577 8769 9745
6th Prize Rs.50/-
0210 1779 3219 4993 6455 7821 9123
0227 1861 3309 5095 6568 7922 9138
0232 2056 3403 5257 6612 8112 9290
0344 2159 3455 5349 6675 8255 9344
0400 2161 3484 5563 6782 8287 9381
0549 2163 3496 5750 6785 8363 9457
0705 2263 3797 5754 6800 8466 9597
0710 2326 3816 5767 6860 8470 9700
0906 2330 3884 5881 6876 8507 9883
1006 2670 3959 5995 6965 8562 9892
1033 2685 3970 6095 7151 8604
1046 2758 4015 6166 7345 8703
1216 2779 4425 6179 7461 8779
1601 2968 4495 6255 7696 8807
1678 3036 4520 6295 7744 8914

DAY - VAIRAM SERIES Dr No:87
1st Prize Rs.50000/- 859839
2nd Prize Rs.7000/- 14538
3rd Prize Rs.3500/-
03203 32178 33625 39019 42153
43255 46636 48500 59799 62111
4th Prize Rs.200/-
0128 0143 1461 3213 5207 5510 6218
6238 7057 8995
5th Prize Rs.100/-
1779 2762 2948 6072 6807 7386 7965
9129 9365 9924
6th Prize Rs.50/-
0024 1783 3107 4120 5663 6914 8143
0027 1845 3142 4152 5736 6952 8788
0057 1888 3158 4188 5795 6976 8803
0587 1985 3180 4398 5866 7039 9082
0685 1993 3238 4553 6029 7262 9134
0687 2207 3241 4562 6124 7785 9292
0755 2357 3430 4692 6145 7836 9328
0772 2476 3488 4705 6168 7890 9482
0866 2529 3503 4805 6264 7954 9547
0979 2538 3663 4874 6518 7962 9834
1421 2614 3715 4933 6524 7969
1454 2709 3885 5073 6662 7987
1510 2716 3944 5367 6836 7999
1663 2743 4031 5480 6887 8064
1714 2840 4117 5601 6913 8095

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/03/24

DAY - NALLANERAM SERIES Dr No:228
1st Prize Rs.50000/- 485261
2nd Prize Rs.7000/- 82253
3rd Prize Rs.3500/-
08047 15128 20579 46705 57411
65100 67993 76207 78588 85655
4th Prize Rs.200/-
0569 0945 1105 1975 2615 2903 3977
4621 6827 8081
5th Prize Rs.100/-
0749 1586 3153 3552 3953 4894 5477
7780 9299 9844
6th Prize Rs.50/-
0024 2118 3215 4382 5723 7061 8868
0384 2135 3323 4402 6124 7393 9011
0524 2168 3458 4600 6128 7648 9409
0571 2461 3530 4630 6140 7712 9433
0659 2513 3603 4631 6183 7779 9473
0694 2684 3658 4663 6205 7969 9504
0737 2688 3732 4987 6221 8098 9673
0909 2689 3773 5213 6541 8197 9680
0996 2728 4009 5254 6582 8273 9703
1229 2772 4132 5271 6585 8301 9996
1259 2807 4215 5307 6616 8304
1366 2943 4266 5321 6667 8469
1503 2947 4333 5351 6692 8513
1930 2952 4349 5434 6718 8518
1983 3101 4356 5512 6778 8524

DAY - MANI SERIES Dr No:87
1st Prize Rs.50000/- 315158
2nd Prize Rs.7000/- 10285
3rd Prize Rs.3500/-
00632 05804 06455 10593 11886
28968 42494 60654 62327 86300
4th Prize Rs.200/-
1367 3230 3698 4386 4845 4846 4984
8460 9552 9576
5th Prize Rs.100/-
0422 2781 3069 3929 4003 4364 5315
6753 8246 9017
6th Prize Rs.50/-
0102 1634 2890 3638 5424 7037 8972
0181 1698 2897 3647 5541 7129 9106
0274 1762 2904 3825 5628 7247 9189
0384 1797 3033 3862 5720 7511 9245
0813 2068 3049 4131 5877 7889 9359
0851 2077 3086 4393 5878 7928 9493
0880 2091 3113 4409 5918 7999 9506
0995 2136 3187 4461 5973 8003 9711
1241 2184 3208 4539 6068 8147 9858
1305 2220 3250 4684 6098 8354 9961
1313 2341 3349 4736 6284 8455
1460 2445 3435 4999 6720 8597
1521 2532 3482 5029 6876 8600
1533 2590 3488 5248 6972 8705
1633 2680 3608 5345 6978 8853

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/03/24

DAY - KUMARAN SERIES Dr No:228
1st Prize Rs.50000/- 925565
2nd Prize Rs.7000/- 57110
3rd Prize Rs.3500/-
17460 26793 47854 50537 67091
73624 92512 95896 96661 98036
4th Prize Rs.200/-
0707 2342 4064 5318 5463 6897 7243
8729 8919 9326
5th Prize Rs.100/-
0164 0533 2412 2425 2684 3384 4119
4169 6139 6152
6th Prize Rs.50/-
0368 1525 2730 4416 5655 7139 8726
0393 1631 3018 4446 5669 7141 9243
0434 1697 3040 4450 5747 7169 9369
0568 1770 3059 4567 5844 7329 9379
0759 1810 3116 4580 6074 7623 9393
0778 1861 3148 4620 6318 7630 9450
0891 2147 3455 4911 6340 7747 9453
0933 2252 3504 4957 6368 7801 9719
0962 2283 3757 4993 6431 7973 9832
1011 2479 3829 5043 6525 8040 9975
1021 2496 3931 5206 6595 8353
1259 2547 3950 5325 6610 8358
1277 2550 4015 5528 6790 8365
1428 2554 4317 5587 6844 8429
1500 2638 4362 5634 6859 8609

DAY - VISHNU SERIES Dr No:228
1st Prize Rs.50000/- 965627
2nd Prize Rs.7000/- 53449
3rd Prize Rs.3500/-
07753 26395 56977 79776 80208
82124 84432 89100 91592 93259
4th Prize Rs.200/-
0252 1352 1996 2733 5093 6141 6455
6854 8778 9635
5th Prize Rs.100/-
3364 3410 3581 4089 6553 7024 7129
7197 7634 9976
6th Prize Rs.50/-
0134 1770 2997 4448 6108 7834 8940
0355 1819 3022 4715 6314 7854 8957
0460 1841 3030 4785 6318 7972 9022
0463 1867 3094 4889 6790 8160 9124
0481 1873 3218 5010 6892 8176 9165
0770 2116 3657 5263 7025 8353 9188
0805 2143 3664 5301 7062 8369 9304
0991 2202 3701 5339 7154 8460 9851
1013 2351 3846 5427 7266 8468 9894
1100 2385 4055 5651 7349 8595 9998
1114 2507 4288 5733 7371 8636
1234 2547 4303 5774 7398 8675
1257 2630 4327 6018 7464 8696
1313 2831 4399 6106 7683 8704
1737 2922 4446 6107 7710 8823

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/03/24

SWARNALAXMI SERIES Dr No:228
1st Prize Rs.50000/- 449112
2nd Prize Rs.7000/- 62606
3rd Prize Rs.3500/-
16481 27440 27691 38352 49600
62346 62925 73831 84461 95404
4th Prize Rs.200/-
0381 1465 1546 2797 4106 4748 7214
7405 8769 9178
5th Prize Rs.100/-
0857 1662 2547 3583 3662 4095 4692
5008 7224 8212
6th Prize Rs.50/-
0100 1945 4030 5300 6529 7579 9022
0344 2161 4080 5325 6553 7646 9148
0425 2206 4186 5422 6655 7766 9376
0664 2336 4321 5569 6680 7814 9513
0799 2698 4388 5683 6711 7891 9604
0892 2701 4395 5784 6780 8008 9608
0943 2737 4407 5803 6846 8071 9642
1310 2853 4511 5987 6994 8205 9784
1363 3302 4513 5992 7018 8397 9922
1444 3480 4537 5995 7185 8620 9968
1488 3648 4653 5998 7286 8659
1556 3652 4682 6207 7374 8684
1675 3653 4864 6316 7392 8702
1760 3833 4908 6329 7396 8704
1919 3838 5108 6370 7519 8849

DAY - LION SERIES Dr No:87
1st Prize Rs.50000/- 237956
2nd Prize Rs.7000/- 83307
3rd Prize Rs.3500/-
15419 26470 37436 48455 59425
61408 72781 83998 94477 94711
4th Prize Rs.200/-
0177 3164 4364 4530 4673 5298 6611
7131 8691 9771
5th Prize Rs.100/-
0924 1020 1167 4718 5027 5511 6050
6521 8474 9981
6th Prize Rs.50/-
0047 1276 3257 4034 5241 6562 8901
0082 1395 3264 4039 5249 6590 8917
0107 1453 3372 4200 5325 6655 8954
0285 1483 3387 4275 5378 6686 8993
0306 1497 3420 4330 5383 7039 9200
0435 1729 3525 4411 5423 7094 9251
0474 1859 3610 4492 5459 7440 9595
0490 2199 3687 4499 5671 8018 9653
0662 2269 3789 4536 5703 8161 9782
0668 2792 3809 4609 5976 8162 9993
0688 2891 3848 4666 6111 8245
0876 3017 3945 4771 6161 8321
0923 3087 3992 4950 6345 8359
0958 3145 3999 5170 6402 8378
1037 3218 4009 5204 6533 8668

# తేలని లెక్కలు!

>> తాను తటస్థంగా ఉంటానన్నట్లు చెబుతున్నారు. సోమువీర్రాజు వర్గ నాయకులు, విష్ణుకుమార్‌రెడ్డి వర్గీయులు పొత్తు పట్ల సుముఖం చూపలేదంటున్నారు.తాను ఢిల్లీ పెద్దలను ఎన్నడు ఏమీ అడగలేదని, ప్రాదేయపడనని పవన్ చేసిన వ్యాఖ్యలు కొందరు సమావేశంలో ప్రస్తావించారంటున్నారు.ఇటీవల హైదారాబాద్‌లో ఆంధ్రనేతలు జరిపిన సమావేశంలో కొందరు పార్టీ నాయకులు విజయవాడ,విశాఖ ఎంపీ సీట్లతో పాటు 11 పార్లమెంటు స్థానాలు, విజయవాడ సెంట్రల్‌తో పాటు 36 నుంచి 42 అసెంబ్లీ సీట్లు ఇస్తేనే పొత్తులోకి వెళ్లాలని శివప్రకాశ్‌కు చెప్పినట్లు సమాచారం.
బిజెపి పొత్తు జనసేన,తెలుగుదేశంలతో కుదిరేది లేని మరో వారంలో వెల్లడి చేస్తామని శివప్రకాశ్ బిజెఎ నేతలకు చెప్పినట్లు సమాచారం. విజయవాడలో రెండు రోజులు పొత్తులపై జరిపిన సమావేశంలో పురందేశ్వరి కేవలం తన సామాజిక వర్గ ప్రయోజనాలను కాపాడుకునే దిశలో వ్యవహరిస్తున్నట్లు పలువురు ఆరోపించినట్లు సమాచారం.

# సెక్రటేరియట్ తాకట్టుకా?

>> జగన్ రూ.7వేల కోట్లు లూఠీ చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. చంద్రబాబు పోలవరాన్ని 72శాతం పూర్తిచేయిస్తే, జగన్ ఏం చేశారని అన్నారు. జగన్ నాడు-నేడు పథకంలో రంగులు వేయటం, ప్రహరీ గోడ, మట్టి, ప్లాస్టింగ్ పనుల్లో లూఠీ చేశారన్నారు.

**సచివాలయాన్ని తాకట్టుపెట్టే హక్కు జగన్‌కు ఎవరిచ్చారు?**
ఎవరి ఆస్తులని సచివాలయాన్ని జగన్ తాకట్టు పెట్టారు? తాడేపల్లి ప్యాలెస్‌ను, హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌ను, ఇడుపులపాయలలోని ఎస్టేట్‌ను, కడపలోని ఎస్టేట్‌ని, మద్రాసు, కోయంబత్తూరు, సముద్ర తీరాన ఉన్న భవనాలు, బెంగళూరులోని భవనాలను తాకట్టు పెట్టాలి గానీ, ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టటానికి జగన్‌కు అధికారం ఎవరిచ్చారు? అని ప్రశ్నించారు.. నవరత్నాల విడుదల సమయంలో మేనిఫెస్టోలో, పాదయాత్రలో జనాలకు ముద్దులు పెట్టేటపుడు ప్రభుత్వ భవనాలను తాకట్టు పెడతామని చెప్పలేదని, ఇటీవల వైజాగ్‌లో 24 ప్రభుత్వ ఆస్తుల, భవనాలు, కాలేజీలను తాకట్టుపెట్టి రూ.25వేలకోట్లు అప్పులు తెచ్చారన్నారు.

**కురుక్షేత్ర సంగ్రామం ఎపుడు జరిగినా టిడిపిదే గెలుపు:**
2024 కురుక్షేత్ర సంగ్రామం ఎపుడు జరిగినా తెలుగుదేశానిదే గెలుపు అని జగన్ దోపిడీ, అవినీతి కార్యక్రమాలకు త్వరలో ఫుల్‌స్టాప్ పడనుందని దేవినేని పేర్కొన్నారు. తెలుగుదేశం-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు సిఎం అవుతారని అన్నారు.

# జనసేనలోకి జంప్

>> కల్యాణ్‌ను కలవడం, ఆయన ఆరణి శ్రీనివాసులను పార్టీలోకి సాదారంగా ఆహ్వానించడంతో వైఎస్సార్సీ అధిష్టానం సీరియస్ అయ్యింది. చిత్తూరు సిట్టింగ్ వైఎస్సార్సీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై వైఎస్సార్సీ అధిష్టానం సస్పెన్షన్ వేటు వేసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ తరపున పోటీ చేసి ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా వున్న ఆరణి శ్రీనివాసులు మరోసారి చిత్తూరు నుండి 2024 ఎన్నికల్లో వైకాపా అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. అయితే వైఎస్సార్సీ అధిష్టానం ఆరణి శ్రీనివాసులుకు అభ్యర్థిత్వం కేటాయించకుండా రాష్ట్ర వైఎస్సార్సీ నాయకుడు ఎంసి విజయానందరెడ్డిని చిత్తూరు వైఎస్సార్సీ నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమించింది. ఈ మేరకు ఎంసి విజయానందరెడ్డి చిత్తూరు నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రచారం ప్రారంభించి దూసుకువెళ్తున్నారు.
వైఎస్సార్సీ అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మరోసారి చిత్తూరు వైఎస్సార్సీ అభ్యర్థిత్వంకు ప్రత్యామ్నాయంగా రాజ్యసభకు నామినేట్ చేస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయకుండా పార్టీ అధిష్టానం తనకు రాజ్యసభ సభ్యత్వం ఇస్తానని హామీ ఇవ్వడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సంతృప్తి చెందారు. ఈ మేరకు వైఎస్సార్సీ నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా నియమితులైన ఎంసి విజయానందరెడ్డితో కలిసి కొన్ని రోజుల పాటు ప్రచారంలో సైతం పాల్గొన్నారు. అయితే అధిష్టానం సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు ఝలక్ ఇచ్చింది. రాజ్యసభ అభ్యర్థుల జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు చోటు లేకుండా చేసింది. ఈ మేరకు తనకు హామీ ఇచ్చిన రాజ్యసభ సభ్యత్వంపై వైఎస్సార్సీ అధిష్టానం మాట తప్పడంతో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గత కొన్ని రోజులుగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదివారం జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిసి తనను వైఎస్సార్సీ అధిష్టానం మోసం చేసిందని, ఈ మేరకు జనసేన పార్టీలో చేసి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. అయితే ఒకటి రెండు రోజుల్లో తాను అట్టహాసంగా పార్టీలో చేరుతానని జనసేనాని పవన్‌కల్యాణ్‌కు చెప్పి వెనుతిరిగారు. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో పాటు జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిసిన వారిలో యాదమరి మండల సింగిల్‌విండో ఛైర్మన్ శివకుమార్ తదితరులు వున్నారు.

## వారం - వర్జ్యం

తేది: 04-03-2024,సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
అష్టమి ఉ 8:50 , జ్యేష్ట సా 4:21
వ,రా 12:14 -1:48,
దు:మ 12:52 - 01:39,మ 3:14-4:01
శుభసమయం - లేదు,
రాహుకాలం - ఉ . 07:30-9:00 వరకు

## వార్తాఫలం

**మేషం**:పాత బాకీలు తీరుస్తారు సంగీతం ఆకర్షిస్తుంది. రాజకీయాలు అనుకూలం .

**వృషభ**:భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు . రాజకీయాలు అనుకూలం .

**మిథునం**:చేపట్టిన కారిక్రమాలు సాధిస్తారు . ధన లాభం.

**కర్కాటకం**: :రాజకీయాలపై దృష్టి సాధిస్తారు . క్రయవిక్రయాలో లాభాలు పొందుతారు.

**సింహం**: సూటిగా నడుచుకుంటారు. కాంట్రాక్టులు లభిస్తాయి .

**కన్య**: కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది. పోటీ పరీక్షలో విజయం .

**తుల** : పెళ్లికి ఘనంగా చేయగలుగుతారు . ఓర్పు అవసరం ధన లాభం .

**వృశ్చికం**:కాంట్రాక్టులు లభిస్తాయి. వాహనం కొనుగోలు.

**ధనుస్సు**: విద్య ఉద్యోగ అవకాశాలు కలిసివస్తాయి . వీసా లాభం.

**మకరం** :మీ ఉన్నతిని చూడలేని అధికారులు బదిలీ అవుతారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కుంభం**:కుటుంబం క్షేమం కోసం ఆలోచిస్తారు. వాహన అమ్మకం.

**మీనం** :మంచి సంబంధం కుదురుతుంది రాజకీయంపై దృష్టి సాధిస్తారు

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నియంతృత్వ పోకడలకు నిదర్శనం సిఎం జగన్

## బిసిల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

### రేపల్లె టిడిపి ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** పెత్తందారీతనానికి, నియంతృత్వ పోకడలకు మారు రూపంగా నిలిచిన జగన్‌రెడ్డికి బలహీనవర్గాలంటేనే గిట్టదని, టిడిపి సీనియర్ నేత రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గడచిన ఐదేళ్లలో ఒక్క రోజుకూడా బిసిలను పక్కన పెట్టుకోవటం కానీ, సామాజికంగా రాజకీయంగా, ఆర్థికంగా ప్రోత్సహించిన దాఖలాలు గానీ లేవని అన్నారు. బిసిల నేతలకు అప్పాయింట్‌మెంట్ ఇవ్వరని అన్నారు. ఆకారణంగా అక్రమ కేసులతో వేధించటం, రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సిన నిధులు ఇవ్వకపోవటం లాంటి చర్యలు బిసిలపై జగన్‌రెడ్డికి ఉండే చిన్నచూపును బట్టబయలు చేస్తున్నాయని సత్యప్రసాద్ పేర్కొన్నారు. బిసిలు ఎక్కడ ఎక్కువ ఉంటే అక్కడ తన సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులకు పెత్తనం అప్పజెప్పి అణగదొక్కుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉండే బలహీనవర్గాల సంక్షేమాన్ని గాలికొదిలేసి సొంత వర్గానికి సంపద దోచిపెట్టడంపైనే జగన్‌రెడ్డి దృష్టిపెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి అండగా ఉంటూ, ప్రభుత్వ అవినీతి అక్రమాలపై ధైర్యంగా పోరాడుతున్న బలహీనవర్గాలపై జగన్‌రెడ్డి కత్తికట్టారని దుయ్యబట్టారు. అక్రమ కేసుల, దాడులతో అణగదొక్కుతున్నారని పేర్కొన్నారు.

**తాత రాజారెడ్డి హయాం నుంచి కొనసాగుతున్న బిసి విద్రోహ వైఖరి:** చేనేతవర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్యను దారుణంగా హత్యచేసి, ఆయన బైరటీస్ గని ఆక్రమణతో ప్రారంభమైన జగన్ తాత రాజారెడ్డి పెత్తందారీ, దోపిడీ ప్రస్థానం అప్రతిహతంగా నేటికీ కొనసాగటం బిసిలు ఎన్నటికీ మరువలేరని ఎమ్మెల్యే అనగాని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు చంద్రబాబు 10శాతం పెంచగా, దానికి కోతపెట్టి 16,800 మంది బిసిలను రాజకీయ ప్రాతినిధ్యానికి దూరం చేసిన ఘనత జగన్‌రెడ్డిదే అని అన్నారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య యాదవ్ వంటి ఎంతోమంది బిసిలు నిర్ధాక్షిణ్యంగా హత్యకు గురైనా సిఎంగా ఉన్న జగన్‌రెడ్డి నోరు విప్పి ఖండించి, వాటిని ఆపటానికి ఎట్టి ప్రయత్నం చేయలేదని అన్నారు. బిసిలు ఎక్కువగా ఉండే జిల్లాలన్నింటిపై పెత్తనం సాగించేందుకు తన కులం వారిని నియమించుకున్న సిఎంను వంచనకు గురైన బిసిలు ఎన్నటికీ నమ్మలేరని పేర్కొన్నారు. ఒకపుడు రాజప్రసాదాల్లోకి, దర్బార్లలోకి బలహీనవర్గాలకు ప్రవేశం ఉండేది కాదని, ఇపుడు అదే మాదిరిగా బిసి ఎమ్మెల్యేలు, మంత్రులకు తాడేపల్లి ప్యాలెస్‌లోకి అడు గుపెట్టనీయకుండా అవమానాలకు గురిచేశారని అన్నారు. బిసి సంఘాలు, బిసి నాయకులు అందరూ ఒక్కసారి ఆలోచించాలని, టిడిపితోనే బిసిల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే 'అనగాని' పేర్కొన్నారు.

# పార్ట్ టైం ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్‌తో పాటు ఇఎస్ఐ, ఇపీఎఫ్ అమలు చేయాలి

### ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు

**సచివాలయం, మార్చి 3. ప్రభాతవార్త:** రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పాఠశాల విద్యలో విధులు నిర్వహిస్తున్న పార్ట్ టైం ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయులకు జీత భత్యాల్లో న్యాయం జరగాలంటే తక్షణమే ప్రభుత్వం మినిమం టైం స్కేల్ అమలు చేయాలని ఏపీ జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు అన్నారు. ఆదివారం విజయవాడలోని రెవిన్యూ ఉద్యోగుల సేవా సంఘ భవనంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సుకు ఏపీ జేఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదర్ రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బొప్పరాజు మాట్లాడుతూ పేరుకి పార్ట్ టైం ఉపాధ్యాయులైనప్పటికి రెగ్యులర్ ఉపాధ్యాయులతో సామానంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న లక్షలాది మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కల్పించిన ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లు కూడా వీరికి అమలు కావడం లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎంటిఎస్, ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏపి సమగ్ర శిక్ష పరిధిలో పార్ట్ టైం ఆర్ట్ క్రాఫ్ట్ వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న వారికి తక్షణమే ఎంటిఎస్ అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఆర్ట్ వ్యాయామ ఉపాధ్యాయల యూనిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సైకం శివకుమారిరెడ్డి, శంకరరావు డిమాండ్ చేశారు. వృత్తి విద్య ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మాకు వకేషనల్ ఉపాధ్యాయులుగా హోదా మార్పు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 2024 నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులకు 23 శాతం వేతనం పెరుగుదల చేసినందు కు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు పారెలక్ష్మీ, పొన్నూరు విజయ లక్ష్మీ, పి.శ్రీదేవి, వాణి, వి.ఆర్లయ్య, బతి_న రామకృష్ణ, నాగరాజారావు, ఎన్వి రమణ, జి.కామేష్‌తో పాటు తదితర నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం



## 5,438మంది చిన్నారులకు పోలియో చుక్కలు

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** పోలియో రహిత సమాజాన్ని తీర్చిదిద్దేలా భారత వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన దేశవ్యాప్త పల్స్ పోలియో చుక్కలు 0-5చిన్నారులకు వేయించే కార్యక్రమం ఆదివారం తిరుమలలో విజయవంతంగా చేపట్టారు. ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తిరుమలలో 25కేంద్రాలలో ఈ పల్స్ పోలియో చుక్కలు వేశారు. ఇతర ప్రాంతాల నుండి తిరుమలకు వచ్చిన భక్తులు వారి చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అశ్విని ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమకుమారి సిబ్బంది భక్తులు, స్థానికులల్లో ఐదేళ్ళలోపు పిల్లలకు వేయించారు. ఉదయం ఈ కార్యక్రమాన్ని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలయం వద్ద లాంఛనంగా ప్రారంభించారు.

ప్రతిచిన్నారి తల్లిదండ్రులు విధిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.







## శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

**తిరుమల,మార్చి 3ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ సాంబశివ రావు నాయుడు, మధ్యప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టీస్ వెంకటరమణ,ఎంపి గోరంట్లమాధవ్ కుటుంబంతో కలిసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 20నుండి శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

### పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,మార్చి 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి వేసవి తాపం నుండి ఉపశమనం కోసం సాయం సంధ్యవేళ ఐదురోజులు తెప్పలపై విహరించడం ఆనవాయితీ. ఈ ఏడాది మార్చి 20వతేదీ నుండి 24వతేదీ వరకు ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో రోజుకో ఉత్సవమూర్తి అలంకారంలో స్వామివారు తెప్పలపై అదిరోహించి పవిత్ర పుష్కరిణిలో విహరిస్తారు. ఐదురోజులు జరిగే తెప్పోత్సవాలులో మొదటిరోజు మార్చి 20వతేదీ బుధవారం సాయంత్రం సీతాలక్ష్మణసమేత శ్రీరామచంద్రమూర్తిగా ఆలయం నుండి వెలుపలకు వచ్చి మాఢవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగుతూ పుష్కరిణిలోని తెప్పపై వేంచేపు చేస్తారు. ఇక్కడ ఆలయ అర్చకులు,జియ్యంగార్లు కర్పూర హారతులిచ్చి భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్పను ముందుకు కదిలిస్తారు. తొలిరోజు మూడుచుట్లు పుష్కరిణిలో స్వామివారు తెప్పపై "లాహిరిలాహిరిలో"అంటూ విహరించి భక్తులను కటాక్షిస్తారు. రెండవరోజు మార్చి 21వతేదీ గురువారం సాయంత్రం రుక్మిణీదేవి సమేత శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులు తెప్పపై అధిరోహిస్తారు. రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు పుష్కరిణినీటిపై మూడుప్రదక్షిణలు చేస్తారు. మూడవరోజు నుండి వరుసగా శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవ మూర్తులు తెప్పపై విహరిస్తారు. మూడవరోజు నాలుగు ప్రదక్షణలు, నాల్గవరోజు ఐదు చుట్లు, చివరిరోజు 24వతేదీ ఆదివారం సాయంత్రం శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై వేంచేపుచేసి ఏడుచుట్లు పుష్కరిణిలో విహరిస్తూ భక్తులకు అభయమిస్తారు. ఈ సందర్భంగా తిరుమల ఆలయంలో జరిగే ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను టిటిడి రద్దుచేసింది. కాగా తిరుమలలో మార్చినెలలో జరగనున్న వార్షిక తెప్పోత్సవాలకు సంబంధించి ఇప్పటికే ఆన్‌లైన్‌లో టిక్కెట్లు జారీచేసింది. గృహస్థభక్తులు ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకుని ఈ తెప్పోత్సవాల్లో పాల్గొనే భాగ్యం కల్పించారు.

# అరాచకాలకు..అన్యాయాలకు ఇక చరమగీతం

## బిసివై అధినేత రామచంద్రయాదవ్



పుంగనూరులో ధర్మపోరాటసభలో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

**పుంగనూరు,మార్చి 3 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచకాలు,అన్యాయాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని,ఇందుకోసం తాను చేస్తున్న ధర్మపోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మద్దతిచ్చి బిసివై పార్టీను అధికారంలోనికి తీసుకురావాలని ఆపార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ విజ్ఞప్తిచేశారు. ఆదివారం మధ్యాహ్నం మండలంలోని చదళ్ళ గ్రామంలో తన మామిడితోటలో ఆయన ధర్మపోరాటసభ నిర్వహించారు. గతంలో ఆయన మంత్రి పెద్దిరెడ్డి స్వంతమండలం సదుంలో,మరోసారి పుంగనూరు మండలంలో రైతుభేరీ,రైతు గర్జన వంటి కార్యక్రమాలకు అన్ని హంగులు ఏర్పాటు చేసుకున్నప్పటికీ, రక్షణపరమైన ఆంక్షలతో పోలీసులు ఆసభలను అడ్డుకున్నారు. చివరికి ఆయన తన స్వంత భూమిలో ఆదివారం నిర్వహించిన సభకు పరిసర ప్రాంతాలనుంచి వేలాది మంది ప్రజలు తరలివచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదఫా ఎన్నికలలో తాను పుంగనూరు నుంచి మంత్రి పెద్దిరెడ్డిపై పోరాడుతానని, తప్పక విజయం సాధిస్తాన్నారు. రాష్ట్రంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి, పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డి అరాచకాలకు అంతులేకుండాపోతోందని ఆరోపించారు. అన్యాయాలకు,అక్రమాలకు పాల్పడుతున్న రాష్ట్రవైకాపాను అధికారంలో నుంచి దించేందుకు తాను చేస్తున్న పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో భాగంగా పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలకు బిసివై సిద్ధాంతాలను వివరిస్తూ పలు వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాలను మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఆర్.హరినాథరెడ్డి,మాజీ కౌన్సిలర్ చనకంటి సాంబమూర్తిలు పర్యవేక్షించారు. పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ మేధావులు ఏం సమాధానం చెబుతారు?: లోకేష్



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గత అయిదేళ్లుగా జగన్ తెస్తున్న అప్పులనుచూసి తలపండిన ఆర్థికవేత్తలకు సైతం మైండ్ బ్లాంక్ అవుతోందని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రాన్ని రూ. 12.5 లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన జగన్‌రెడ్డి ఇపుడు ఏకంగా సెక్రటేరియట్‌ను తాకట్టుపెట్టారన్న వార్త చూసి ఉదయాన్నే షాక్‌కు గురయ్యానని పేర్కొన్నారు. ఎపిని అప్పుల కుప్పగా మార్చి, మరో శ్రీలంకలా మార్చేస్తున్నారని అన్నారు. మేమంటే ఒంటికాలిపై లేచిన వైకాపా మేధావులు దీనికేం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. ఎపి సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్ పనితనాన్ని చూశాక శ్రీలంకతో పోల్చటం ఏమాత్రం సరికాదని అనిపిస్తోందని అన్నారు.. ఎంత ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా శ్రీలంక తమ పాలనాకేంద్రాన్ని తాకట్టుపెట్టలేదని అన్నారు. ఇంతకంటే దిగజారుడు...అనుకున్న ప్రతిసారీ మరోమెట్టు దిగిపోతూ ఆంధ్రప్రదేశ్ పరువును అంతర్జాతీయ స్థాయిలో మంటగలుపుతున్న ఈ ముఖ్యమంత్రిని ఏమనాలో? ఎవరితో పోల్చాలో? మాటలు రావటం లేదని, ప్రజలు మీరైనా చెప్పండి.. అంటూ లోకేష్ పేర్కొన్నారు.

# నేడు ఎర్రమంచిలో చంద్రబాబు 'రా..కదలిరా' సభ

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** 'రా..కదలిరా'కార్యక్రమంలో భాగంగా టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు సోమవారం పెను కొండ నియోజకవర్గం ఎర్రమంచిలో పర్యటిం చనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు బహి రంగసభలో చంద్రబాబు ప్రసంగించనున్నారని పార్టీ అధిష్ఠానం తెలియజేసింది.

# నాణ్యమైన విద్య,వైద్యం అందించడంలో పిఇఎస్ అగ్రస్థానం

## 16వ స్నాతకోత్సవంలో ఛైర్మన్ డా॥ ఎంఆర్ దొరస్వామినాయుడు

**కుప్పం, మార్చి 3 ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన వైద్య విద్య, ప్రజలకు ఆధునాతన పద్ధతుల్లో వైద్య సేవలు అందించడంలో పిఇఎస్ వైద్య కళాశాల అగ్రస్థా నంలో ఉంటుందని పిఇఎస్ యూనివర్సిటీ చాన్సలర్, కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ డా॥ ఎ ంఆర్ దొరస్వామి నాయుడు పేర్కొన్నారు. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో 16వ స్నాతకోత్సవం వేడుకలను నిర్వహించారు.




ఈసందర్భంగా పిఇఎస్ వర్సిటీ చాన్సలర్ డా॥ దొరస్వామి నాయుడు మాట్లాడుతూ ఈ ఏడాది వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ విడుదల చేసిన ఫలితాల్లో పిఇఎస్ వైద్య కళాశాల రాష్ట్రంలోని ఇతర ప్రైవేట్ వైద్య కళాశాలలంటే మెరుగైన ఫలితాలను వర్సిటీ స్థాయిలో సాధించడం గర్వకారణమన్నారు. వైద్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో కళాశాలకు మంచిపేరు తేవడం ఆనందంగా ఉందన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బెంగళూరు నిమ్‌హాన్స్ ప్రొఫెసర్ డా॥ ప్రతిమ మూర్తి మాట్లాడుతూ కుప్పం లాంటి మారుమూల ప్రాంతంలో వైద్య కళాశాల, ఆస్పత్రి నిర్మించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అత్యున్నత విద్యను అందించడం సామాన్య విషయం కాద న్నారు. మెడికల్ డైరెక్టర్ డా॥ కృష్ణమూర్తి మాట్లాడుతూ పట్టభద్రులైన విద్యార్థులను అభినం దించారు. డీన్, ప్రిన్సిపాల్ డా॥ హెచ్ఆర్ కృష్ణారావు మాట్లాడుతూ టెక్నాలజీని విని యోగించి వైద్య పరీక్షలు చేయడంలో భారతదేశం ఉన్నత స్థానంలో ఎదుగుతోందన్నారు. అందుకు తగిన విధంగా పిఇఎస్‌లో విద్యార్థులకు తగు శిక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 162మంది విద్యార్థులకు ఎంబిబిఎస్, 89మంది పిజి విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభాపురస్కాలతో పాటు బంగారు పతకాలు అందించారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా॥ సుబ్రమణ్య, విభాగాధిపతులు, అధ్యాపకులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీనవర్గాల కోసం బాలయోగి ఎనలేని కృషి: చంద్రబాబు



జిఎంసి బాలయోగి (ఫైల్)

**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఒక సాధారణ దళిత రైతుకుటుంబంలో పుట్టి, దేశంలోనే అత్యున్నతమైన లోక్‌సభకు రెండుసార్లు స్పీకర్‌గా పనిచేసిన ఘనతను సాధించిన తెలుగు తేజం జిఎంసి బాలయోగి అని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. బాలయోగి వర్ధంతి సందర్భంగా చంద్రబాబు ట్వీట్ చేశారు. బడుగు, బలహీనవర్గాల కోసం ఆయన అందించిన సేవలను, కోనసీమ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు.



అమలాపురంలో బాలయోగి సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న పలువురు ప్రముఖులు

# సంక్షేమమే ఊపిరిగా జీవించిన బాలయోగి..

## టీడీపీ నేత హరీష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త :** దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి 22వ వర్ధంతి సందర్భంగా అమలాపురం ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన తనయుడు, టీడీపీ అమలాపురం పార్లమెంటు ఇంచార్జ్ గంటి హరీష్ మాధూర్ బాలయోగి ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్మృతి స్థలం వద్ద పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను పలువురు ప్రముఖులు కొనియాడారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన చివరి శ్వాస వరకు కోనసీమ ప్రజల సంక్షేమమే ఊపిరిగా జీవించిన వ్యక్తి బాలయోగి అన్నారు. ఆదివారం ఆయన 22వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం, జనసేన నాయకులతో కలిసి అమలాపురంలోని బాలయోగి స్మృతి వద్దకు చేరుకుని పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 500 మందికి పైగా సూపర్ స్పెషాలిటీ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అనంతరం హరీష్ మాట్లాడుతూ కోనసీమ ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి బాలయోగి అని గుర్తు చేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తామని, రానున్న ఎన్నికల్లో అమలాపురం పార్లమెంటు నుంచి అఖండ మెజార్టీతో విజయం సాధించి, బాలయోగికి అంకితం చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఏపీఎస్‌ఆర్టీసీకి డిజిటల్ టెక్నాలజీ సభ అవార్డు

**విజయవాడ,మార్చి3, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసీకి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ విభాగంలో డిజిటల్ టెక్నాలాజీ సభ అవార్డు లభించింది.యాప్ ద్వారా నగదు రహిత లావాదేవీలు, బస్సుల్లోనే డిజిటల్ టిక్కెట్లు జారీ, బస్సులకు ట్రాకింగ్ విధానం తదితరంశాలను ఏపీఎస్ఆర్టీసీ అమలు చేస్తోంది.వీటికి ప్రయాణికుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. ప్రయాణీకులకు అత్యంత సౌకర్యవంతంగా సేవలందిస్తున్నందుకు దిజిటలక్ష టెక్నాలాజీ సభ అవార్డు లభించింది.ఈ అవార్డు రావడం వరుసగా ఆరో పర్యాయం అని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు స్పష్టం చేసారు.కొల్‌కత్తాలో జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ అధికారులు దిజిటల్ టెక్నాలాజీ సభ అవార్డు అందుకున్నారు. ఏపీఎస్ఆర్టీసీ ఐటి విభాగం చీఫ్ ఇంజనీర్ సుధాకర్, డిప్యూటీ సీఈ శ్రీనివాసరావు ఈ అవార్డును అందుకున్నారు. సాంకేతికంగా ఏపీఎస్ఆర్టీసీ పలు సంస్కరణలను తీసుకుని వచ్చింది. ప్రయాణీకులకు టిక్కెట్టు కొనుగోలు అంశంలో సౌకర్యవంతంగా డిజిటల్ విధానాలను అమలు చేస్తోంది.

ఫోన్‌పే వంటి నెట్‌వర్కింగ్ విధానాలను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీనివలన నగదు రహిత సేవలు అందుబాటులో ఉండటంతో ప్రయాణికులు మంచి సదుపాయంగా అభిప్రాయపడుతున్నారు. టిక్కెట్ రిజర్వేషన్, బుకింగ్ వంటి విషయాల్లోను ఏపీఎస్ఆర్టీసీ వినూత్న సాంకేతిక సేవలను అందిస్తోంది.

# వైఎస్సార్సీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు దగ్గర్లోనే..

## బిసిల అభ్యున్నతే లక్ష్యంగా రేపు డిక్లరేషన్ విడుదల

### టిడిపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు వెల్లడి



**అమరావతి, మార్చి 3, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో బిసిల అభివృద్ధి గాలికొదిలేశారని, బిసిల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి బిసిలను మోసం చేశారని టిడిపి ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పేర్కొన్నారు.. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. బిసిల అభివృద్ధి కోసం చంద్రబాబు 34 సంక్షేమ పథకాలు ఏర్పాటు చేస్తే, జగన్‌రెడ్డి వాటిని రద్దుచేశారన్నారు. బిసి సబ్‌ప్లాన్ నిదులను దారిమళ్లించినట్టు తెలిపారు.. స్థానిక సంస్థల్లో బిసిల కోసంచంద్రబాబు 34శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, జగన్‌రెడ్డి 16,800 పోస్టులు కోత విధించి బిసిల వెన్ను విరిచారన్నారు. ఇళ్ల పట్లా పేరుతో8వేల ఎకరాల బిసిల భూముల్ని దోచుకున్నారని అన్నారు.. వైకాపా ప్రభుత్వంలోని ఏ సామాజిక వర్గానికి పైసా ఖర్చుచేయలేదన్నారు. గత ఐదేళ్లలో బిసిలపై అనేక దాడులు, హత్యలు జరిగా యన్నారు. ఈ హత్యలన్నింటికీ జగన్‌రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ ద్వారా బిసిలకు రక్షణ చట్టం కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేవారు.. బిసిలకు చంద్రబాబుకు మధ్య ఉన్న అనుబంధం విడదీయరానిదన్నారు. బిసిల అభ్యున్నతే లక్ష్యంగా ఈ నెల 5న డిక్లరేషన్ ప్రకటించనున్నామని తెలిపారు. వైకాపా ప్రభుత్వం బిసి కులగణన, సామాజిక సాధికర బస్సుయాత్ర, సిద్ధం..అంటూ ప్రజలకు దగ్గరవ్వాలని ప్రయత్నిస్తోందని, కానీ ప్రజలు మీకు బుద్ధి చెప్పి, గద్దె దించే రోజుదగ్గర్లోనే ఉందన్నారు.

# కళాశాలల్లో అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** కళాశాల ల్లో అధ్యాపక పోస్టుల కోసం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.జూనియర్ కళాశాలు.డిగ్రీ కాలేజీలో అధ్యాపకుల పోస్టుల కోసం ఈ దరఖాస్తులను పంపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్(ఏపీపీఎస్సీ) రెండు విడి,విడి ప్రకటనల్లో కోరింది.అయితే ఈ కళాశాలన్ని తిరుమల తిరుపతి దేవస్ధానం పరిధిలోనివని వివరించింది. టీటీడీ పరిధిలోని ఈ కళాశాలల్లో అధ్యాపకుల పోస్టులు ఎన్ని భర్తీ చేస్తారు.ఏఏ బోధనంశంలో ఖాళీలు ఉన్నాయనే వివరాలను పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్‌లో వివరంగా పొందుపరిచారు. ఇక జూనియర్ లెక్చరర్‌ల పోస్టులకు ఈ నెల 5 నుంచి 25 వరకు, డిగ్రీ లెక్చరర్ పోస్టులకు ఈ నెల 7 నుంచి 27 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. టీటీడీ పరిధిలోని కళాశాలలో సుదీర్ఘకాలం నుంచి పలు పోస్టు ఖాళీ లుగా ఉన్నాయి. వీటికి సంబంధించిన వివరాలను ఏపీపీఎస్సీ గత ఏడాది డిసెంబరులోనే విడుదల చేసింది. తాజాగా ఇందుకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ తదితరంశాలపై వివరాలు వెల్లడించింది.ఈ పోస్టులకు నిర్దేశిత గడువులోపు ఆన్‌లైన్ దరఖాస్తులను ఏపీపీఎస్సీ స్వీకరిస్తుంది.

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
ఇ-వేలం ప్రకటన
No. PSO(C)II/25/e-auction/2023-24 తేది: 01.03.2024
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన ఉప్పల్ & కరీంనగర్ నందు గల పనికి రాని వాహనాలు/బస్ బాడీస్/మెటీరియల్ / టైర్లు/ టైర్ మెటీరియల్ మొదలగు వాటి ఇ-వేలం M/s NCDEX e Markets Ltd. Hyd వారిచే దిగువ తెలిపిన తేదీలలో నిర్వహించబడును. 1) ఉప్పల్ (HZ/UPL) : 20.03.2024. 2) కరీంనగర్ (KRMR) : 27.03.2024. ఇతర వివరములకు www.neml.in (ఫోన్‌నెం. 8121156977 & 7569819838) మరియు TSRTC website https://tsrtc.telangana.gov.in(Tenders) ను చూడగలరు.
DIPR.No.11218-PP/CL/Advt/1/2023-24 తేది: 02.03.2024 సం/-. చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్.

విద్యకు మించిన శక్తివంతమైనదేదీ లేదు, అందుకే విద్యావంతుడు అజేయుడు.

-మాక్సింగోర్కి

# 'అణు' బూచిని చూపిస్తున్న పుతిన్

ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి మూడో సంవత్సరంలోకి ప్రవేశిస్తున్నా రష్యా యుద్ధకాండ ఎక్కడా తగ్గడంలేదు. నాటో ప్రమేయం ఉన్నంతవరకూ యుద్ధం కొనసాగుతూనే ఉంటుందన్న పుతిన్ హెచ్చరికలను పాశ్చాత్యదేశాలు సైతం తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా పుతిన్ అణుయుద్ధం హెచ్చరికలు కూడా చేస్తుండటంతో ప్రపంచ దేశాలు ఇలాంటి పరిణామాలను తీవ్రంగానే పరిగణిస్తున్నాయి. నాటోప్రమేయాన్ని సుతరాము ఇష్టపడని పుతిన్ ఇలాంటి పరిగణామాలు అణుయుద్ధానికి దారితీయవచ్చని, నాగరికతలు అంతమైపోవచ్చుని ఆ పరిస్థితిని మీరు తీసుకురావద్దని చేస్తున్న పుతిన్ హెచ్చరికలు అటు అమెరికా, ఇటు ఫ్రాన్స్, బ్రిటన్ వంటి దేశాలను కూడా కలవరపెడుతున్నాయి. వీటికంతటికి ప్రధానకారణం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ ఉక్రెయిన్‌కు యుద్ధసాయంగా నాటో ఆయుధ సరఫరా కూడా చేయాల్సిన అవసరం ఉత్పన్నం అవుతున్నదని చేసిన హెచ్చరికలేనని అందరూ భావిస్తున్నారు. మరోవైపు ఉక్రెయిన్‌లో కూడా అమెరికా పంపించే సాయం నిలిచిపోవడంతో ఉక్రెయిన్ సతమతం అవుతోంది. 60 బిలియన్ డాలర్ల సైనిక ఆయుధసాయం బిల్లు అమెరికా చట్టసభల్లో ఆమోదం పొందకుండా నిలిచిపోవడంతో ఉక్రెయిన్‌కు సైనిక పటిమ తగ్గుతుండటం ఆపై రష్యా సేనలు కూడా దూసుకువస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని కీలకప్రాంతాలన్నింటినీ తమ ఆధీనంలోకి తెచ్చుకోవడంతో ఉక్రెయిన్ ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. ఈక్రమంలో పుతిన్ చేసిన అణుయుద్ధం హెచ్చరికలు ప్రపంచదేశాలనుమరింత ఆందోళనలోకి నెట్టివేసాయి. రష్యాసైన్యానికి ఇప్పటికే భారీ కంటెయినర్లలో ఉత్తరకొరియా నుంచి క్షిపణులు వార్‌హెడ్‌ల వంటి అత్యాధునిక ఆయుధాలు చేరుతున్నాయని దక్షిణకొరియా ఇప్పటికే ప్రకటించింది. వాస్తవానికి నాటో స్థావరాలు యూరోపియన్ దేశాల్లో మరింత విస్తరిస్తున్నాయి. ఇప్పుడు తూర్పువైపునకు విస్తరణ ప్రణాళికలు చేపడుతున్న నాటోకు రష్యానుంచి యుద్ధభయం ఉన్న చిన్నదేశాలు అన్నీ వచ్చి చేరుతున్నాయి. నాటో సభ్యత్వం తీసుకుంటే ఆదేశానికి కొంతవరకు అయిన భరోసా ఏర్పడుతుందన్న ధీమా ఉండటంవల్లనే చిన్నచిన్న దేశాలు నాటోసభ్యత్వం తీసుకుంటున్నాయి. ఇప్పుడు పుతిన్‌కు అదే నచ్చని విధంగాఉంది. నాటోలో చేరేందుకు ఉక్రెయిన్ దరఖాస్తు చేయడం, ఒకప్పటి రష్యాలోని అంతర్భాగంగా ఉన్న ఉక్రెయిన్ ఎప్పటికీ తమదేనని పుతిన్ చేస్తున్న వాదనలే ప్రపంచదేశాలు మరీముఖ్యంగా అగ్రరాజ్యాలు వ్యతిరేకిస్తున్నాయి. అందువల్లనే నాటో సైనిక సాయం అనివార్యం అవుతుందని పేర్కొంటున్నాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్‌మాక్రాన్ అయితే మరో అడుగు ముందుకేసి ఉక్రెయిన్‌కు నాటో దళాలను పంపే అవకాశాలు అన్నింటినీ పరిశీలిస్తామని ప్రకటించారు. అయితే అమెరికా, యుకె, జర్మనీ వంటి దేశాలు ఈ వ్యాఖ్యలను ఖండించాయి. ఉక్రెయిన్‌కు ప్రస్తుతం ఆయుధాల కొరత పట్టిపీడిస్తోంది. ఇప్పటివరకూ 31వేల మందికి పైగ సైనికులు మృతిచెందిన సంగతి తెలిసిందే. ఆయుధ సరఫరాను పెంచాలని పాశ్చాత్య దేశాలను కోరుతున్న జెలెన్‌స్కీకి నాటోనుంచి అంతంత మాత్రంగానే సరఫరా అందుతున్న సంగతి కూడా పాశ్చాత్యదేశాలకు తెలియందికాదు. అందువల్లనే ఫ్రాన్స్ అధ్యక్షుడు నర్మగర్భంగా అన్ని అవకాశాలు పరిశీలిస్తామని సంకేతాలిచ్చారు. యుద్ధతంత్రంలో ఆరితేరిన నిపుణుడు అయిన పుతిన్ వెంటనే పసిగట్టి అలా అయితే అణుయుద్ధప్రమాదాలు పొంచి ఉంటాయని, ఆ వాతావరణాన్ని నాటో కూటమి స్వయంగా కల్పిస్తోందని వెల్లడించారు. ఒకవేళ నాటో సైనికదళాలు అంటూ వస్తే ఇక రష్యా, నాటో కూటమి మధ్య ప్రత్యక్ష యుద్ధంగానే మారుతుందన్న పుతిన్ వ్యాఖ్యలు ప్రపంచానికి మరోసారి అణుముప్పును తెచ్చిపెడుతున్నాయన్న హెచ్చరికలు అందిస్తోంది. ఫ్రాన్స్ నాటో ప్రకటన వచ్చిన తర్వాత చేసిన పుతిన్ తొలి వార్షికప్రసంగం రెండుగంటలకుపైగా కొనసాగింది. తన ప్రసంగంలో సింహభాగంనాటో ప్రకటనలకే కేటాయించారు. అంతేకాకుండా ఈనెల్లోనే మూడురోజులపాటు జరిగే అధ్యక్ష ఎన్నికల్లో తన ఓటు బ్యాంకును పరిరక్షించుకునేందుకు సైతం ఈప్రసంగం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే రాజ్యాంగ సవరణలద్వారా సుదీర్ఘకాలం పుతిన్‌అధ్యక్షపదవిలో కొనసాతున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తే 2036వరకూ అధ్య క్షుడుగా కొనసాగే వెసులుబాటు కూడా పుతిన్ చేసుకున్నారు. జోసెఫ్ స్టాలిన్ తర్వాత రష్యాను అత్యధిక కాలం పాలించిన నేతల్లో పుతిన్ రెండోనాయకుడిగా ఇప్పటికే రికార్డులకెక్కారు. పదవీ కాంక్ష, సామ్రాజ్య విస్తరణల్లో చైనాకు తీసిపోని పుతిన్ ఎన్నికలకోసం అణువణువూ ధారపోస్తున్నట్లు తెలుస్తోంది. మరోపక్క నాటోసైనిక సాయం కట్టడి చేసేందుకు కూడా ఇప్పుడు ఈఅణుముప్పు వాదనను తెరపైకి తెచ్చారు. ఓపక్క ఇతర అగ్రరాజ్యాలు ఫ్రాన్స్ ప్రకటనను పట్టించుకోకపోయినా పుతిన్‌మాత్రం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఉక్రెయిన్‌లో ఆయుధ కొరత పరిస్థితులుపుతిన్‌కు స్పష్టంగా తెలుసు. నాటోసాయం నిరాఘాటంగా కొనసాగించాలన్న నిర్ణయానికివస్తే పుతిన్ అణ్వాయుధ ప్రయోగానికి కూడా వెనుకాడబోనని ఈ ప్రసంగం ద్వారాస్పష్టం చేసినట్లయింది. ఇలాంటి విపత్కర పరిస్థితులనుంచి ప్రపంచాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యతకూడా ఇప్పుడు ప్రధానదేశాలదే. అగ్రరాజ్యాలు, పెద్దన్నపాత్రలో ఉన్నదేశాలు పుతిన్‌హెచ్చరికలపై స్పందన ఎలా ఉంటుందనేది కాలమే చెప్పాలి.

> తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.



విలియం కాంటన్

> యుద్ధానికి సన్నద్ధులుగా ఉండటమే శాంతిని కాపాడగల ఉత్తమ మార్గం.



జార్జి వాషింగ్టన్

# భాషాభివృద్ధిపై ఇకనైనా శ్రద్ధ వహించాలి

**మొదటగా చేయవలసింది సాహిత్య, భాషా సంఘాలను అర్హులతో భర్తీ చేయడం. గతంలో మాదిరిగా లాబీయింగ్ చేసుకున్న అనామకులకు కట్టబెట్టకూడదు. ఆయా రంగాలలో సేవలు అందించిన వారినేఆయా పదవులలో నియమించాలి తప్ప లాబీయింగ్ చేసుకున్న వారికికాదు. ఆయా రంగాలలో వారు చేసిన సేవలను పరిశీలించిన తరువాతనే ఎంపికలు చేయాలి. కీలకమైన పదవులలో ఉత్తములను నియమించినప్పుడు కవులు, రచయితలు సంతోషిస్తారు. వారి మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ చర్యల పట్ల నైతికత ఉంటుంది. ఇది మా ప్రభుత్వం అనే భావన ఏర్పడుతుంది.**



డా. గంటా జలంధర్‌రెడ్డి

తెలుగు భాషాభివృద్ధి కోసం, అధికార భాషగా చేయడం కోసంఅధికార భాషా సంఘం కృషి చేస్తుందని ఎవరైనా ఆశిస్తారు. అది అత్యాశ కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత భాషాభివృద్ధి కోసం మరింత కృషి సాగుతుందని తెలంగాణ వాదులు, భాషాభిమానులు ఎంతగానో ఆశపడ్డారు. కానీ వారికి గత తొమ్మిదేళ్లలో నిరాశే మిగిలింది. తెలంగాణలో భాషాభివృద్ధికి కృషి సాగుతుందని, ఆ ప్రభావం తమ మీద కూడా ఉంటుందని ఆంధ్రప్రదేశ్‌లోని తెలుగు భాషాభిమానులు ఎంతో మంది సంతోషించారు. కానీ వారి సంతోషం ఎంతోకాలం నిలువ లేదు. తెలంగాణ ఏర్పడటం వల్ల భాషకు వచ్చిన లోటేమి లేదని ఇంతకాలం ఉమ్మడి రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో సాగుతుందని తాము ఆశ పడుతున్నామని కొందరు ఆంధ్ర మిత్రులు అన్నారు. ఎపిలోని తెలుగు భాషాభిమానులు కూడా తెలంగాణపై ఇంతగా ఆశలు పెట్టుకోవడానికి కారణం ఉంది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉవ్వెత్తున సాగిందనేది ప్రపంచం అంతటికీ తెలిసిందే. తెలంగాణ సాధన ఉద్యమంలో భాగంగా అనేక ఉద్యమాలు అంతర్లీనంగా సాగాయి. అందులో ప్రధానమైనది భాషా సంస్కృతీ పరిరక్షణ. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణ భావనలు రాష్ట్ర సాధన ఉద్యమానికి జవజీవాలను అందించాయి. ఈ క్రమంలోఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం అనివార్యంగా తెలంగాణ భాషా సంస్కృతుల పరిరక్షణకు, అభివృద్ధికి చర్యలు తీసుకుంటుందని చాలా మంది భావించారు. తెలంగాణ భాషాభివృద్ధికి తీసుకునే చర్యల వల్ల అంతిమంగా తెలుగు భాషాభివృద్ధికే దోహదపడుతుందని, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు సోదర భావనతో ఆలోచించారు. అది తమ పాలకులకు కూడా ప్రేరణ కలిగిస్తుందని అనుకున్నారు. తెలంగాణ వాడుక భాషలో ఉండే వైవిధ్యాన్ని తాము గౌరవిస్తున్నామనీ, వారు తమ భాషాభిమానాన్ని చాటుకోవడంలో తప్పులేదని భావించారు. రాష్ట్రాలుగా విడిపోదాం, ప్రజలుగా కలిసి ఉందాం అని నినదించిన వారి మనోగతమిది. ఎవరం ఎవరికి వ్యతిరేకం కాదని, తెలంగాణ వారి భాషాభిమానాన్ని తాము గౌరవిస్తున్నామనిచాలా మంది మిత్రులు స్పష్టం చేశారు. తెలంగాణలో భాషా సంస్కృతులకు మంచికాలం వచ్చిందనే అభిప్రాయం బలంగా ఏర్పడింది. పక్క రాష్ట్రంలోనే తెలంగాణ రాష్ట్రంపట్ల ఇంతగా ఆశలు నెలకొంటే, ఇక తెలంగాణ సాహితీలోకం సంగతి చెప్పనవసరం లేదు. తెలంగాణ వారిలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రం పట్ల ఎన్నో ఆకాంక్షలు నెలకొన్నాయి. తమ భాషా సంస్కృతుల పరిరక్షణ కోసం ఎంతో కృషి జరుగుతుందని వారు భావించారు. తెలంగాణ ఉద్యమంలో కవులు, రచయితలు పోషించిన పాత్ర ప్రశంసనీయమైనది. ఉద్యమకాలంలో భారీఎత్తున సాహిత్య సృష్టి జరిగింది. కవులు, కళాకారులు ఎన్నో పుస్తకాలను, సిడిలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ పాట నలుదిశలా మారుమోగింది. తెలంగాణ భాషా వధూటి గజ్జెకట్టి నాట్యం చేసింది. ఇంతటి సాహితీ, సాంస్కృతిక ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకున్న నాయకులు అధికారంలోకి వచ్చిన తరువాత కొంతలో కొంతయినా భాషా సంస్కృతులకు మేలు చేస్తారని భాషాభిమానులు భావించారు. కానీ ఏమాత్రం భాషా సాహిత్యాలతో సంబంధంలేని వారిని చైర్‌పర్సన్ పదవిలో నియమించడం, కవులు, రచయితలను, సాహిత్యాభిమానులను దిగ్భ్రాంతికి గురి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా విద్యావంతులు, మేధావులలో ఈ విషయం చర్చనీయాంశం అయింది. ఈ అవమానాలను జీర్ణించుకోలేక పోయారు. ఉమ్మడి రాష్ట్రంలో సి. నారాయణరెడ్డి, పాకాల




యశోదారెడ్డి వంటి నిష్ణాతులు అధికార భాషా సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. కానీ టిఆర్ఎస్ పాలనలో ఆ పదవి ప్రతిష్ఠ దిగజారిపోయింది. ఇదొక అవమానకర దశగా చరిత్రలో మిగిలిపోయింది. తమది పక్కా రాజకీయ పార్టీ అని ప్రకటించిన కెసిఆర్, ఆ తరువాత కాలంలో పార్టీ పేరులోని తెలంగాణను కూడా గాలికి వదిలి బిఆర్ఎస్‌గా మార్చుకున్నారు. అది వారి ఇష్టం. కానీ ప్రభుత్వ నిర్ణయాల ద్వారా తెలంగాణలో భాషాభిమానం ఉన్నవారిని కలత పరచడం ఆమోదనీయం కాదు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన ప్రజల ఆకాంక్షలతో సంబంధం లేకుండా సాగింది. లాబీయిస్టులు ఏది కోరుకుంటే అదే సాగింది. ఈ లాబీయింగ్ సంస్కృతి చివరికి భాషా సాహిత్య రంగాలను కూడా వదిలిపెట్టలేదు. కొందరు వ్యక్తులు ఈ రంగాలను తమ జాగీరుగా మార్చుకున్నారు. నాటి ముఖ్యమంత్రి కూడా ఈకొందరు భజనపరులకు భాషా సంస్కృతులకు గుత్తకు అప్పగించారు. దీంతో అనామకులను అందలం ఎక్కించడం మొదలైంది. కవులు, రచయితలు చూస్తుండగానే అనామకులు అధికార భాషా సంఘంలో చక్రం తిప్పడం మొదలైంది. సౌజన్య శీలుడు, సాహితీవేత్త అయిన నందిని సిధారెడ్డిని సాహిత్య అకాడమీ చైర్మన్‌గా నియమించినప్పుడు సాహితీవేత్తలు ఎంతో సంబురపడ్డారు. సిధారెడ్డి ఏనుగు నరసింహారెడ్డి గార్లు తమ పరిధిలో చేయగలిగినంత చేశారు. కానీ గత ప్రభుత్వంలో లాబీయిస్టుల పెత్తనం బలంగా ఉంది. ఈ విషయం గమనించినప్పటికీ సిధారెడ్డి వంటి ఉత్తములు మౌనంగా తమవంతు పని తమ పరిధిలో చేయగలిగినది చేసుకుంటూపోయారు. ఆ తరువాత రెండవ పర్యాయం పదవీ బాధ్యతలు చేపట్టడంపట్ల విముఖత ప్రదర్శించారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం మనది అనుకునే పరిస్థితులు లేవని సాహితీవేత్తలకు, భాషాభిమానులకు అర్థమైంది. కొందరు సిఎంఒలో పనిచేసినవారు, బిఆర్ఎస్ అధిష్టానానికి దగ్గరగా ఉన్నవారు సాహితీవేత్తలుగా, కళాకారులుగా చెలామణి అవుతూనే, కోట్ల రూపాయలు పోగు చేసుకోవడం ఏ రాష్ట్రంలోనూ దేశ చరిత్రలో జరిగి ఉండదు. భాషాభివృద్ధి జరగక పోగా, అంతకుమించి అవినీతి విలయతాండవం ఆడింది. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ కూడా రాజకీయ ప్రయోజనాల కోసమేనని తెలుపడానికి ఎక్కువ కాలం పట్ట లేదు. ముఖ్యమంత్రి భాషాభిమాని అయితే, అధికార భాషా సంఘం అధ్యక్షపదవిని అనామకులకు కట్టబెట్టడం ఏమిటి అనే ప్రశ్న తలెత్తింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కవులు, కళాకారులు తీవ్ర అవమానాలకు గురయ్యారు. లాబీయిస్టులను మంచి చేసుకున్నవారు మాత్రం లబ్ధిపొందారు. అంతా ఉభయతారకంగా సాగింది. సాహిత్యం, భాష పేరుతో సాగిన అక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా మేధావులు గమనించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ఎక్కడికక్కడ జాగీరులు అప్పగించే సంప్రదాయం స్థానంలో మళ్లీ ప్రజాస్వామ్యం పాలన మొదలైంది. ప్రజాభిప్రాయం గౌరవించాలనే భావన మొదలైంది. దీంతో సాహితీవేత్తలు, భాషాభిమానులలో మళ్లీ కొత్తఆశలు మొలకెత్తుతున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం, రాష్ట్ర ప్రభుత్వ లోగో మొదలుకొని ప్రతి అంశాన్ని సమీక్షించడం గమనిస్తున్నాం. ఈ నేపథ్యంలో భాషాసాహిత్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం విస్తృతస్థాయి చర్చ జరుపుతుందని భావించవచ్చు. పలు అంశాలపై నిర్ణయాలు తీసుకునే ముందు భాషావేత్తలు, సాహితీవేత్తలతో చర్చలు జరపాలి. మొదటగా చేయవలసింది సాహిత్య, భాషా సంఘాలను అర్హులతో భర్తీ చేయడం. గతంలో మాదిరిగా లాబీయింగ్ చేసుకున్న అనామకులకు కట్టబెట్టకూడదు. ఆయా రంగాలలో సేవలు అందించిన వారినే ఆయా పదవులలో నియమించాలి తప్ప లాబీయింగ్ చేసుకున్న వారికి కాదు. ఆయా రంగాలలో వారు చేసిన సేవలను పరిశీలించిన తరువాతనే ఎంపికలు చేయాలి. కీలకమైన పదవులలో ఉత్తములను నియమించినప్పుడు కవులు, రచయితలు సంతోషిస్తారు. వారి మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది. ప్రభుత్వ చర్యల పట్ల నైతికత ఉంటుంది. ఇది మా ప్రభుత్వం అనే భావన ఏర్పడుతుంది. సాహిత్యం, భాషా సంఘాలలో అనర్హులను లాబీయిస్టులు చెప్పిన వారిని నియమించుకుంటే వారు కోట్లాది రూపాయలను పోగు చేసుకోవడంపైనే దృష్టిపెడతారు తప్ప భాషాభివృద్ధిపై కాదు. అందువల్ల మొదటగా అర్హులైన వారిని ఆయా పదవులలో నియమించాలి. ఆ తరువాత వారి సామర్థ్యంలో సాహిత్యాభివృద్ధికి, భాషాభివృద్ధికి ఏయే చర్యలు తీసుకోవాలనేది చర్చజరపాలి. కవులు, రచయితలు మనోభావాలను ప్రభుత్వం గౌరవిస్తే తరతరాలుగా ఆ గొప్పదనం నిలిచి ఉంటుంది. సాహిత్యం, భాషా పరిరక్షణ, అభివృద్ధి దిశగా కొత్త ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ●

**(రచయిత: అధ్యక్షులు తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి)**

# నిబంధనోల్లంఘనలతో పెరుగుతున్న ప్రమాదాలు

**చిలగాని జనార్దన్**

ఇటీవల హైదరాబాద్ ఓఆర్‌ఆర్‌పై జరిగిన ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతికి గల కారణాలపై విస్తృత స్థాయి చర్చ జరిగింది. దీనిపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం స్పందించి విఐపిల డ్రైవర్లకు ఫిట్‌నెస్ టెస్టులు నిర్వహిస్తామని ప్రకటించారు కూడా. మంత్రి నిర్ణయం మంచిదైనా కేవలం వీఐపీ డ్రైవర్లకే ఫిట్‌నెస్ ఉండాలా, మిగతా డ్రైవర్లకు పెద్దగా అక్కర్లేదా అనే ప్రశ్న తలెత్తుతుంది. సంవత్సరం క్రితం వరకే తెలంగాణలో కోటిన్నర వాహనాలున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ఇందులో 20 లక్షల వరకు సొంత కార్లు, మరోలక్షన్నర వరకు క్యాబ్‌లు ఉన్నాయి. వీటి ద్వారా దూర ప్రాంతాలకు ప్రయాణిస్తుంటూ ఉంటారు. వీరందరికీ దశల వారీగా ఫిట్‌నెస్ టెస్టులు పెట్టి నిర్ధారించాల్సి ఉంది. పెరుగుతున్న వాహనాలు, స్పీడ్ లిమిట్, ట్రాఫిక్ నిబంధనలు తదితర అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవేమీ రాష్ట్రంలో ఎక్కడా జరగడంలేదు. టీఎస్ ఆర్టీసీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నామ మాత్రంగా నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ కొంత ఫలితాల్ని ఇస్తున్నాయి. ఆర్టీసీ డ్రైవర్లలో ఫిట్‌నెస్ ఉన్నప్పటికీ, మిగతా ప్రైవేటు, ఇతర వాహన దారులు, డ్రైవర్లకు భద్రతా పరమైన అంశాలపై ఎలాంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం లేదు. ఆర్‌టీఏ ఆఫీసుల్లో సామర్థ్యం పరీక్ష చేయకుండానే కొందరికి డ్రైవింగ్ లైసెన్స్ ఇస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీన్నివల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తుంది. పెరుగుతున్న వాహనాల వినియోగం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్యలూ తలెత్తుతున్నాయి. ఏమరుపాటుగా డ్రైవింగ్ సరిగా రాని పరిస్థితుల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నట్లు స్పష్టమౌతుంది. జాతీయ రహదారులపై అతివేగాన్ని నిరోధించేందుకు



స్పీడ్‌గన్, ఫైన్లు లేకపోవడం కూడా మితిమీరిన వేగాన్ని నిరోధించని పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణవ్యాప్తంగా లక్షా పదివేలకు పైగా కిలోమీటర్ల మేర జాతీయ రహదారులున్నాయి. హైదరాబాద్ చుట్టూ 158 కిలో మీటర్ల మేర ఔటర్ రింగ్ రోడ్ ఉంది. నేషనల్ హైవేల పైనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు క్రైమ్ రిపోర్ట్ చెబుతుంది. జాతీయ, రాష్ట్ర రహదారులపై మొత్తం గత సంవత్సరంలో 2,312 రోడ్డు ప్రమాదాలు జరిగినట్లు పోలీసుశాఖ లెక్కలు చెబుతున్నాయి. 2022 కంటే 2023లో 14.5 శాతం రోడ్డు ప్రమాదాలు పెరిగాయట, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్యం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు పోలీసు అధికారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకున్న దాఖలాలు కనబడడం లేదు. నేషనల్ హైవే పై వాహనాలకు పన్నులు వసూలు చేస్తున్న ఏజెన్సీ నిబంధనల మేరకు వాహన దారులకు సేవలు అందించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయి. ఇందులో ప్రధానంగా అంబులెన్స్ సౌకర్యం, ఫస్ట్‌ఎయిడ్ బాక్స్‌లు కనబడటం లేదు. టాక్స్ వసూలుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాల కల్పనలో ఏజెన్సీ చూపించడం లేదనే విమర్శలున్నాయి. రోడ్డు ప్రమాదాలు, నివారణ చర్యలు సంబంధిత అధికారులు ఏజెన్సీలతో సమీక్షలు కూడా జరగడం లేదు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ఆదర్శంగా ఉండాల్సిన ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు, వీఐపీలు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. దీంతో అనేక సార్లు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి ప్రధాన కారణం సీటు బెల్ట్ పెట్టుకోకపోవడమే ప్రధాన కారణమని తేలింది. ఎమ్మెల్యే, ఎంపి మంత్రులు ఎవరైనా సరే నిబంధనలు అందరూ పాటించాల్సి ఉంది. వీఐపీలు నిబంధనలు పాటిస్తూ ప్రజలు పాటించేలా సందేశాన్ని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రమాదాల నివారణలో ప్రభుత్వ యంత్రాంగం, వాహనదారులు, ఏజెన్సీలు ఇలా అన్ని వర్గాలూ సమన్వయంతో చిత్తశుద్ధిగా బాధ్యతాయుతంగా కృషి చేస్తే ఫలితాలు ఉండే ఛాన్స్ ఉంది. ఆ దిశగా కృషి జరగాల్సిన అవసరం ఉంది. ●

# డబ్ల్యు.టి.ఓ నుండి భారత్ వైదొలగాలి!

**జె.జె.సి.పి.బాబూరావు**

నేడు ఐరోపాలో అనేక దేశాల రైతులు విభిన్న రూపాలలో ప్రతిఘటనా పోరాటాలు నిర్వహిస్తున్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి.ఓ) ధనిక దేశాలకు కొమ్ముకాస్తూ కార్పొరేట్ల వాణిజ్యప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న తరుణంలో ముఖ్యంగా భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పంటలకు కనీస మద్దతు ధరకు (ఎం.ఎస్.పి) చట్టబద్ధత కల్పించడంతోపాటు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రైతాంగం ప్రాణాలు పణంగా పెట్టి ఉద్యమిస్తూనే ఉంది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు రైతుల ప్రయోజనాలను హరించే విధంగా ఉండడం గమనార్హం. వ్యవసాయ సబ్సిడీలకు సంబంధించి 2008లో ఏర్పడిన ప్రతిష్ఠంభన నేటికీ కొనసాగుతుండడం గమనార్హం. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోకపోవడంతో ముఖ్యంగామరోసారి గత రెండువారాలుగా పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని రైతులు నిరవధిక ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. పంట ధరల గ్యారెంటీలపై పరిమితులు విధించడం తద్వారా రైతుల సంక్షేమం, పురోగతికి అడ్డుగా ఉన్న 'ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) ఒప్పందాల నుంచి భారతదేశం వైదొలగాలి. క్విట్ డబ్ల్యుటిఒ అని రైతులు ప్రధానంగా పోరాటాలు నిర్వహిస్తూనే ఉన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థ 13వ మంత్రిత్వస్థాయి సమావేశాలు అబుదాబి (యు.ఎ.ఇ)లో కొనసాగాయి. ఈ సమావేశాలు ప్రారంభమైన ఫిబ్రవరి 26వ తేదీని క్విట్ డబ్ల్యుటిఒ దేగాను సంయుక్త కిసాన్ మోర్చా ప్రకటించడం గమనార్హం. ఈ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపు మేరకు రైతులు ఆరోజు దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై ట్రాక్టర్ పరేడ్లు నిర్వహించి డబ్ల్యుటిఒ దిష్టి బొమ్మలను దహనం చేశారు. ముఖ్యంగా పంజాబ్ సరిహద్దుల్లోని గ్రామాలలో, శంభు, ఖనౌరి వద్ద రైతులు తమ ట్రాక్టర్ ర్యాలీలను నిర్వహించారు. డబ్ల్యుటిఒ దిష్టి బొమ్మతోపాటు కేంద్ర, హర్యానా ప్రభుత్వాల దిష్టిబొమ్మలకు శవయాత్రని నిర్వహించి ప్రధాన రోడ్ల కూడళ్లలో దహనం చేసి క్విట్ డబ్ల్యుటిఒ డిమాండ్‌తో పెద్దఎత్తున నిరసనలు చేయడం చారిత్రక పోరాటంగా నిలిచింది. ప్రభుత్వం ఒకపక్క వ్యవసాయరంగంలో బడా కంపెనీలను ప్రోత్సహిస్తూనే మరో




పక్క రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ ధనిక దోపిడీ దారుల లాభార్జన కోసం కపట నాటకాలు ఆడదాన్ని రైతాంగం ఏమాత్రం క్షమించదు. వ్యవసాయరంగాన్ని బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెడుతూ దేశంలోని బడా కార్పొరేట్లకు అప్పగించే దిశగా కేంద్ర ప్రభుత్వం కుటీల పన్నాగాలకు పాల్పడడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం అర్థరహితం. దేశంలో వ్యవసాయ రంగానికి, ప్రజాపంపిణీ వ్యవస్థకు సబ్సిడీలు తగ్గించడం, విదేశీ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతుల సుంకాలను తగ్గించడం మొదలైన విషమ షరతులు వ్యవసాయ రంగాన్ని తిరోగమన దిశలో పయనింపచేస్తాయి అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. భారతదేశ ప్రజల అవసరాలకు తగిన వ్యవసాయ ఉత్పత్తులు పండించకుండా పశ్చిమ దేశాలు అడ్డుకుంటున్నాయనే విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. సంపన్న దేశాలు 'అభివృద్ధి చెందుతున్న దేశాలకు వ్యవసాయ సబ్సిడీలు తగ్గించాలి అని గగ్గోలు పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. నిజానికి వ్యవసాయరంగంలో సబ్సిడీలు తగ్గించడం మూలంగా ఆయా శ్రామిక ప్రజల జీవితాలు మరింత దుర్భర స్థితులలోకి నెట్టివేయబడటం విచారకరం. కేంద్ర బడ్జెట్‌లోను ప్రజాపంపిణీ వ్యవస్థకు సగం కేటాయింపులు తగ్గించడం మూలంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలోకి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. అబుదాబిలో జరుగుతున్న డబ్ల్యుటిఒ సదస్సులో భారత ప్రభుత్వం సంపన్న దేశాల షరతులను అంగీకరించకపోవడమే మంచిది. కాని భారత ప్రభుత్వం సంపన్నదేశాల ఒత్తిళ్లకు తలొగ్గి వారి షరతులను శిరసావహించేందుకు సిద్ధపడడం విచారకరం. ప్రపంచ వాణిజ్య సంస్థ సమావేశంలో సంపన్నదేశాలు తెచ్చే ఒత్తిళ్లకు భారతదేశం తలొగ్గకుండా డబ్ల్యుటిఒ ఒప్పందాల నుండి వ్యవసాయరంగాన్ని బయటకు తీసుకువచ్చే విధంగావ్యవహరించాల్సిన అవసరం ఉంది. దేశంలోని సంపన్న దేశాల అధినేతలు, కార్పొరేట్ శక్తులు కలిసి అంతిమంగా భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల వ్యవసాయ రంగాలను సర్వనాశనం చేయనుండడాన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన అవసరం ఉంది. అలా ప్రతిఘటించని పక్షంలో వాణిజ్య సంస్థతో భారతదేశం చేసుకోనున్న ఒప్పందాలవల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడడం ఖాయం అని చెప్పవచ్చు. అందువల్ల ఆయా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐక్యంగా వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేసే డబ్ల్యుటిఒ విషమ షరతులను ఐక్యంగా తిప్పికొట్టాలి. అంతిమంగా రైతాంగాన్ని దెబ్బతీసే ప్రపంచ వాణిజ్య సంస్థ నుండి భారతదేశం వైదొలగి వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# ప్రజావాక్కు



## అధికార వ్యామోహం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవాలనే దృఢసంకల్పంతో పోరాటాలుచేశారు. చివరికి తాను అనుకున్నది సాధించారు. గాంధీలానే ఎంతో మంది సంఘసంస్కర్తలు, సమాజసేవకులు, సేవాగుణం గలవారు జాతి శ్రేయస్సు కోసం, పదిమందికి మంచి జరగాలనే సంకల్పంతో పనిచేసి విజయం సాధించారు. నిస్వార్థంగా పనిచేసినందువల్లనే వారు గతించి దశాబ్దాలు గడుస్తున్నా ప్రజలు వారిని గుర్తుపెట్టుకొని ఇప్పటికీ స్మరిస్తున్నారు. అయితే ఈ మధ్య కొందరు రాజకీయ నాయకులుఒక వ్యక్తికోసం అధికారంకోసం పనిచేస్తూ సంకల్పం అనేపదాన్ని ఉపయోగిస్తున్నారు. ఇదిచాలా తప్పు. సంకల్పంఅనే పదంపవిత్రమైనది. దానికిభంగం కలిగించరాదు.

-మిథునం, హైదరాబాద్

## జాగ్రత్తలు తీసుకోవాలి

కాసేపు విసిగించకుండా ఉంటారని కొంతమంది పిల్లల చేతికి ఫోన్‌ఇస్తున్నారు. సాంకేతికత అబ్బుతుందని, చదువు, పరిజ్ఞానంపెంచుకుంటారని పిల్లలు ఎంతసేపు ఫోన్ చూస్తున్నా మరి కొంతమంది ఏంపట్టించుకోకుండా ఊరుకుంటున్నారు. అతి ఏదైనా ప్రమాదమే అని ఎన్నో అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లల చేతికి ఫోన్ ఇస్తే వాళ్ల భవిష్యత్తు దెబ్బతింటుంది. చెడుప్రభావం కలిగిస్తుంది. కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాల్లో లోపాలు వస్తాయి. చుట్టూ ఉన్న వాళ్లతో గడపటానికి ఇష్టపడకుండా తయారవుతారు. ఆ సాంకేతికత ఒత్తిడి వల్ల ఊబకాయం, నిద్రలేమి లాంటి ఎన్నో తీవ్ర ప్రభావాలు కలుగుతాయి. సాంకేతికత నేర్చుకోవటం మంచిదే అయినా దానికి బానిస మాత్రం కాకూడదు. పిల్లలు ఏం చూస్తున్నారో గమనించాలి. అవసరమైన మేరకే వాడేలా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలి.

- మా.శ్రీ.రాజు, పాల్వంచ

## పర్యాటకాన్ని అభివృద్ధి చేయండి

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం ఎంతో మంది నవాబులు, రాజులుపరిపాలించిన చారిత్రక నేపథ్యం కలిగిననగరం మన భాగ్యనగరం. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, గోల్కొండ కోట, పబ్లిక్ గార్డెన్, మక్కామసీద్, టూమ్స్, ట్యాంక్‌బండ్ ఇలా ఎన్నో పర్యాటక స్థలాలున్నాయి. కొన్ని పేరుమోసిన దేవాలయాలు ఉన్నాయి. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలి.

-ఎస్.రవిశంకర్, హైదరాబాద్

## గతమెంతో ఘనం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నోవిజయాలు సాధించాయి. ప్రజలకు ఎనలేని సేవలు అందించాయి. విజయాలతోపాటు ఈ పార్టీలు లెక్కలేనన్ని పరాజయాలను మూటగట్టుకున్నాయి. కొన్ని సంవత్సరాల పాటు అధికారానికి దూరమై అజ్ఞాతవాసం గడిపాయి. అయితే దశాబ్దకాలం తరువాత తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చింది. అదృష్టం ఉంటే కేంద్రంలోను అధికారంలోకి వస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ కూడా పుంజుకున్నట్టు అనిపిస్తోంది. 2024 శాసనసభ ఎన్నికలలో ఆ పార్టీ గెలిచి అధికార పీఠాన్ని అధిష్టించే సూచనలు కనిపిస్తున్నాయి. మరి ఈ పార్టీలకు కాలంకలిసివస్తుందా? పూర్వవైభవం సాధిస్తుందా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెబుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సామాన్యులకు అందని రైల్వే సేవలు

వేల కోట్ల రూపాయలతో వందల రైల్వేస్టేషన్లు ఆధునీకరించి ప్రయాణీకులకు అద్వితీయ సేవలందించేందుకు పూనుకున్నట్లు రైల్వేశాఖ తెలియచేస్తుంది. ఇప్పటికే పలుస్టేషన్లు మూసివేశారు. మధ్యతరగతి ప్రయాణికులు పయనించే పలు ప్యాసింజర్ రైళ్లురద్దు చేశారు. ఎక్స్‌ప్రెస్ సూపర్ ఫాస్ట్ రైళ్లలో జనరల్ బోగీలు కేవలం రెండు, లేదా మూడు మాత్రమే ఉండటంతో సుదూర ప్రాంతాలకు నిలబడి, వ్రేలాడుతూ ఉన్నారు. గంటల కొద్దీ ప్రయాణించే దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది. ఇలా అన్ని రకాలుగా ప్రయాణికులను దూరం చేస్తూ రైల్వేస్టేషన్లు ఆధునీకరించడం ఎవరికొరకు? సామాన్యులకు ఆమడదూరంలో ఉన్నాయనేదది వాస్తవం. పాసింజర్ రైళ్ల జనరల్ బోగీలు పెంపు, వృద్ధులకు రాయితీ పునరుద్ధరణ తదితర సేవలు పెంచితే ప్రయాణీకులు ఆకర్షితులవుతారు.

–యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

## రైతుల డిమాండ్లు తీర్చాలి

ఢిల్లీలో రైతులు చేస్తున్నది న్యాయమైన పోరాటం. వాళ్లేమి గొంతెమ్మ కోరికలు కోరడం లేదు. ప్రభుత్వం ప్రతిపాదించిన 23 పంటలకు పెట్టుబడి కూలీల ఖర్చులు, కుటుంబ సభ్యుల కష్టం కూడా కలిపి దానికి యాభై శాతం పెంచి ఇవ్వాలి అంతే కాని రైతులను కాల్చి చంపడం ఏమిటి? దానితోపాటు రైతులు, వ్యాపారులకు మధ్య దళారీ వ్యవస్థ లేకుండా చూడాలి. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 33 మంది సిట్టింగ్‌లను పక్కనపెట్టిన బిజెపి

## విద్వేష వ్యాఖ్యలుచేసిన వారికి టిక్కెట్లు నో!

### ప్రగ్యాఠాకూర్, రమేష్‌బిదురి,పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మలు ఔట్



**న్యూఢిల్లీ, మార్చి 3:** కేంద్రంలో మరోసారి అధికారమే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతోంది. సుదీర్ఘ తర్జనబర్జనల అనంతరం 195 మందితో తొలిజాబితాను ప్రకటించిన బిజెపి వాటిలో ప్రధాని మోడీ మంత్రివర్గంలోని 34 మందికి మరోసారి ఛాన్స్ ఇచ్చింది. అయితే మొదటి జాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు టికెట్లు నిరాకరించింది. వారిలో మాజీమంత్రి హర్ష వర్ధన్‌తో పాటు ఎప్పుడూ వివాదాల్లో ఉండే సాధ్వి ప్రగ్యాఠాకూర్, ప్రస్తుత మంత్రులు మీనాక్షి లేఖి, జాన్ బర్లాకూడా ఉన్నారు. ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాల్లో నలుగురు సిట్టింగ్‌లకు ఛాన్స్ ఇవ్వలేదు. అదేవిధంగా అస్సాంలో 11 సీట్లకు అభ్యర్థులనుప్రకటించగా ఐదుగురు కొత్తవారున్నారు. ఇక ఛత్తీస్‌ఘడ్‌లో నలుగురు, గుజరాత్‌లో ఐదుగురు, జార్ఖండ్‌లో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఏడుగురు చొప్పున టికెట్లు రానివారున్నారు. అంతేకాకుండా విద్వేషపూరిత ప్రసంగాలు చేసినవారిలో పర్వేష్ సాహిబ్‌సింగ్ వర్మ, రమేష్ బిధూరివంటి వారికికూడా టికెట్లు రాలేదు. ప్రగ్యాఠాకూర్ స్థానాన్ని అలోక్‌శర్మతో భర్తీచేసింది. గడచిన ఐదేళ్లుగా ప్రగ్యాఠాకూర్ అనేక వివాదాలతోనే నడిచింది. జైలుకు వెళ్లిన ఆమె ఆరోగ్యకారణాలపై బెయిల్‌మీద ఉన్నారు. కబడ్డా ఆడటం, గర్బానైట్స్‌లో పాల్గొనడం వంటి వివాదాలు ఉన్నాయి.

మహాత్మాగాంధీపై కాల్పులు జరిపిన నాథూరామ్ గాడ్సే కూడా దేశభక్తుడేనని చేసిన వ్యాఖ్యలు వివాదం అయ్యాయి. 2008 ముంబయి దాడుల్లో చనిపోయిన ముంబయి ఎటిఎస్‌ఛీఫ్ హేమంత్‌కర్కరేపైనా వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. నాశాపాలవల్లనే ఆతడు చనిపోయాడని ప్రక టించి వివాదాలు కొనితెచ్చుకుంది. అంతేకాకుండా తన నియోజకవర్గంలో ఆమె చురుకుగా పనిచేయడంలేదన్న పార్టీ నివేదికలున్నాయి. ఇక పశ్చిమఢిల్లీ ఎంపి పర్వేష్‌సాహిబ్ సింగ్‌వర్మ రెండుసార్లు ఎంపి మాజీ సిఎం సాహింగ్ సింగ్ వర్మ కుమారుడు. ఇటీవల ఆతడు చేసిన వ్యాఖ్యలపై పార్టీకి చేటుతెచ్చేవిధంగా మారాయి. అందువల్ల ఈసారి ఆతడిని పక్కనపెట్టారు. షహీన్‌బాగ్ నిరసనల్లో వర్మ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అలాగే దక్షిణ ఢిల్లీఎంపి రమేష్‌బిదూరి కూడా వివాదాస్పదంగా మారారు. అమ్రోహా ఎంపి డ్యానిష్ ఆలీపై ఆయన విద్వేష పూరిత వ్యాఖ్యలుచేసారని పార్టీ గుర్తించి పక్కన పెట్టింది. అలాగే మరో ప్రముఖ నాయకులు మీనాక్షి లేఖి, హర్షవర్ధన్‌లకు కూడా టికెట్లు ఇవ్వలేదు. ఢిల్లీ స్థానాల్లో సుష్మాస్వరాజ్ కుమార్తె న్యాయవాది బాన్సురి కూడా ఈసారి న్యూఢిల్లీ స్థానంనుంచి పోటీచేస్తోంది. గెలుపుగుర్రాలే ప్రధానంగా ఎంపికచేసినట్లు పార్టీ చెపుతోంది. ఇపుడున్న సిట్టింగ్ ఎంపిల్లో చాలామంది తమతమ నియోజక వర్గాల్లో పూర్తి వ్యతిరేకత ఎదుర్కొంటున్నందువల్లనే వీరిని పక్కనపెట్టినట్లు బిజెపి హైకమాండ్ చెపుతోంది. బిజెపి ప్రకటించిన తొలిజాబితాలో 33 మంది సిట్టింగ్‌లకు నిరాశే ఎదురయింది. కేవలం మధ్యప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్, విమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియాలను మాత్రమే ఎంపికచేసింది.



## సంపన్నులకు అనుకూలంగా రైల్వే విధానాలు

### -కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి 3:** ధనవంతులను దృష్టిలో ఉంచుకొనే భారతీయ రైల్వేలో విధానాలను కేంద్ర సర్కారు రూపొందిస్తున్నదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. వివిధ ఛార్జీల పేరిట టిక్కెట్టు ధరలను పెంచడమే కాకుండా, ఎసి బోగీలను గణనీయంగా పెంచుతూ సాధారణ ప్రయాణికులకు రైల్వేలను దూరం చేస్తున్నారని దుయ్యబట్టారు. భారతీయ రైల్వే విధానాలను వ్యతిరేకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్‌గాంధీ మండిపడ్డారు. 'డైనమిక్ చార్జీల పేరిట దోచుకోవడం, పెరుగుతోన్న క్యాన్సలేషన్ రుసుం, ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరల పెంపు, ఇతర పేర్లతో టికెట్లపై యేటా 10 శాతం పెంచుతున్నారు. పేదలు అడుగుపెట్టలేని ఉన్నత వర్గం రైలును చూపించి ప్రజలను మభ్యపెడుతున్నారు. వయోవృద్ధులకు ఇచ్చే మినహాయింపులను వెనక్కి తీసుకోవడం ద్వారా గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం రూ. 3,700 కోట్ల ఆదాయం పొందింది. కార్మికులు, రైతులే కాకుండా విద్యార్థులు ప్రయాణించే జనరల్ బోగీలను తగ్గిస్తూ ఎసి కోచ్‌లను గణనీయంగా పెంచుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రయాణికులకు రైల్వేల్లో ప్రాధాన్యత లేకుండా పోయింది' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు.

ఇటువంటి దోపిడీలను దాచేందుకే రైల్వేకు ప్రత్యేక బడ్జెట్ ముగింపు పలికారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేవలం సంపన్నులను దృష్టిలో పెట్టుకునే రైల్వే విధానాలను రూపొందిస్తున్నారని అన్నారు. ఇలా చేయడం రైల్వేపై ఆధారపడే కోట్ల మంది ప్రజలను మోసగించడమేనని ఆయన దుయ్యబట్టారు.


## నమోయాప్‌తో బిజెపికి ప్రధానిమోడీ రెండువేలు విరాళం



**న్యూఢిల్లీ, మార్చి 3:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతీయ జనతాపార్టీకి రెండువేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. నమో యాప్‌ద్వారా ఈ విరాళాన్ని ప్రధాని బిజెపికి పార్టీ నిధిగా అందచేసారు. నమో యాప్‌ద్వారా డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈపేమెంట్‌కు సంబంధించిన స్లిప్‌ను జతచేసి షేర్‌చేసారు. బిజెపికి దోహదపడటం వికసిత్ భారత్ నిర్మాణంకోసం మన ప్రయత్నాలను బలోపేతంచేయడం సంతోషంగా ఉందని నమో యాప్‌ద్వారా ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావాలని ప్రధానిమోడీ తన సోషల్‌మీడియా హ్యాండిల్ ఎక్స్‌లో ట్వీట్ చేసారు. ఈనెల ఒకటవ తేదీనుంచి బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఈ విరాళ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన కూడా రూ.1000 విరాళాన్ని పార్టీకి అందించారు. ఎన్నికల సంఘం ప్రకటించిన వివరాలప్రకారం 2022-23లో బిజెపికి 719 కోట్లు సేకరించినట్లు తెలిపింది. అలాగే 2021-22తో పోలిస్తే 17శాతం అధికంగా వచ్చాయి. అలాగే కాంగ్రెస్ పార్టీ 2022-23లో ఏడాదికి 79 కోట్లు, 2021-22లో 95.4కోట్లు విరాళాలు సేకరించినట్లు వెల్లడించింది.

## అధ్యక్ష రేసులో దూసుకుపోతున్న ట్రంప్

**వాషింగ్టన్, మార్చి 3:** రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దూసుకుపోతున్నారు. తాజాగా జరిగిన మిస్సోరి, మిచిగన్, ఐదహో ప్రైమరీ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. దీనితో అధ్యక్ష అభ్యర్థిత్వంకోసం జరిగిన అన్ని రాష్ట్రాల ఎన్నికల్లో ట్రంప్ ముందంజలో ఉన్నారు. ట్రంప్ అభ్యర్థిత్వం దాదాపుగా ఖరారయినట్లే. మంగళవారం జరిగే సూపర్‌ట్యూస్‌డేలో డెమొక్రటిక్, రిపబ్లికన్ మద్దతుదారులు అధ్యక్షఅభ్యర్థిని ఎన్నుకోనున్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలతరపున పోటీచేసే అభ్యర్థిని ఎన్నుకునేందుకు నిర్వహించే ఓటింగ్ ప్రక్రియ. ఈరోజు అన్ని రాష్ట్రాల్లోని పార్టీలప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొంటారు. రిపబ్లికన్ పార్టీకి మొత్తం 2429 మందిప్రతినిధులు ఉండగా అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి 1215 మంది మద్దతు అవసరం ఇక డెమొక్రటిక్ పార్టీకి 3979 మంది ఉన్నారు. వీరిలో 1439 మంది మద్దతును అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడే వ్యక్తికి లభించాలి. ఇప్పటివరకూ జరిగిన ప్రాథమిక ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా ట్రంప్‌నకు 244 మందిప్రతినిధుల మద్దతు లభించగా మరో పోటీదారు నిక్కీ హేలికి కేవలం 24 మంది మాత్రమే మద్దతు తెలిపారు. మంగళవారం జరిగే ఓటింగ్‌లో ట్రంప్‌నకు 874 ఓట్లు అవసరం, మరోవైపు డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా బైడెన్ దక్షిణ కొరోలినాలో 95శాతం, మిచిగాన్‌లో 80శాతంఓట్లు గెలుపొందినట్లు స్థానికంగా వెల్లడయింది. మంగళవారం మరో 15 రాష్ట్రాల్లో ఎన్నికలు ఇదేవిధంగా జరుగుతాయి. వీటిలో మెజార్టీ స్థానాలు గెలిచినట్లయితే వచ్చే జులైలో ఆయనను రిపబ్లికన్‌పార్టీ అధ్యక్ష అభ్యర్థిగా అధికారికంగా ప్రకటిస్తారు. దీనితో ఈఏడాది నవంబరులో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ప్రెసిడెంట్‌జోబైడెన్‌లమధ్య తీవ్రస్థాయిలో పోటీ ఉంటుందని తెలుస్తోంది.



## డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపే!

### కోల్‌కతా హైకోర్టు వెల్లడి



**కోల్‌కత్తా, మార్చి 3:** పరిచయం లేని మహిళలను డార్లింగ్ అని పిలవడం కూడా లైంగిక వేధింపేనని కలకత్తా హైకోర్టు వెల్లడించింది. డార్లింగ్ అనేపదం లైంగిక అర్థాన్ని కలిగి ఉందని, పరిచయం లేని మహిళను అలా పిలవడంకూడా వేధింపుల కిందకే వస్తుందని తెలిపింది. జనక్‌రామ్ అనే వ్యక్తి దాఖలుచేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణజరిపిన కలకత్తా హైకోర్టు ఈ వ్యాఖ్యలుచేసింది. సెక్షన్354ఎ(1)(4)ప్రకారం డార్లింగ్‌అని పిలవడం అభ్యంతరకరమని జస్టిస్ జైసేన్‌గుప్తా నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. అసలు సంగతిలోకి వస్తే 2015 అక్టోబరు 21న అండమాన్‌లోని మాయాబందర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలో పోలీసు సిబ్బంది తనిఖీలుచేపట్టారు. ఈ సందర్భంగా జనక్‌రామ్ అనేవ్యక్తి ఒక లేడీ కానిస్టేబుల్‌ను ఉద్దేశించి డార్లింగ్ అని పిలిచాడు. డార్లింగ్ చలానాలు ఇవ్వడానికి వచ్చావా అంటూ వ్యాఖ్యలుచేసాడు. దీనిపై మండిపడిన లేడీకానిస్టేబుల్ ఆతడిపై కేసు పెట్టింది. ఈకేసును విచారించిన కోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. నైట్ డ్యూటీలో ఉన్న లేడీ కానిస్టేబుల్‌ను పట్టుకుని తాగిన మత్తులో ఇలాంటి వ్యాఖ్యలుచేయడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. అనంతరం జనక్‌రామ్‌కు మూడునెలలు జైలుశిక్ష విధిస్తున్నట్లు ప్రకటించింది. కోర్టు విధించిన జైలు శిక్షను సవాల్‌చేస్తూ జనక్‌రామ్ పైకోర్టును ఆశ్రయించాడు. 2023 ఏప్రిల్‌లో జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ 2023 నవంబరులో అదనపు జిల్లాజడ్జికూడా జనక్‌రామ్‌ను దోషిగా తేల్చారు. దీనితో జనక్‌రామ్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించగా జనక్‌రామ్‌పై దిగువకోర్టులు ఇచ్చిన తీర్పుతో కలకత్తా హైకోర్టు ఏకీభవించింది. అయితే మూడునెలల జైలుశిక్షను నెలకు తగ్గిస్తూ తీర్పు చెప్పింది. అయితే హైకోర్టు తీర్పుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. హెచ్చరించి వదిలేస్తే సరిపోయేదని కొందరు పోస్టులు పెట్టారు. విధుల్లో ఉన్న లేడీ కానిస్టేబుల్‌ను అలా అమర్యాదగా పిలవడం తప్పేనని కానీ వార్నింగ్‌ఇస్తే సరిపోయేదని అంటున్నారు. అయితే జనక్‌రామ్ ఆపరిస్థితుల్లో ఆపదాన్ని వాడటం తప్పని, నైట్‌డ్యూటీలో ఉన్న లేడీకానిస్టేబుల్‌ను తాగిన మత్తులో డార్లింగ్ అని పిలవడం లైంగిక వేధింపేనని చెపుతున్నారు.

## న్యూఢిల్లీలో అక్రమ ఫామ్‌హౌస్ కూల్చివేత

### దీని విలువ రూ. 400 కోట్లు!

**న్యూఢిల్లీ, మార్చి 3:** ఉత్తరప్రదేశ్ లిక్కర్ కింగ్‌కు చెందిన వందల కోట్ల రూపాయల విలువైన అక్రమ ఫామ్‌హౌస్‌ను అధికారులు కూల్చేశారు. ఈ ఘటన ఢిల్లీ పరిధిలో చోటుచేసుకుంది. స్థానిక ఛత్రపూర్ ప్రాంతంలోని లిక్కర్ వ్యాపారి పాంటీ చద్దా కుటుంబానికి చెందిన ఓ ఫామ్ హౌస్ ఉంది. దీని విలువ రూ. 400 కోట్లుపైమాటే. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ సిబ్బంది శుక్రవారం, శనివారం సామాగ్రితో తరలివచ్చి దీనిని పూర్తిగా నేలమట్టం చేశారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించినట్లు చెప్పారు. ప్రస్తుతం ఇది చద్దా కుమారుడు మన్‌ప్రీత్ అలియాస్ మాంటీ కబ్జాలో ఉంది. పాంటీ, అతడి చిన్న తమ్ముడు హర్దీప్ మధ్య ఇదే ఫామ్‌హౌస్‌లో గొడవ జరిగింది. ఆ సమయంలో హర్దీప్ తుపాకీతో కాల్చి అతడిని చంపాడు. తర్వాత చద్దా అంగరక్షకుడు హర్దీప్‌ను కాల్చేశాడు.

'ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాల కూల్చివేత కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రముఖ లిక్కర్ వ్యాపారి పాంటీ చద్దా అలియాస్ గురుదీప్ సింగ్ నిర్మించిన ఫామ్‌హౌస్‌ను కూల్చివేశాం.

ఇది దాదాపు ఛత్రపూర్‌లో 10 ఎకరాలకుపైగా భూమిలో విస్తరించి ఉంది. దీని విలువ రూ. 400 కోట్లు' అని డిడిఎ అధికారులు వెల్లడించారు. శుక్రవారంనాడు ఐదు ఎకరాలను స్వాధీనం చేసుకోగా.. శనివారం ప్రధాన భవనాన్ని కూల్చివేసి మిగిలిన భూమిని ఆధీనంలోకి తీసుకొన్నట్లు తెలిపారు దీనిలో గార్డెన్, ఔట్‌హౌస్, ప్రధాన భవనం ఉన్నాయి. మరోవైపు ఈ చర్యలపై చద్దాకు చెందిన వేవ్ గ్రూప్ స్పందించలేదు. ఈ సంస్థ ఉత్తరప్రదేశ్‌లో లిక్కర్, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో ఉంది.

## కాశీ తర్వాత గోరఖ్‌పూర్ స్థానమే కీలకం

### బిజెపి ఎంపి రవికిషన్



**గోరఖ్‌పూర్, మార్చి 3:** సినీనటుడు, బిజెపి ఎంపి రవికిషన్ ప్రధాని నరేంద్రమోడీకి కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో గోరఖ్‌పూర్ నుంచి పోటీ చేయడానికి తనకు పార్టీ మరోసారి అవకాశమిచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ 'నేను అగ్ర నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పాలనుకుంటున్నాను. కాశీ తర్వాత అత్యంత కీలకమైన స్థానం గోరఖ్‌పూర్ నుంచి నాకు రెండోసారి పోటీ చేయడానికి అవకాశమిచ్చింది. ఈ నమ్మకాన్ని నేను నిలబెట్టు కుంటాను. బిజెపి 400 సీట్లు గెలుస్తుంది. గోరఖ్‌పూర్ సీటు చరిత్ర సృష్టిస్తుంది.' అని తెలిపారు.

కాగా, బిజెపి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే 195 అభ్యర్థులతో మొదటి జాబితాను శనివారం విడుదల చేసింది. వారణాసి నుంచి ప్రధాని మోడీ పోటీ చేయనుండగా, గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి అమిత్‌షా బరిలోకి దిగనున్నారు. ప్రముఖ భోజ్‌పురి నటుడు రవి కిషన్, యోగి ఆదిత్యనాథ్ కంచుకోట గోరఖ్‌పూర్ నుంచి రెండోసారి పోటీ చేయనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన 3 లక్షల ఓట్ల ఆధిక్యంతో ఎస్పీ అభ్యర్థి రాంభూల్ నిషాద్‌పై గెలుపొందారు.

బిజెపి తొలి జాబితాలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఈశాన్య ఢిల్లీ నుంచి లోక్‌సభ సభ్యుడు మనోజ్‌తివారీని పోటీలో నిలబెట్టింది. కేంద్రమంత్రి మీనాక్షిలేఖి స్థానంలో దివంగత బిజెపి నాయకురాలు సుష్మాస్వరాజ్ కుమార్తె బసురి స్వరాజ్‌ను న్యూఢిల్లీ అభ్యర్థిగా ప్రకటించారు. మధ్యప్రదేశ్ మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ విదిశ నుంచి పోటీ చేయనున్నారు. సర్బానంద సోనోవాల్ డిబ్రూగడ్ నుంచి పోటీ చేయనుండగా, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కోటా నుంచి బరిలోకి దిగనున్నారు. రాజస్థాన్‌లోని అల్వార్ నుంచి భూపేందర్ యాదవ్, పోర్‌బందర్ నుంచి మన్‌సుఖ్ మాండవీయ, రాజ్‌కోట్ (గుజరాత్) నుంచి పురుషోత్తమ్ రూపాలా, తిరువనంతపురం నుంచి రాజీవ్ చంద్రశేఖర్‌లను పోటీకి దింపింది. జోధ్‌పూర్‌లో గజేంద్ర షెకావత్, అమేథీలో స్మృతిఇరానీ, ఆగ్రాలో ఎస్పీ సింగ్ బఘేల్, ముజఫర్‌నగర్‌లో సంజీవ్‌బల్యాన్, ఖేరీలో అజయ్‌మిశ్రా తేని, బికనేర్‌లో అర్జున్‌రామ్‌మేఘ్వాల్, ఫతేహ్‌పూర్‌లో సాధ్వి నిరంజన్ జ్యోతి, సిట్టింగ్ స్థానాల నుంచి కేంద్రమంత్రులుగా బరిలోకి దిగుతున్నారు.

**ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ**

జయంత్ చౌదరికి చెందిన రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్‌ఎల్‌ఎస్) శనివారం ఎన్డీఎ కూటమిలో అధికారికంగా చేరింది. ఆయన ఢిల్లీలో కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో సమావేశమయ్యారు. అనంతరం ఎక్స్ ఖాతాలో ఎన్డీఎలో చేరినట్టుగా ప్రకటించారు. ఆర్‌ఎల్‌ఎస్ పార్టీ ఇండియా కూటమిలో భాగం. చౌదరి బిజెపితో పొత్తు పెట్టుకోవడంతో ప్రతిపక్ష ఇండియా కూటమి ఐక్యతకు మరో ఎదురుదెబ్బ తగిలింది.



## రాజకీయాలనుంచి తప్పకుంటున్నా..

### కేంద్ర మాజీ మంత్రి హర్షవర్ధన్

**న్యూఢిల్లీ, మార్చి 3:** కేంద్రమాజీ మంత్రి, సీనియర్ బిజెపి నాయకుడు హర్షవర్ధన్ తానుక్రియాశీలక రాజకీయాలనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. బిజెపి తొలిజాబితాలోనే ఆయనకు టికెట్ నిరాకరించింది. ఆయన నియోజకవర్గం ఢిల్లీలోని చాందినిచౌక్‌నుంచి గతంలో పోటీచేసి కేంద్ర మంత్రిగా కొనసాగారు. తొలిజాబితాలోనే తనకు టికెట్‌భంగంకలిగించిందని హైకమాండ్‌పై ఆయన గుర్రుగా ఉన్నారు. 30 ఏళ్లపాటు ఎన్నికల రంగంలోను, ప్రత్యక్ష రాజకీయాల్లో చురుకుగా పనిచేసిన తాను ఇకపై రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఒక వైద్యవిద్యార్థిగా రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తర్వాత ప్రముఖ రాజకీయ వేత్తగా ఎదిగారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగాను, రెండుపర్యాయాలు ఎంపిగాను ఇదే నియోజకవర్గంనుంచి హర్షవర్ధన్ ఎన్నికయ్యారు. కేంద్ర ఆరోగ్య శాఖమంత్రిగాను, పర్యావరణశాఖ మంత్రిగా కూడా పనిచేసారు. రాజకీయాలనుంచి వైదొలిగి తాను ఇఎన్టీ సర్జన్ గానే మళ్లీ తన పాత వృత్తిని చేపట్టనున్నట్లు తెలిపారు. తూర్పుఢిల్లీలోని కృష్ణనగర్‌లో ఉన్న తన క్లినిక్‌లో యధావిధిగాప్రాక్టీసు చేస్తానన్నారు. అవసరార్థులకు, నిరుపేదలకు సేవలుచేయడమే తన లక్ష్యమని, కాన్పూర్‌లోని జిఎస్‌విఎం మెడికల్‌కళాశాలలో ఉన్నప్పటినుంచి అదే లక్ష్యంతో కొనసాగానన్నారు. ఆనాటి ఆర్‌ఎస్‌ఎస్ నాయకత్వం మద్దతుతో తాను క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఇప్పటికే బిజెపి నుంచి క్రికెటర్ గౌతమ్ గంభీర్, మాజీ మంత్రి యశ్వంత్‌సిన్హాలు తప్పుకుంటున్నట్లు ప్రకటించారు.ఆ జాబితాలో హర్షవర్ధన్‌కూడా చేరారు.

## రెండోసారి పాక్ ప్రధానిగా షెహబాజ్‌షరీఫ్



**ఇస్లామాబాద్, మార్చి 3:** పాకిస్థాన్ ముస్లింలీగ్ నవాజ్ పార్టీ అధ్యక్షుడు షెహబాజ్‌షరీఫ్ వరుసగా రెండోసారి పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు. 72 ఏళ్ల షరీఫ్ పాకిస్థాన్ పార్లమెంటులో నిర్వహించిన బలపరీక్షలో 201 మంది సభ్యుల మద్దతు లభించింది. ప్రధాని అయ్యేందుకు 169మంది సభ్యుల మద్దతు అవసరం కాగా ఆయనకు అంతకంటే ఎక్కువ మంది మద్దతుపలికారు. అనేక వివాదాల మధ్య పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలునిర్వహించారు. ఫిబ్రవరి ఎనిమిదవ తేదీ పాక్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పిఎంఎల్‌ఎన్ పిపిపి కూటమి విజయం సాధించింది. ప్రధాని నియామకం కోసం ఇవాళ పాక్ పార్లమెంటులో ఓటింగ్ జరిగింది. అందులో అత్యధికులు షెహబాజ్ షరీఫ్ నాయకత్వాన్ని బలపరిచారు. ఈ ఓటింగ్‌లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ అభ్యర్థి ఉమర్ ఆయూబ్‌ఖాన్‌కు కేవలం 92 మంది సభ్యుల మద్దతు లభించింది.

పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 336. ఇటీవలి ఎన్నికల్లో షెహబాజ్ సోదరుడు పాక్ మాజీప్రధాని నవాజ్‌షరీఫ్‌కూడా గెలిచినప్పటికీ కూటమి మాత్రం ప్రధానిగా షెహబాజ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది. సోమవారం అధ్యక్షభవనంలో దేశ 33వ ప్రధానమంత్రిగా షెహబాజ్ ప్రమాణస్వీకారంచేస్తారు. 2022 ఏప్రిల్‌లో ఇమ్రాన్‌ఖాన్ పదవీచ్యుతుడైన అనంతరం మొదటిసారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన షరీఫ్ గత ఏడాది ఆగస్టువరకూ సంకీర్ణ సర్కారుకు సారథ్యం వహించిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 8న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు.

## మోస్ట్‌వాంటెడ్ ఉగ్రవాది పాక్‌లో అనుమానాస్పద మృతి

**ఇస్లామాబాద్, మార్చి 3:** పాకిస్థాన్‌లోని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల్లో ఒకడయిన షేక్ జమీల్ ఉర్ రెహ్మాన్ ఖైబర్ ప్రావిన్స్‌లోని ఆబొట్టాబాద్ సమీపంలో అనుమానాస్పద స్థితిలో మరణించాడు. యునైటెడ్ జీహాద్ కౌన్సిల్‌కు ఆతడు స్వయం ప్రకటిత ప్రధాన కార్యదర్శి. పాక్‌లోని ఉగ్రగ్రూప్‌లను ఇది సమన్వయంచేసుకుని కాశ్మీర్‌లో దాడులు నిర్వహిస్తుంది. 1990ల్లో ప్రారంభించిన తెహ్రీక్ ఉల్ ముజాహిద్దీన్ అనే సంస్థకు ఛీఫ్‌గా కూడా ఉన్నాడు. 2019లో దీనిపై కేంద్రం నిషేధం విధించింది. హిజ్బుల్, లష్కరేసంస్థలకు ఇది సహకరిస్తోందని ప్రభుత్వం తెలిపింది. 2022లో భారత హోంశాఖ రహ్మాన్‌ను ఉగ్రవాదిగా ప్రకటించింది. ఆతడి స్వస్థలం కాశ్మీర్‌లోని పుల్వామా. కొన్నేళ్లక్రితం సరిహద్దులు దాటి పాక్‌కు పరారయ్యాడు. ఆదేశ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐఎస్‌ఐ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నాడు. తాజాగా ఇతడి మరణంతో కాశ్మీర్‌లోని ఉగ్రకార్యకలాపాలు మందగిస్తాయని భద్రతారంగనిపుణులు అంచనా వేస్తున్నారు. ముంబయి పేలుళ్ల సూత్రధారి లష్కరే తాయిబా సీనియర్ కమాండర్ అజామ్ మృతి తర్వాత ఈ అనుమానాస్పద మృతి జరిగింది. మల్కాన్‌వాలాలో అజామ్‌కు అంత్యక్రియలు నిర్వహించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి. 26/11 పేలుళ్లతోపాటు 2006లో ముంబయి రైలు పేలుళ్ల వెనక కూడా ఆతడి హస్తంఉంది. ఈఘటనలో 188 మందిప్రాణాలు కోల్పోయారు. 800 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. 2008 ముంబయి తాజ్ హోటల్‌లో దాడులకు పాల్పడిన ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చాడనే కారణంగా అమెరికా అతడిని మోస్ట్ వాంటెడ్ టెర్రిస్టు జాబితాలో చేర్చింది. 2023 డిసెంబరులో లష్కరే కమాండర్ అద్నాన్ అహ్మద్ అకా అబూ హంజాను కరాచిలో కాల్చిచంపారు. నవంబరులో అదే గ్రూప్‌నకు చెందిన అక్రమ్ ఘఢాజీని ఖైబర్ ప్రావిన్స్‌లో హత్యచేసారు. సంజ్వాన్‌దాడి సూత్రధారి ఖ్వాజా షహీద్ ఇదేవిధంగాప్రాణాలు కోల్పోయాడు.



## హైతీ జైలు బద్దలుకొట్టి మూడువేలమంది పరార్

### ఉద్రిక్తంగా మారిన రాజధాని పోర్టావుప్రిన్స్

**పోర్టావుప్రిన్స్, మార్చి 3:** హైతీ రాజధాని పోర్ట్‌ఆవుప్రిన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. తీవ్రమైన నేరాలుచేసినవారిని బంధించే జైలును బద్దలు కొట్టుకుని వందలమంది ఖైదీలు తప్పించుకున్నారు. ఆదేశ పోలీస్ యూనియన్లు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టుచేసాయి. రాజధానిలో ఉన్న అందరు అధికారులు తక్షణమే కార్లు, ఆయుధాలు తీసుకుని జైలును అదుపుచేయడానికి రావాలని అభ్యర్థించింది. దాడిచేసేవారు పూర్తిగా విజయం సాధిస్తే సుమారు మూడు వేలమంది నేరగాళ్లు పట్టణంలోకి వస్తారు. ఎవరినీ వదిలిపెట్టరు అని పోలీస్‌శాఖ వెల్లడించింది. కెన్యాతో ఒక రక్షణ ఒప్పందంచేసుకోడానికి ప్రధాని ఏరియల్ హెన్రీ ఇటీవల కెన్యా పర్యటనకు వెళ్లిన సమయంలోదేశ రాజధానిలో నేరగాళ్ల ముఠాలు ఒక్కసారిగా రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, జైళ్లను వీరు లక్ష్యంగాచేసుకుని దాడులు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో అమెరికా విమానయానసంస్థలు సర్వీసులను రద్దుచేసాయి. ఇదేసమయంలో దేశంలోనే అత్యంత తీవ్రమైన నేరగాళ్లను ఉంచే పోర్ట్ అప్రిన్స్ జైలుపై దాడులు మొదలయ్యాయి. ఆజైలులోనే దేశాధ్యక్షుడి హంతకులతోపాటు 18 మంది కొలంబియా వాసులు కూడా ఉన్నారు. దీని సామర్థ్యం 3900 కాగా ఇప్పటికే 11,778 మంది ఖైదీలున్నారు. ఈనేపథ్యంలో జైలుపై శనివారం దుండగులు దాడినిర్వహించారు. దీనితో బాజ్-5 ముఠా హస్తం ఉన్నట్లు భావిస్తున్నారు.

జైలుకు సంబంధించిన విడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కెన్యాతో ఒప్పందం అమలులోకి వస్తే ఆదేశ దళాలు హైతీ రక్షణకు సాయం చేస్తాయి. దీనిపై ఓ నేరగాళ్లముఠా నాయకుడు జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూప్రధాని హెన్రీని పదవి నుంచి దిగిపోయేటట్లుచేస్తామన్నారు. పోలీసులు సైన్యమే ప్రధానిని అరెస్టుచేయాలని డిమాండ్ చేశాడు. జిమ్మీ గతంలోపోలీస్ అధికారిగాపని చేసాడు. ఆతర్వాత గ్యాంగులతో సంబంధాలు పెట్టుకుని నేరగాడిగా మారాడు. ఆతడిపై అమెరికా, ఐక్యరాజ్యసమితి ఆంక్షలున్నాయి.

## టికెట్ ఇచ్చినా పోటీచేయలేనన్న అసన్‌సోల్ బిజెపి అభ్యర్థి

**కోల్‌కత్తా, మార్చి 3:** భారతీయజనతాపార్టీ విడుదలచేసిన 195 మంది అభ్యర్థుల తొలి జాబితాపరంగా హైకమాండ్‌కు నిరసనలు, ఆగ్రహావేశాలు ఎదురవుతున్నాయి. బిజెపికి మరుసటిరోజే ఊహించని షాక్ తగులుతోంది. భోజ్‌పురి గాయకుడు, నటుడు పవన్‌సింగ్ వెనకడుగు వేసారు. తాను పశ్చిమబెంగాల్‌లోని అసన్‌సోల్ లోక్‌సభస్థానంనుంచి ఎన్నికల్లో పోటీ చేయలేనని ఎక్స్‌వేదికగా ప్రకటించాడు. తనపై ఎంతో నమ్మకంతో అసన్‌సోల్ అభ్యర్థిగా ప్రకటించినందుకు బిజెపి హైకమాండ్‌కు ధననయవాదాలని అయితే కొన్ని కారణాలవల్ల తాను ఈ ఎన్నికల్లో పోటీచేయలేనని ఆయన వెల్లడించారు. ఇందుకుబలమైన కారణాలే ఉన్నాయని తెలుస్తోంది. ఆయనకు టికెట్ వచ్చిందన్న సమాచారంతో వెంటనే బెంగాలీలనుంచి తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. పవన్ డిసోగ్రఫీలో బెంగాలీ మహిళలన్ని కించపరిచే పాటలు ఎన్నో ఉన్నాయని ఆయన పాటల్లో మహిళల్ని ఎంతో అసభ్యంగా చూపిస్తారని, అలాంటి వ్యక్తికి ఎంపి సీటు ఎలా ఇస్తారని విమర్శలు వచ్చాయి. పవన్‌పై ఉన్న వ్యతిరేకత పార్టీపైనే ప్రభావం చూపించవచ్చని బిజెపి తెలిపింది.

# పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

## రాజ్‌భవన్ ఆవరణలో పోలియో చుక్కల శిబిరాన్ని ప్రారంభించిన గవర్నర్ నజీర్

**విజయవాడ,మార్చి3,ప్రభాతవార్తప్రతినిధి:** పసి పిల్లల ఆరోగ్య విషయంలో తల్లిదండ్రులు అత్యంత బాధ్యతగా వ్యవహరించాలని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ స్పష్టం చేసారు.వారిలో ప్రాణాంతక వ్యాధులు ప్రబలకుండా నిర్దేశించిన అన్ని టీకాలను వేయించాలని సూచించారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వీటిని నిర్దేశిత క్రమంలో ఉచితంగా అందిస్తోందని తెలిపారు.పిల్లల్లో పోలియో అత్యంత ఇబ్బందికరమైన సమస్య అన్నారు.ఈ వ్యాధి నియంత్రణకు అప్పుడే పుట్టిన బిడ్డనుంచి అయిదేళ్ళలోపు పిల్లలకు చుక్కల మందు అందించాలన్నారు. జాతీయ ఇమ్యూనైజేషన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్,తన సతీమణి సమీరా నశీర్‌తో కలసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని(పల్స్ పోలియో) ప్రారంభించారు. పలువురు శిశువులకు,పిల్లలకు ఆయన తన సతీమణితో కలిసి చుక్కల మందు వేసారు.ఈ సందర్భంగా పిల్లల ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ పనికిరాదన్నారు.పిల్లలకు పుట్టిన వెంటనే వైద్యుల సూచనను అనుసరించి పోలియో చుక్కల మందును అందివ్వాలన్నారు." నిండు జీవితానికి రెండు చుక్కలు నినాదం ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు,పోలియో చుక్కల ప్రయోజనాన్ని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అయిదేళ్ళలోపు గుర్తించిన పిల్లలకు కచ్చితం పోలియో చుక్కల మందును అందించేందుకు ఆరోగ్యసిబ్బంది ఒక ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. తల్లిదండ్రులు అయిదేళ్ళలోపు తమ పిల్లలను చుక్కల మందు శిబిరానికి వారిని తీసుకుని వెళ్ళి పోలియో డ్రాప్స్ అందించాలన్నారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఇక ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా పోలియో- ఆదివారం(పల్స్ పోలియో) కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ రోజు బూత్‌లవారిగా శిబిరాలు నిర్వహించి అయిదేళ్ళలోపు పిల్లలకు చుక్కల మందును అందజేసారు.


జాతీయ ఇమ్యూనైజేషన్ దినోత్సవం సందర్భంగా పిల్లలకు పోలియో చుక్కల మందు అందిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

రాష్ట్రంలోని 53,35,519 మంది అయిదేళ్ళలోపు పిల్లలకు పోలియో చుక్కలను వేయడానికి ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ లక్ష్య నిర్దేశనం చేసుకుంది.ఇందు కోసం 37,465 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమీషనర్ జె,నివాస్ పల్స్ పోలియో ప్రారంభ కార్యక్రమంలో వివరించారు.తమ కార్య చరణను అనుసరించి తొలిరోజునే 90శాతంకుపై గానే అయిదేళ్ళ పిల్లలకు పోలియో చుక్కల మందును అందించే కార్యక్రమం పూర్తి అయ్యే అవకాశాలున్నాయన్నారు.నిర్దేశిత కేంద్రాల్లో నేడు చుక్కల మందు వేయించుకోవ డానికి రాని పిల్లలకు గ్రామీణ ప్రాంతాల్లో ఈ నెల 4, 5 తేదిల్లోను, పట్టణ ప్రాంతాల్లో 6న పట్టణ ప్రాంతాల్లో వైద్యసిబ్బంది ఇంటింటికి వెళ్ళి పోలియో చుక్కలు అందిస్తారన్నారు.

# ఎన్నికల్లో వైఎస్సార్సీ, టిడిపిలను సాగనంపాలి

### సీపీఐ రాష్ట్రకార్యదర్శి రామకృష్ణ

**అనంతపురం మార్చి 3ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్రంలో టిడిపి అదినేత చంద్రబాబునాయుడు,సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ని చూస్తే జాలేస్తోంది వీరుఇద్దరూ రాష్ట్రంలో ఒకరినొకరు పోటీపడుతూ కేంద్రంలో అదికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వనికి దాసోహం అంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ అన్నారు.ఆదివారం అనంతపురంలో జరిగిన విలేకర్లసమావేశంలో సిపిఐ నేతలు జగదీష్,జాఫర్ తోకలసి ఆయన మాట్లడారు. భవిష్యత్‌లో జరగనున్న పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో నోటిఫికేషన్ రాకమునుపే అదికారపార్టీలు తాయిలాలతో ఓటర్లను ప్రభావితం చేసే పనిలోపడ్డారని విమర్శించారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయకముందే అధికారంలో ఉన్న పార్టీల అభ్యర్ధులు కుక్కర్లు, దుస్తులు, అదిక మొత్తంలో డబ్బులు పంపిణీ చేస్తున్నరని ధ్వజమెత్తారు.ప్రధాని నరేంద్రమోది భారతదేశరాజకీయ వ్యవస్థలకున్న విలువలను దిగజార్చుతున్నాడని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రతిపక్ష పార్టీల పట్ల మోది పక్కా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఏకరువు పెట్టారు.ఇప్పటివరకు దేశానికి 13 మంది ప్రధానమంత్రులు మారారని అయితే మోడీ లాంటి అసమర్ధ ప్రధాని మరెవ్వరూ లేరని అగ్రహాం వ్యక్తంచేశారు. ప్రతిపక్ష పార్టీలన్ని అవినీతి పార్టీలని చెపుకు తిరిగే ప్రధాని మోడీ ఎన్డీయే కూటమిలో ఎవరు చేరినా వారిని పునీతుల్లా చూస్తున్నాడని మండిపడ్డారు. 12 కేస్సుల్లో ముద్దాయిగా ఉంటూ బెయిల్ పై ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వారి దయాదాక్షిణ్యాలపై బతుకుతున్నాడని ఘాటైన వ్యాఖ్యలుచేశారు.బీజేపీ పదేళ్ళ పాలనలో జగన్ ఏనాడు వారిని విబేదించిన సందర్భలు లేవని గుర్తుచేశారు.మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును 53 రోజులు జైలుకు పంపేలా చేసింది బిజెపి నేతలేనని చెప్పుకొచ్చారు.చంద్రబాబును చక్రబందంలో ఇరికించారని మోడీ బ్లాక్ మెయిల్ రాజకీయాలు స్పష్టంగా కనిపిస్తోందిని అగ్రహంవ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టు సూత్రదారి మోదీ అయితే పాత్రదారి వైఎస్‌జగన్ అని స్పష్టం చేశారు.రాష్ట్రంలో వైసీపీ,టిడిపిలకు ప్రజాబలం ఉండికూడ కేంద్రం చేతిలో కీలుబొమ్మల్లా తయారైయారని ఎద్దేవా చేశారు.ఎవరు ఎవరితో పొత్తుపెట్టుకున్నారో ఇప్పటికీ స్పష్టతలేదన్నారు. 175 అసెంబ్లీ,25లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తయారుచేస్తున్నామని ఇప్పటికి 14 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశామని చెప్పడం జాలేస్తుందన్నారు.జగన్,చంద్రబాబు ఆంధ్ర పౌరుషాన్ని తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని డీల్లివీదులో మంటగలుపుతున్నారు. మోడీ మూడవ సారి అదికారంలోకి వచ్చి హ్యాట్రిక్ పిఎంగా ఉండాలని యోచిస్తున్నాడు.వందరోజుల్లో ధరలు తగ్గిస్తామని నిరుద్యోగులకు సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని నల్లధనాన్ని వెలికితీసి పేదోడికి పంచుతామని ప్రగలాఫలు పలికిన మోదీ ఏ ఒక్కటీ నెరవేర్చిన పాపాన పోలేదు.బ్యాకుంల నుండి 10లక్షల కోట్లురూపాయలు కార్పొరేటు కంపెనీలకు ధారదత్తం చేశారు.అందులో 28 మంది గుజరాత్ వారని వారంతా విదేశాలకు వెళ్లిపోగా ఒక్కరుమాత్రం బెంగుళూరులో ఉన్నారన్నారు.ఇలాంటి దుర్మార్గమైన బీజేపీ ప్రభుత్వన్ని గద్దెదింపడానికి ప్రజలందరు మాతో కలసిరావాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నారాయణస్వామి, మల్లికార్జున, కార్యవర్గసభ్యులు తదితిరులు పాల్గొన్నారు.

# శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన దక్షిణ కైలాసం

### ఆకట్టుకుంటున్న అలంకరణలు

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త:** దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివ రాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా తెప్పించిన బెంగళూరు పూలతో చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి గర్భాలయం, దక్షిణా మూర్తి వద్ద అలంకరణ, ఆలయప్రధాన ద్వారం వద్ద ఉన్న ధ్వజస్తంభానికి పూలసొబగులు ఆకట్టుకోగా, నాలుగుమాడావీధుల్లో అరటితోరణాలతో చక్కగా ముస్తాబుచేశారు. ఇక భక్తకన్నప్పకొండ, నాలుగుమాడావీధుల్లో ఉన్న చలువ పందిళ్ళు, నవయుగ రాజగోపురం ప్రాంతాల్లో నవభారత్‌యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓంకారనాధ జెండాలు రెపరెపలాడుతూ శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తు న్నాయి. శివరాత్రి సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. నాలుగుమాడావీధుల్లో విద్యుత్ దీపాల కాంతుల శోభాయమానంగా మారింది. ఇక నాలుగు కూడళ్ళలో పెళ్ళి పందిళ్ళు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. శ్రీకాళహస్తిలో శివ రాత్రికి ఇంటింటా పండగ వాతావరణం చోటు చేసుకుంది.


శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆకట్టుకుంటున్న లైటింగ్‌లు

**సాంస్కృతిక కార్యక్రమాలపై భక్తుల్లో అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు.అయితే ఈ ఏడాది సాంస్కృతిక వేదికను పట్టణ నడిబొడ్డులోని రాజగోపురం వద్దకు మార్చి మంచిపేరు తెచ్చుకున్నారు. అయితే స్టేజి అలంకరణల్లో ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్యం కొట్టవచ్చినట్లు కనబడింది. ఈ ఏడాది శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబందించి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రముఖులు, సెలబ్రటీలు లేక పోవటంతో విమర్శలు ఎదుర్కొవాల్సి వచ్చింది. ప్రతి ఏడాది సాంస్కృతిక కార్యక్రమా లను సెలబ్రెటి ద్వారా ప్రారంభించేవారు. కానీ ఈ ఏడాది ఎవ్వరూ లేరు.గత ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో కొత్త వైవిధ్యం కనబడింది. కానీ ఈ ఏడాది సరిగ్గా శివరాత్రి బ్రహ్మోత్సవాలకే వారి పదవి కాలంపూర్తి కావటంతో ఇంజనీరింగ్ అదికారుల ఇష్టారాజ్యంగా మారింది.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ మొక్కుబడిగామారగా గతంలో కన్నా ప్రదర్శనలకు 540 దరఖాస్తులు రాగా ప్రతి ఏడాది 150కి మాత్రమే అనుమతించేవారు.కానీ ఈ ఏడాది ఐదురోజుల పాటు రౌండ్‌ద క్లాక్ కార్యక్రమూలు ఏర్పాటు చేసి సుమారు 275 ప్రదర్శనలకు అవకాశంకల్పించారు.ఇప్పటికే శాఖల మధ్య సమన్వయం స్పష్టంగా కనబడుతుంది. దేవస్థానం మా ఉత్సవాలు మా ఇష్టం అన్నట్లు వ్యవహారిస్తున్నారనే అసంతృప్తి చోటు చేసుకుంది.




# రామచంద్రపురం టీడీపీ, జనసేనలో అసమ్మతి సెగలు

### కష్టపడ్డవారికే టిక్కెట్టు కేటాయించాలని డిమాండ్

### సుభాష్ ఓ దళిత ద్రోహి అన్న దళిత నాయకులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త :** రామచంద్రపురం టీడీపీ, జనసేన ఉమ్మడి అభ్యర్థిగా వాసంశెట్టి సుభాష్‌కు టిక్కెట్టు ఇస్తే సహించబోమని ఆ పార్టీల నాయకులు మండిపడ్డారు. రామచంద్రపురం నియోజకవర్గ టీడీపీ విస్తృత సమావేశం ఆదివారం రామచంద్ర పురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌కు టిక్కెట్టు ఇవ్వవద్దని టీడీపీ అభిమాని ఒకరు ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో ఒక్క సారిగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సుభాష్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు పట్టుకుని టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. టీడీపీ, జనసేన కార్యకర్తలు కుర్చీలు, ప్లకార్డులకు పెట్రోల్‌పోసి నిప్పుపెట్టారు. టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యంకు లేదా జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, కాదా వెంకట రమణ, రేవు శ్రీను, లేకుంటే మరెవరైనా స్థానిక నేతలకే టిక్కెట్టు కేటాయించాలని, లేకుంటే టీడీపీ నుంచి కానీ జనసేన నుంచి కానీ సహకరించేది లేదని తేల్చిచెప్పారు. ఇదిలా ఉంటే మరి కొందరు టీడీపీలో ఉన్న దళిత నేతలు మీడియా సమావేశం పెట్టి వాసంశెట్టి సుభాష్ దళిత ద్రోహి అంటూ మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న కుటుంబ సభ్యులను ఎవ్వరినీ కలువకుండా ఏకపక్షంగా సుభాష్ చేస్తున్నాడని, ఓ రౌడీషీటరు అయిన వాసంశెట్టి సుభాష్‌కు టిక్కెట్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. లేకుంటే మూకమ్మడిగా పార్టీకు రాజీనామా చేస్తామని హెచ్చరించారు.

# భక్త కన్నప్ప ధ్వజారోహణతో శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలకు శ్రీకారం


శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్త కన్నప్ప గ్రామోత్సవం

**శ్రీకాళహస్తి, మార్చి 3 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ పూజలందుకున్న దివ్య క్షేత్రం శ్రీకాళహస్తీశ్వరుని బ్రహ్మోత్సవాలు ఆదివారం భక్తుడు కన్నప్ప ధ్వజారోహణంతో ప్రారంభమయ్యాయి.ఈ మేరకు ఏర్పాట్లకు సంబంధించి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్‌వి నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. గతంలో కన్నా భిన్నంగా భక్తుల మనోభావాలకు అనుగుణంగా విజయవంతంగా నిర్వహించుటకు విధి నిర్వహణకు కొత్త అయినా ఇఓ ఏర్పాట్లు సమీక్షించారు.. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను బడ్జెట్‌తో ముడిపెట్టక నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు ఏర్పాట్లును చేపట్టారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా మహాశివరాత్రి రోజు భక్తులకు సుదర్శనంతో సంతృప్తి పరచుటకు చర్యలు తీసుకుంటామని ఇఓ వివరించారు. సాధారణంగా ఏ ఆలయంలో అయినా బ్రహ్మోత్సవాలు అంటే పది రోజుల పాటు నిర్వహించటం జరుగుతోందని అయితే శ్రీకాళహ స్తీశ్వరాలయంలో 13రోజుల పాటు నిర్వహించటం సంప్రదాయమని వివరించారు. మొదటి ఉత్సవాన్ని భక్తజన వల్లభుడు భోళాశంకరుడు వాయులింగేశ్వరుడు 'భక్తకన్నప్ప' ధ్వజారోహణానికి ఇవ్వటం గమనించదగ్గ విషయం అన్నారు. స్థానిక నాయకులు,భక్తుల సూచనల మేరకు ఏర్పాట్లు చేసామన్నారు.గత ఏడాది రెండు లక్షల మంది భక్తులు వచ్చినట్లు అంచనా కట్టారని ఈ ఏడాది మూడు లక్షల మంది వస్తారని అంచనా వేసి ఈ మేరకు ఏర్పాట్లు చేసామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు సాదాసీదాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమయ్యాయి.

**యాత్రికులకు బస సదుపాయం, ఉచిత భోజన సదుపాయం:** ఉత్సవాల సందర్భంగా ప్రతి రోజూ ఐదు వేల మంది భక్తులకు అన్నదానంలో అవకాశం కల్పించుటకు చర్యలు తీసుకున్నామని శివరాత్రి జనజాగరణ రోజు పదివేల మందికి అన్నదానం నిర్వహించుటకు ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చే యాత్రికులకు బస సదుపాయం కల్పించామన్నారు. తాత్కాలిక స్నానఘట్టాలను సువర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు.

**కన్నుల పండువగా భక్త కన్నప్ప ధ్వజారోహణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం సాయంత్రం బ్రహ్మోత్సవాలకు అంకురార్పరణ జరిగింది. మొదటి పూజలు భోళాశంకరుడు తన భక్తుడు తిన్నడు అనే భక్తకన్నప్పకు ప్రసాదించారు.ఈ నేపధ్యంలో సాయంత్రం భక్తకన్నప్ప కొండపై శాస్త్రోక్తంగా పూజలుజరిపి ధ్వజారోహణ కార్యక్రమాల్ని జరిపారు. భక్తకన్నప్ప విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసి కొండపైకి తీసుకెళ్ళారు. అక్కడి ఆలయం వద్ద ప్రతిష్ఠించి ఆలయప్రధానార్చకులు డాక్టర్ ఎస్ఎంకె స్వామినాధన్ గురుకుల్ కలశస్థాపన చేయగా వేదపండితులు వేదమంత్రాల్ని పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పూజలు జరిపారు.అనంతరం ధ్వజస్థంభంపై వస్త్రాన్ని అధిరోహించారు.ఈ కార్యక్రమాల్లో హర హర మహాదేవ శంభోశంకరా అంటూ నినాదాలు చేస్తూ ధ్వజారోహణ జరిపారు.ఈ పూజలతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. అనంతరం భక్తకన్నప్పను పట్టణంలో ఊరేగింపు జరిపారు.ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి వైకాపా నాయకులు ఇఓ ఎస్‌వి. నాగేశ్వరరావు, డెప్యూటీ ఇఓ ఏకాంబరం, ఎఇఓలు ధనపాల్, హేమామాలిని, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్‌రెడ్డి, ప్రోటోకాల్ ఇన్‌చార్జి నాగభూషణం, ఆలయ ఇన్సె పెక్టర్ హరి యాదవ్ తదితరులు హాజరయ్యారు.సోమవారం ఉదయం ఆలయంలో శ్రీకాళహస్తీశ్వరుని ధ్వజారోహణ జరుగుతుందని ఆలయ అధికారులు తెలిపారు.


శ్రీశైల ఆలయంలో ఇంద్రకీలాద్రి ఈవో, చైర్మన్ మరియు సిబ్బంది

# శ్రీశైల భ్రమరాంబమల్లన్నకు పట్టువస్త్ర సమర్పణ

**ఇంద్రకీలాద్రి, మార్చి 3, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నుండి ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగానే ఆదివారం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో కెఎస్ రామారావు, పాలక మండలి సభ్యులు మరియు అర్చక బృందం శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామివార్లకు పట్టు వస్త్ర సమర్పణకు చేరుకోగా, శ్రీశైల దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, శ్రీశైల భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి వారల దర్శనం అనంతరం వేద పండితులచే వేదాశీర్వచనం అందచేసి, స్వామి అమ్మవార్ల చిత్రపటము, శేషవస్త్రము మరియు ప్రసాదములు అందచేశారు.

**సూర్యారాధన:** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో లోక కళ్యాణార్ధం సౌరం, ఆదిత్య హృదయం, అరుణపారాయణ, సూర్య నమస్కారములతో ఆలయార్చకులు సూర్యారాధన నిర్వహించి, భక్తులకు ప్రసాదము అందచేశారు. అలాగే చండీ హోమం, లక్ష కుంకుమార్చన తదితర ఆర్జిత సేవలు యధావిధిగా నిర్వహించారు. భక్తులు అత్యధికసంఖ్యలో పాల్గొన్నారు.

# 11,062 పోస్టులకు నేటి నుంచి డిఎస్‌సి దరఖాస్తుల స్వీకరణ

### ఏప్రిల్ 3 తుది గడువు

### గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ చేసుకోవాల్సిన అవసరం లేదు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని నిరుద్యోగులకు రాష్ట్ర సర్కార్ గత నెల 29న జారీ చేసిన మెగా డీఎస్సీకి దరఖాస్తులను నేటి(సోమవారం) నుంచి స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లోనే స్వీకరిస్తారు. ఇప్పటికే గత డీఎస్సీలో దరఖాస్తు చేసుకున్న వారు మరోసారి దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని అధికారులు నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. మెగాడీఎస్సీ పేరుతో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత గురువారం జారీ చేశారు. గత బీఆర్ఎస్ సర్కార్ జారీ చేసిన 5089 ఉపాధ్యాయ పోస్టుల డీఎస్సీ నోటిఫికేషన్‌ను బుధవారం రద్దు చేసి.. గురువారం కొత్తగా 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జారీ చేశారు. గతంలో 5089 ఉపాధ్యాయ పోస్టులకు గత ఏడాది సెప్టెంబర్ 6న నోటిఫికేషన్ నంబర్ 20/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/ డీఎస్‌ఏ/2023ని జారీ చేసింది. అదనంగా ఆర్థిక శాఖ అనుమతించిన పోస్టులను కలిపి 11,062 ఉపాధ్యాయ పోస్టులకు కొత్తగా గురువారం (ఫిబ్రవరి 29) నోటిఫికేషన్ నంబర్ 24/ఆర్‌సీ-1/ టీఆర్‌టీ/డీఎస్‌సీ/2024ని జారీ చేసింది. ఇందుకు సంబంధించి నేటి నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 2 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించగా.. ఏప్రిల్ 3 వరకు దరఖాస్తులను అప్‌లోడ్ చేయడానికి అనుమతి ఇచ్చారు. గత డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్న వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు.

**46 యేళ్ల వరకు వయోపరిమితి..**

జులై 1, 2023 నాటికి 18 సంవత్సరాల నుంచి 46 సంవత్సరాల వయస్సు వారు అర్హులుగా పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇడబ్ల్యుఎస్ వారికి 5 సంవత్సరాలు, ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 3 సంవత్సరాలు, ప్రభుత్వ ఉద్యోగులకు రెగ్యులర్ సర్వీస్‌కాలం ఆధారంగా 5 సంవత్సరాల వరకు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వరకు సడలింపును ఇచ్చారు. పరీక్ష ఫీజును రూ. 1000గా నిర్ణయించారు. అదనంగా పరీక్షను రాయాలనుకునే వారు ప్రతిపేపర్‌కు రూ. 1000 అదనంగా చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 11,062 పోస్టుల్లో స్కూల్‌అసిస్టెంట్ 2,629 పోస్టులు ఉండగా.. 6,508 సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జీటీ) పోస్టులు, లాంగ్వేజ్‌పండిట్ పోస్టులు 727, (పిఇటి) 182 పోస్టులు ఉన్నాయి.

# కిసాన్ సమ్మాన్‌లో పెరిగిన రైతులు

### కొత్తగా 90 లక్షల మంది చేరిక

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో కొత్తగా మరో 90 లక్షల మంది లబ్దిదారులు చేరారు. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గత మూడున్నర నెలల్లో 90 లక్షల మంది లబ్దిదారులు కొత్తగా పీఎం కిసాన్ పథకంలో చేరారని తెలిపింది. కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు గత ఏడాది నవంబరు 15వ తేదీ నుండి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్రం ప్రారంభించింది. ఇందులో భాగంగానే 2.60 లక్షల గ్రామ పంచాయితీల పరిధిలో 90 లక్షల మంది రైతులు చేరారని వెల్లడించింది. పీఎం కిసాన్ సమ్మాన్ పథకాన్ని 2019 ఫ్రిబవరి 2వ తేదీన కేంద్రం అమల్లోకి తీసుకొచ్చింది. ఏటా అర్హులైన ఒక్కో రైతుకు 6 వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా ఈ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోంది. 16వ విడత నిధులను తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల క్రితం విడుదల చేశారు. మొత్తంగా 11 కోట్ల మందికి పైగా రైతుల బ్యాంకు ఖాతాల్లో ఈ నగదును జమ చేశారు. ఈ పథకం కింద ఇప్పటి వరకూ 3 లక్షల కోట్ల రూపాయలను పంపిణీ చేసినట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ పేర్కొంది.



మహారాజ మండప తులాభారం ప్రక్కన పోలియో చుక్కల కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు

# జాతికే గర్వకారణం బహుముఖ ప్రజ్ఞాశీలి పివి



సభలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, పి.వి.ప్రభాకర్, జీవన్‌రెడ్డి, దైవజ్ఞశర్మ, వేణుగోపాల్ తదితరులు

## ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### పివికి భారతరత్న పురస్కారం సందర్భంగా అభినందన సభ

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మార్చి 3, ప్రభాతవార్త :** భారత మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావు యావత్ భారతజాతికే గర్వకారణమైన ముద్దుబిడ్డ, అరుదైన బహుముఖ ప్రజ్ఞాశీలి, ప్రపంచవ్యాప్తంగా కీర్తిని సాధించారని, ఆయనకు భారతరత్న రావడం చాలా గొప్ప విషయమని, మనందరం మమైక్య సంతోషపడాలని తెలంగాణ రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. ఆయన భారతరత్న ఇచ్చినందుకు కేంద్రప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపడం తమ బాధ్యతన్నారు. పి.వి ఎంతోమందికి రాజకీయ గురువని, ఆయన ఆశయాలు, ఆలోచనలను, బాటను అనుసరించడంవల్లే ఎంతోమంది రాజకీయాల్లో వెలుగొందు తున్నారని చెప్పారు. పి.వి. బహుముఖ ప్రజ్ఞాశాలి, ఎవ్వరూ అందుకోలేని గొప్పవ్యక్తిత్వం ఆయనదని, అందుకుంటామంటే మూర్ఖత్వమే అవుతుందన్నారు. 1992లో నర్సింహారావు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ పార్క్‌కు శంఖుస్థాపన చేయకుండ ఉంటే సాంకేతికరంగం ఇలా దినదినాభివృద్ధి చెందేది కాదని, రెండున్నరలక్షల కోట్ల డాలర్ల ఎగుమతులు జరుగక పోయుండేదని, ఆయన దూర దృష్టే వేలాదిమంది మధ్య కింది తరగతి వారికి ఉపాధికి కారణమైందన్నారు. ఆయన మొదలుపెట్టిన దాన్ని పెద్దయెత్తున తీసుకెళ్లేందుకు స్ఫూర్తి, మార్గదర్శకత్వంలో తమ ప్రభుత్వం పదింతలు ముందుకు తీసుకువెళ్తుందని స్పష్టం చేశారు. పి.వి ఆర్థిక సంస్కరణలతోపాటు విద్యామంత్రిగా విద్యకు ప్రాముఖ్యతనిస్తూ నవోదయ పాఠశాలలు, గురుకులాలను స్థాపించడం, వారు దేశవిదేశాలకు వెళ్లి అత్యున్నతస్థాయి, హోదాల్లో ఉండేందుకు కారణభూతులయ్యారని, ప్రగతిబాటలో నడిపారని గుర్తుచేశారు. ఇక జిల్లా పునర్వ్యస్థీకరణలో ఒక జిల్లాకు పి.వి.నరసింహారావు పేరుపెట్టేందుకు, బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని భరోసానిచ్చారు.

తెలంగాణ బ్రాహ్మణ సంఘాల తరఫున భారత మాజీ ప్రధాని పి.వి.నర్సింహారావుకు భారతరత్న పురస్కారం వచ్చిన సందర్భంగా ఆదివారం ఉదయం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో జమలాపురపు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఐటి, పరిశ్రమలశాఖామంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు విశిష్ట అతిథులు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, పి.వి కుమారుడు పి.వి.ప్రభాకర్‌రావు, కుమార్తె శారద, సరస్వతి ఉపాసకుడు దైవజ్ఞశర్మ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చకిలం అనీల్, రాజ్‌ఠాకూర్ తదితర బ్రాహ్మణ పెద్దలతో కలిసి పి.వి.నర్సింహారావు చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలితో ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా పి.వి.ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పి.వి.నర్సింహారావు మైనార్టీ ప్రభుత్వాని 5సంవత్సరాలు నిరాటంకంగా నడిపారని, ప్రభుత్వాన్ని నడపడానికి పార్లమెంటులో మెజార్టీ చాలని, కానీ దేశాన్ని నడిపేందుకు ప్రతిఒక్కరి సహకారం అవసరమని చెప్పేవారని గుర్తుచేశారు.

ఈనాటి దేశాభివృదిధకి మూలం పి.వి. ఆర్థిక సంస్కరణలే కారణమని, సాంకేతికి విప్లవానికి మూలపురుషుడని, దేశం అన్నిరకాలుగా, రంగాలలో అభ్యున్నతికి మూలస్థంబం పివినే అన్నారు. పి.వి. భారతరత్న ఇవ్వడం చాలా గొప్పవిషయమని, కానీ ఆయనో సముద్రం.. ఆయన్ను శోధిస్తే ఎన్నోరకాల రత్నాలు వెలికివస్తాయని, బహుముఖ ప్రజ్ఞకలిగిన విశ్వమానవుడని, ప్రతీ ప్రజ్ఞతకు ఒక భారతరత్న ఇవ్వొచ్చని స్పష్టం చేశారు. అనంతరం ఇతర ప్రముఖులు ప్రసంగించారు.

# నేటి నుంచి ఇంటర్ సంస్కృతం మూల్యాంకనం ప్రారంభం

### 16 నుంచి సబ్జెక్టులు, లాంగ్వేజెస్ కూడా..

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. నాలుగవ రోజైన శనివారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష జరిగింది. నేడు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు సబ్జెక్టుల పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం నేటి (సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. రాష్ట్రంలోని 15 మూల్యాంకన కేంద్రాలు ఉండగా.. వాటిలో హైదరాబాద్‌లోని ఎంఏఎంలో ఒకేషనల్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం జరుగుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 14 మూల్యాంకన కేంద్రాల్లో నేడు సంస్కృతం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. సంస్కృతం జవాబు పత్రాలు రాష్ట్రంలో సుమారు 7.50 లక్షల వరకు ఉంటాయి. వాటికి సంబంధించిన మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి వాటి మూల్యాంకనాన్ని ప్రతి ఏడాది ముందుగానే ప్రారంభిస్తారు. అందులో భాగంగానే రాష్ట్రంలో ఇంటర్ పరీక్షలు కొనసాగుతున్నప్పటికీ సంస్కృతం జవాబుపత్రాల మూల్యాంకనం నేడు ప్రారంభం కానుంది. ఈ నెల 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని కొనసాగిస్తారు. 16 నుంచి ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. మార్చి 20 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాలు, మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే మార్చి 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి ఫంక్షన్‌హాళ్లకు కంటోన్మెంట్ బోర్డు నోటీసులు జారీ

**హైదరాబాద్ (కంటోన్మెంట్), మార్చి 3, ప్రభాతవార్త:** మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కంటోన్మెంట్ బోర్డుకు చెందిన జి.ఎల్.ఆర్.సర్వే నెం: 537లోని 7.80 ఎకరాల్లో విస్తరించిన ఒజిబి స్థలంలో మల్లారెడ్డి గార్డెన్, చందనా గార్డెన్, సిఎంఆర్ హైస్కూల్, సిఎంఆర్ ఇంటర్నేషనల్ స్కూళ్లు కొనసాగుతున్నాయి. ఆ బంగ్లా స్థలాల్లో కంటోన్మెంట్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టి కమర్షియల్‌గా మార్చుకున్నారు. ఈ స్థలాలపై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో కూల్చివేతలకు కంటోన్మెంట్ బోర్డు రంగం సిద్ధంచేసి మల్లారెడ్డి గార్డెన్ నిర్వాహకులకు నోటీస్‌లు జారీ చేశారు. అదేవిధంగా నిబంధనలను ఉల్లంఘించిన కారణంగా 2007 లో బోర్డు అధికారులు 42 బంగ్లాలకు నోటీస్‌లు జారీ చేశారు. దీనిపై కోర్టు స్టే ఇచ్చింది. అయి తే 2013, 2017 సంవత్సరాల్లో 20కిపైగా బంగ్లా స్థలాల్లో అక్రమ నిర్మాణాలను బోర్డు అధికారులు కూల్చివేశారు. అప్పట్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి మంత్రిగా ఉన్నందువల్ల వివిధ కారణాలతో కూల్చివేతలు నిలిచిపోయాయి. తాజాగా హైకోర్టు స్టే ఎత్తి వేయడంతో అక్రమ నిర్మాణాలు తొలగించేందుకు కంటోన్మెంట్ బోర్డు నోటీస్‌లు జారీ చేసింది.

# వన్యప్రాణి దుప్పి మాంసం స్వాధీనం

### ఇద్దరిపై కేసు నమోదు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహదేవ్‌పూర్ మండలంలోని సూరారం గ్రామంలో వన్యప్రాణి దుప్పి మాంసాన్ని అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు..అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని ప్రధాన రహదారిపై సాయంత్రం పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా, మాదోట సురేశ్ వద్ద వన్యప్రాణి దుప్పి మాసం ఉన్నట్లు తెలిసింది. దీంతో అతని ఇంటికి వెళ్లి తనిఖీ చేసిన అధికారులకు దుప్పి మాంసం దొరకడంతో అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. అలాగే అదే గ్రామానికి చెందిన కుంభం రమేశ్ వద్ద నుంచి సురేశ్ దుప్పి మాంసం కొనుగోలు చేసినట్లు విచారణలో తేలడంతో ఇద్దరిపై వైల్డ్ లైఫ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్‌వో కమల తెలిపారు. కాగా కుంభం రమేశ్ పరారీలో ఉన్నాడనీ, స్వాధీనం చేసుకున్న దుప్పి మాంసాన్ని హైదరాబాద్‌లోని సీసీఎంబీకి తరలించనున్నట్లు ఆమె వెల్లడించారు.

# రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు జరిగేనా?

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 2020లో దేశంలో నూతన విద్యా విధానాన్ని రూపొందించింది. జాతీయ విద్యా విధానం-2020 పేరుతో ఈ కొత్త విద్యా విధానాన్ని రూపొందించింది. 2020లో రూపొందించిన అనంతరం దేశంలోని రాష్ట్రాలు అమలు చేయాలని పేర్కొంటూ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్ర విద్యా శాఖ లేఖలు రాసింది. అయితే దేశంలోని చాలా రాష్ట్రాలు జాతీయ విద్యా విధానం-2020ని అమలు చేయడం లేదు. బీజేపీ అధికారంలో ఉన్న కొన్ని రాష్ట్రాల్లో మాత్రమే జాతీయ విద్యా విధానం అమలు జరుగుతోంది. బీజేపీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లో కూడా దీనిని అమలు చేయడం లేదు. గత ఏడాదిలో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. తమ రాష్ట్రంలో బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని.. కొత్తగా రాష్ట్ర పరిస్థితులు, అవసరాల మేరకు సిలబస్‌ను రూపొందించుకొని వాటిని మాత్రమే అమలు చేస్తామని.. అదీ కూడా 2024-25 విద్యా సంవత్సరం నుంచి అమలు చేస్తామని కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ప్రకటించారు. దేశంలోని పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాల్లోనూ జాతీయ విద్యా విధానం అమలు జరగడం లేదు. 2023 నవంబర్ 30న తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం అమలు చేస్తుందా? లేదా? అనేది స్పష్టత లేదు. అయితే ఇప్పటికే 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో జాతీయ విద్యా విధానంను 2024-25లో అమలు చేస్తారా? లేదా అనేది రానున్న రోజుల్లో విద్యాశాఖ అధికారలుతోపాటు విద్యావంతులు, మేధావులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రత్యేకంగా విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ప్రాథమికంగా చర్చించడానికి రెండు రోజుల క్రితం కొందరు ప్రొఫెసర్లు, మేధావులతో సీఎం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. భవిష్యత్‌లో జరగబోయే సమావేశాల అనంతరం విద్యా కమిషన్ ఏర్పాటుపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. విద్యా కమిషన్ ఏర్పాటు అనంతరమే రాష్ట్రంలో జాతీయ విద్యా విధానం-2020 అమలుపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

> తర్జన భర్జనలో కాంగ్రెస్ సర్కార్
>
> విద్యా కమిషన్ ఏర్పాటయ్యాక నిర్ణయం వెలువడే అవకాశం!
>
> జాతీయ విద్యావిధానాన్ని వ్యతిరేకిస్తున్న ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు

**ఎన్ఇపిని వ్యతిరేకిస్తున్న ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ**

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానం-2020ని కొన్ని విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘంగా ఉన్న ఎన్ఎస్‌యూఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. జాతీయ విద్యా విధానంలో .. విద్యా ప్రైవేటీ కరణను తామే తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ వార్త ప్రతినిధికి చెప్పారు. విద్య అనేది వ్యాపార వస్తువు కాదని.. కానీ విద్యను వ్యాపారమయం చేస్తూ.. ప్రైవేటు విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు లేకుండా పేద, బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. భారత విద్యార్థి ఫెడరేషన్ కూడా జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తుంది. 7వ తరగతి నుంచి డిటెన్షన్ విధానం అమలు జరపాలని ఎన్ఈపీలో ఉందని.. డిటెన్షన్‌ను అమలు జరిపితే 7వ తరగతి నుంచే డ్రాపౌట్స్ పెరుగుతాయని రాష్ట్ర కార్యదర్శి నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని.. ఉన్నత విద్య నుంచి పూర్తిగా తప్పుకునేలాగా ఎన్ఈపీ ఉందని మండిపడ్డారు.

# సాంకేతిక అభివృద్ధిని వన్యప్రాణుల రక్షణకు వినియోగించాలి

### మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, మార్చి 3, ప్రభాతవార్త :** సాంకేతిక అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను వన్యప్రాణుల రక్షణకు వినియోగించాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. మనతో పాటు భావి తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాశుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా ఆమె ప్రజలకు విడుదల చేసిన సందేశంలో జీవ వైవిధ్యం, వన్య ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధారమని పేర్కొన్నారు. అభివృద్ధి పేరిట అడవులు, ఇతర జంతుజాలం పట్ల మనుషుల వైఖరిలో తీవ్రమైన మర్పులు వస్తున్నాయనీ, దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జంతువులు, పక్షులు, వృక్ష జాతులతో కూడిన పర్యావరణ రక్షణ అందరి సంకల్పం కావాలనీ, మనుషులు జంతువుల మధ్య సంఘర్షణ జరుగుతోందనీ, జంతు ఆవాసాల్లో మనుష/ల చొరబాట్ల వల్లే ఈ సమస్య వస్తోందని అభిప్రాయపడ్డారు. దీనిని వీలైనంతగా తగ్గించడం మనందరి బాధ్యత అనీ, అలాగే మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్ని ప్రమాదాలను నివారించాలన్నారు. అటవీ మార్గాల్లో ప్రతీ ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహరించాలనీ, ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి , అటవీ నేరాల అదుపునకు, వన్య ప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కొండా విజ్ఞప్తి చేశారు.

# మాదన్నపేటలో శిశువు అపహరణ

### గంటల వ్యవధిలోనే కిడ్నాపర్ అరెస్టు

### చిన్నారిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ (సైదాబాద్), మార్చి 3, ప్రభాతవార్త:** మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 8 నెలల చిన్నారి కిడ్నాప్‌నకు గురికావడం కలకలం రేపింది. అయితే ఆ చిన్నారిని గంటల వ్యవధి లోనే పోలీసులు గుర్తించి కిడ్నాపర్‌ను అరెస్టు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నాంపల్లి ఆగాపురాకు చెందిన ఫైజన్ అహ్మద్‌సిద్దిఖీ(31) తన భార్యను మెడికల్ చెకప్ కోసం విజయ్‌నగర్‌కాలనీ నుంచి చంచల్‌గూడ నర్సింగ్‌హోంకు తీసుకువచ్చారు. తమ కూతురు అమయ్‌రా సిద్దిఖీ(8 నెలలు), పనిమనిషి షహనాజ్‌ను కూడా తమ వెంట తీసుకుచ్చారు. తన భార్యను అహ్మద్ సిద్దిఖీ వైద్యులకు చూపిస్తున్నప్పుడు పనిమనిషి షహనాజ్ చిన్నారిని తీసుకుని బయటకువచ్చింది. కాసేపటి తర్వాత సిద్దిఖీ అసుపత్రి బయటకువచ్చి చూడగా షహనాజ్‌తోపాటు చిన్నారి కనిపించలేదు. వెతికినా వారిజాడ కనిపించకపోవడంతో మాదన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని కిడ్నాపర్ చిన్నారిని తీసుకుని ఎక్కడకు వెళ్లిందో సిసిటివిల ద్వారా గుర్తించారు. ఎంజిబిఎస్‌లో జహీరాబాద్‌కు వెళ్లే బస్సులో షహనాజ్‌ఖాన్ ఎక్కినట్లుగా పోలీసులు సిసిటివి దృశ్యాల ద్వారా గుర్తించి జహీరాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బస్సు జహీరాబాద్‌కు చేరుకోగానే అక్కడి పోలీసులు షాజహానాను అదుపులోకి తీసుకుని చిన్నారిని తమ సంరక్షణలోకి తీసుకున్నారు. అనంతరం చిన్నారిని మాదన్నపేట పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. కాగా చిన్నారిని విక్రయించడం కోసమే కిడ్నాప్ చేసినట్లుగా విచారణలో షహనాజ్ అంగీకరించినట్లుగా పోలీసులు తెలిపారు.

# అప్పుల కుప్పగా మిగులు రాష్ట్రం

> గ్యారంటీలు తప్పక అమలు చేస్తాం
>
> ఈ నెలలోనే ఇందిరిమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తాం
>
> మహబూబ్‌నగర్ గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో
>
> మంత్రులు మంత్రి పొన్నం, జూపల్లి కృష్ణారావు



మంత్రులు పొన్నం, జూపల్లి, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గౌడ సంఘం నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 3, ప్రభాతవార్త:** మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని 8లక్షల కోట్ల అప్పులపాలు చేసింది కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కాదా అని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కాలేదని, ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని తెలిపారు. అయినా కూడా ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అప్పులు కట్టడానికి మళ్లీ అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొన్నదన్నారు. పేదలకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తున్నదన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లో రూ.10లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా పథకం, మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలు అమలు చేశామన్నారు. ఇదే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కూడా ప్రారంభిస్తామని చెప్పారు. రాష్ట్ర ఖజానాకు కొల్లగొట్టి కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుడ్డద్దని చెప్పారు. బడుగు బలహీన వర్గాల గొంతు పార్ల మెంట్‌లో వినిపించాలంటే మహ బూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థిగా వంశీచంద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధు సూదన్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, అనిరుధ్‌రెడ్డి, గౌడ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన పొన్నం

తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. మహబూబ్‌నగర్ గౌడ సమ్మేళనం కార్యక్రమాని హాజరయ్యేందుకు వస్తున్న క్రమంలో నందిగామ స్టేజీ వద్ద నారాయణపేట ఆర్టీసీ బస్సు ఎక్కారు. ఈ సందర్భంగా ప్రయాణికులతో ముచ్చటించారు. ఫ్రీ బస్సు ఎలా ఉంది..అందరికి ఉపయోగంగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మరో మూడువేల కొత్త బస్సులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం రాయికల్ వద్ద టోల్‌గేట్ వద్ద బస్సు దిగిపోయారు. మంత్రి వెంట ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

# విప్లవ పార్టీలు ఏకం కావాలి

### కారు చీకట్లో కాంతిరేఖ ప్రజాపంథా మాస్‌లైన్

### మోడీ చేతుల్లోంచి దేశాన్ని రక్షించుకోవాలి

### మాస్‌లైన్ బహిరంగసభలో వక్తలు

**ఖమ్మం, మార్చి 3, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** దేశంలోని వామపక్ష విప్లవ పార్టీలు ఏకం కావాలని సిపిఐయంయల్ ప్రజాపంథా మాస్‌లైన్ బహిరంగ సభ వేదికగా 3 విప్లవ పార్టీల అగ్ర నాయకులు ఆకాంక్షించారు. సిపిఐయంయల్ ప్రజాపంథా, పిసిసి, సిపిఐయంయల్‌ఆర్‌బి పార్టీలు రాజకీయ సైద్దాంతిక చర్చల తర్వాత సిపిఐయంఎల్ మాస్‌లైన్ పార్టీ పేరుతో ఒకే వేదిక మీదకు వచ్చాయని వారు పేర్కొన్నారు. ఆదివారం ఖమ్మం నగరంలో ఆయా పార్టీల ఆవిర్భావ సభ రవన్న, సంతోష్‌రాణా మైదానంలో కెచ్చల రంగయ్య అధ్యక్షతన జరిగిన సభలో ప్రతిప్‌సింగ్, పోటు రంగారావు, సుభాష్‌దేవ్ తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ పరిపాలన నియంత పరిపాలనను కల్పిస్తుందని మోడీ చేతుల్లోంచి ఈ దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. సిపిఐయంయల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలో కమ్యూనిస్టు ప్రాధాన్యం తగ్గుతుంది అనుకుంటున్న తరుణంలో అనేక రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాలు నడుపుతున్న మూడు కమ్యూనిస్టు పార్టీలు ఏకమై మాస్‌లైన్ పేరుతో ముందుకు రావడం కారు చీకటిలో కాంతిరేఖ వంటిదని అన్నారు. విప్లవోద్యమాల నిర్మాణం కోసమే ఈ పార్టీ ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. రామరాజ్యం అంటే రైతుల్ని హింసించేది కాదని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కమ్యూనిస్టు పార్టీలన్ని ఏకంకాక తప్పదని ఆయన పేర్కొన్నారు. బహిరంగ సభలో మాస్‌లైన్ నేత ప్రతిప్‌సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ ఐక్యతకు ముందు గతంలో జరిగిన ఓ పెద్ద తప్పిదాన్ని విప్లవ పార్టీలు గుర్తించాయని దాన్ని సరిచేసేందుకు భవిష్యత్తులో బలమైన విప్లవోద్యమ నిర్మాణం కోసం ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ఖమ్మంలో విప్లవ పార్టీల ఐక్యత మహాసభ జరగడం సంతోషకరమని ఆయన అన్నారు. ఈ ప్రాంతం ప్రజా పోరాటాలకు వేదికగా నిలిచిందని ఠాగూర్ అన్నారు. సిపిఐ, ఆ తర్వాత సిపియం ఏర్పడిందని సిపియం నుంచి నాగిరెడ్డి, కొల్ల వెంకయ్య, సంద్ర పుల్లారెడ్డి వచ్చిన తర్వాత రానురాను విప్లవ పార్టీలు బలహీన పడ్డాయని అన్నారు. మొదటి సారి విప్లవ పార్టీలు కలిసి అతి పెద్ద కమ్యూనిస్టు పార్టీగా అవతరించాలనే లక్ష్యంతో సభలు నిర్వహిస్తున్నామన్నారు. బిజేపికి ప్రత్యామ్నయంగా ఇండియా వేదిక వస్తుందని ఇది అధికారానికి ప్రత్యామ్నయంకానే కాంగ్రెస్ బిజేపి సిద్దాంతాలకు ప్రత్యామ్నయం కాదన్నారు. బహిరంగ సభకు ముందు భారీ ప్రదర్శన నిర్వహించారు. సభలో సంజయ్‌సింఘీ సిపిఐయంయల్ నుంచి సుభాష్‌దేవ్ ఆర్ఐ నుంచి దినేష్‌గుహాయ్, పిసిసి నుంచి కెజి రామచంద్రన్, ప్రజాపంథా కె.రమ, గుమ్మడి నర్సయ్య, ఆర్.చంద్రశేఖర్, పూజారి, జీవన్‌కుమార్ తమిళనాడు రవిబాబు, కేరళ ప్రవీణ్‌నదీన్ తదితరులు పాల్గొన్నారు.

## నా భర్త బెట్టింగ్‌లు మానాలి ..

## మా అక్క కుమారుడికి ఐఐటి సీటు రావాలి

### మేడారం హుండీలో ప్రత్యక్షమైన ఓ భక్తురాలి చీటీ

### ఆశ్చర్యపోయిన అధికారులు, పూజారులు

**మేడారం, ప్రభాతవార్త :** మేడారం హుండీల లెక్కింపులో మరొక కలకలం రేపింది. కోట్లాది మంది భక్తులు తాము కోరిన కోరికలను తీర్చాలని దేవతలను కోరి హుండీల్లో మొక్కుల రూపంలో కానుకలు, బంగారం, బియ్యం, పసుపు, కుంకుమలు, ఇంకా ఇతర వస్తువులు వదులుతారని విన్నాం. కానీ లక్షలాది మంది భక్తుల్లో ఓ మహిళా భక్తురాలు దేవతలను ఓ విచిత్ర కోరిక కోరింది. భక్తుల రద్దీలో ఓ చీటిపై రాసి హుండీలో వదిలింది. హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలో నాలుగు రోజులుగా హుండీలలో కానుకల లెక్కింపు జరుగుతుంది. ఎరుపురంగు కాగితంపై ఈ విధంగా రాసింది. నా భర్త బెట్టింగ్ మాని వేయాలి, మా అక్క కుమారుడు ఐఐటీలో ర్యాంకు సాధించాలి సీటు రావాలని కోరింది. ఈ రెండు కోరికలను మన్నించి దీవిస్తే మా కుటుంబాలు సమస్యలు లేకుండా చల్లంగా ఉంటాం. వచ్చే మహాజాతరకు ఈ మొక్కును చెల్లిస్తాం. అని లేఖలో రాయడం హుండీల లెక్కింపులో బయట పడడం సంచలనం కలిగించింది. అధికారులు, పూజారులు ఆశ్చర్యపోయారు. ఈ విషయం వెలుగులోకి రావడంతో ఎన్నో కుటుంబాలలో కలకలం కలిగించింది. రెండవ దఫాగా కానుకల లెక్కింపులో దొంగ నోట్లు బయట పడి కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా చీటీలో ఓ మహిళ భక్తురాలు కోరిన కోరికను దేవతలు తీర్చాలని కలకలం రేపింది. నాలుగవ దఫాగా హుండీలో ఏమీ రానుందో అనే విధంగా అందరు ఎదురుచూస్తున్నారు.

## 'షరతులు వర్తిస్తాయి' ట్రైలర్ రిలీజ్


చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి.. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా , డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈసినిమా ఈనెల 15న విడుదలకానుంది.. ఈ నేపథ్యంలో ఆదివారం ట్రైలర్‌ను రిలీజ్ చేశారు.. కార్యక్రమంలో నటుడు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ, తాను ఇండస్ట్రీలోకి వచ్చి 20 ఏళ్లు దాటిందని, ఇన్నేళ్లకెరీర్‌లో ఈచిత్రంతో నాకొక మంచి అవకాశం లభించిందన్నారు. ఇందులో శంకరన్న అనే పాత్రలో నటించినట్టు తెలిపారు. చిత్ర నిర్మాత డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు మాట్లాడుతూ, ఒక మంచిసినిమాతో మా సంస్థ లాంచ్ అవ్వటం హ్యాపీగా ఉందన్నారు.. మా ప్రొడక్షన్‌కు ఒక లాంగ్ రన్ ఉండాలని ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. దర్శకుడు కుమారస్వామి మాట్లాడుతూ, సినిమా




అనేది ఆర్ట్ బిజినెస్ అని, ఇందులో మంచి పాయింట్‌తో పాటు కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటాయని తెలిపారు. ఇది ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా అని అన్నారు.. కార్యక్రమంలో హీరోయిన్ భూమి శెట్టి, హీరో చైతన్యరావు మాట్లాడుతూ, ట్రైలర్ అందరికీ నచ్చిందని భావిస్తున్నామన్నారు. అందరూ చూడాల్సిన సినిమా అని అన్నారు.మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వాళ్ల జీవితాల్లో ఉండే సంతోషాలు, బాధలు, అన్ని ఎమోషన్స్ ఈ కథలో ఉంటాయని, మన మధ్య జరుగుతున్న కథలా ఉంటుందన్నారు.

## విజయ్ దేవరకొండ 'ఫ్యామిలీ స్టార్' టీజర్ డేట్


స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా టీజర్ రిలీజ్ డేట్‌ను ఫిక్స్ చేశారు.. ఈసినిమా టీజర్‌ను మార్చి 4న సోమవారం సాయంత్రం విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఫ్యామిలీ స్టార్ టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేశారు.. విజయ్ దేవరకొండ సరసన మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది... ఈసినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు.. హోల్‌సమ్ ఎంటర్‌టైనింగ్ డైరెక్టర్ పరశు రామ్ పెట్ల రూపొందిస్తు న్నారు. ఈచిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వాసు వర్మ వ్యవహరి స్తున్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకు రాబోతున్నామని తెలిపారు.. మరో నెలరోజుల టైమ్‌మాత్రమే ఉండటంతో ప్రమోషన్ యాక్టివిటీస్‌ను వేగవంతం చేశారు.. ఇప్పటికే ఈసినిమా టైటిల గ్లింప్స్, పోస్టర్లు, లిరికల్ సాంగ్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. ఇవన్నీ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించిన ఫ్యామిటీ స్టార్ సినిమా సూపర్ హిట్ కానుందనే సంకేతాలు ఇస్తున్నాయి.




## విక్రమ్2 లోకి జాతీయ అవార్డు గ్రహీత



కోలీవుడ్ స్టార్ హీరో విక్రమ్ వరుస చిత్రాలతో అలరిస్తున్న సంగతి తెలిసిందే.. తన తదుపరి చిత్రంగా తంగలాల్ మూవీలోనటిస్తున్నారు. స్టార్ డైరెక్టర్ పా .రంజిత్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈక్రేజీ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. .ఇదిలా ఉండగా, విక్రమ్ తన 62వ చిత్రాన్ని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే., చిన్నా చిత్రానికి దర్శకత్వం వహించిన ఎస్‌యూ అరుణ్ కుమార్ ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి అప్‌డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రంలో నేషనల్ అవార్డు గ్రహీత సూరజ్ వెంజరమూడు కీలకపాత్రలో కన్పించనున్నారు.. ఇదే విషయాన్ని పోస్టర్‌ద్వారా వెల్లడించారు. ఎస్‌జె సూర్య ఈచిత్రంలో మరో కీలకపాత్రలో కన్పించ నున్నారు. హెచ్ఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.



## అందాల వేదిక

నందమూరి కళ్యాణ్‌రామ్ మూవీ విజయదశమిలో హీరోయిన్‌గా పరిచయమైన అందాల ముద్దుగుమ్మ వేదిక. ఇండస్ట్రీలో అడుగుపెట్టి దాదాపు 20 ఏళ్లు అవుతోంది.. ఇప్పటికీ అమ్మడు జోరు కొనసాగుతూనే ఉంది అందాల ఆరబోతలో ఏ మాత్రం తగ్గేది లేదంటూ నిరూపిస్తోంది.. ఇటీవల కన్నడ, మలయాళ భాషల్లో బిజీ అయ్యింది.. అయితే సోషల్ మీడియా ద్వారా అంతకు మించి. .అన్నట్టుగా ఫోటోలను షేర్ చేసింది.. తాజాగా షేర్ చేసిన ఫొటోలు అభిమానులను చూపుతిప్పు కోవనివ్వటం లేదు.. అందాల సోయగాల వేదిక..అన్నట్టు ఫొటోలకు ఫోజులిచ్చింది.. అందంతో పాటు మతిపోగొట్టే ఫిజిక్‌తో ఫ్యాన్స్ ఫిదా అయ్యేలా చేసింది.




## అలా ఉంటే వదులుకోను

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. యానిమల్ చిత్రం విడుదల తర్వాత సూపర్‌హిట్ అయిన తర్వాత బాలీవుడ్‌లో కూడ మోస్ట్‌వాంటెడ్ హీరోయిన్స్ జాబితాలో చేరింది.. ప్రస్తుతం చేతి నిండా సినిమాలు ఉన్న ఈ భామ బాలీవుడ్‌కుచెందిన మీడియా సంస్థతో మాట్లాడింది... పలు ఆసక్తికరమైన విషయాలు వెల్లడించింది.. పుష్ప2లో తన పాత్ర బాధ్యత మరింత పెరిగిందని పేర్కొంది.. సినిమా ఎంపికకు సంబంధించిన విషయాలను ప్రస్తావించింది. సినిమాల ఎంపికలో రష్మిక తీసుకునే జాగ్రత్తలపై స్పందిస్తూ.. మొదట నేను స్క్రిప్టు పూర్తిగా వింటానని, స్క్రిప్టు నచ్చిన తర్వాత నాపాత్ర కచ్చితంగా ప్రాముఖ్యత ఉండాలని పేర్కొంది. స్టార్ హీరోల సినిమాల్లోఫుల్ ప్రయారిటీ కష్టమని, అయితే కథలోనా పాత్ర కచ్చితంగా ప్రాముఖ్యతను కలిగి ఉండాలని కోరుకుం టానని తెలిపింది. స్క్రిప్టు బాగుండి, నాపాత్రకు ప్రాముఖ్యత ఉండటం ద్వారా సినిమాకు ఒకే చెబుతానని పేర్కొంది కొన్ని సార్లు అయినా నేను చేసే సినిమాల ద్వారా సోషల్ మెసేజ్ ఇచ్చే విధంగా ఉండాలని కోరుకుంటానని తెలిపింది.. ఒక వేళ మూడ్ కూడ నాకు అనుకూలంగా ఉంటే కచ్చితంగా ఆసినిమాను వదులుకోను అన్నట్టు పేర్కొంది.


## జపాన్‌లో రిలీజ్ ప్లాన్‌కు సన్నాహాలు

ఈ ఏడాదిలో విడుదలకానున్న పాన్ ఇండియా మూవీల్లో పుష్ప 2 ది రూల్.. ఒకటి.. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప పాత్రలో పవర్‌ప్యాక్డ్ నటనకు జాతీయ అవార్డు అందుకున్న సంగతి తెలిసిందే.. దేశం మొత్తం ఈ క్రేజీ సీక్వెల్ కోసం వెయిట్ చేస్తోంది.. ఇందులో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది. ప్రస్తుతం క్రంచీ రోల్ అనిమే అవార్డుల కోసం టోక్యోలో ఉన్నారు.. ఒక బాలీవుడ్ మీడియా పోర్టల్‌తో మాట్లాడుతూ,నటి పుష్ప2 జపనీస్ విడుదల గురించి అప్‌డేట్ ఇచ్చింది.. జపాన్ నుంచి అభిమానులకు నేను ఒక విషయం చెప్పాలను కుంటున్నానని ,వానస్తవానికి మేం పుష్ప2 ను జపాన్‌లో విడుదల చేయవచ్చని తెలి పింది.. దాని ఒరిజినల్ వెర్షన్ విడుదలైన అదే రోజున ఆగస్టు 15న అందుకు సం బంధించి చర్చలు జరుపుతున్నామని తెలిపింది.. ఇది భారీగా ఉంటుందని పేర్కొం ది.. కాగా ఈచిత్రానికి సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.



## వచ్చేస్తోంది.. వచ్చేస్తోంది...

ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ సోషల్‌మీడియాలో ఇంట్రెస్టింగ్ పోస్ట్‌ను షేర్ చేసింది.. వచ్చేత్తాంది.. వచ్చేత్తాంది.. సోమవారం ఉదయం 11 గంటలకు సంథింగ్ ఎగ్జైటింగ్ అంటూ పేర్కొంది.. అస్సలు మిస్ అవ్వద్దు అని పేర్కొంది. అసలు కొత్త చిత్రం అనౌన్స్‌మెంట్ లేదా తండేల్‌మూవీ అప్‌డేట్ అయ్యేఅకాశాలున్నాయని తెలిసింది. అక్కినేని నాగచైతన్య ప్రధాన పాత్రలో చందూ మొం డేటి దర్శకత్వంలో తెర కెక్కుతున్నచిత్రం తండేల్ ..రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈచిత్రానికి సంబం ధించిన ప్రచార చిత్రాలు రిలీజై ప్రేక్షకులను, అభి మానులను విశేషంగా ఆకట్టు కుంటున్నాయి. ఈచిత్రా నికి సంబంధించి ఫస్ట్ సింగిల్ లేదా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్‌పై అప్‌డేట్ ఉండేఅవకాశం ఉందని తెలుస్తోంది. సోమవారం పూర్తి క్లారిటీ రానుంది.. సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



## ఖాన్‌లతో రామ్‌చరణ్ డ్యాన్స్

గుజరాత్ జామ్‌నగర్‌లో అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలు ఒకింత మ్యాజిక్ చేస్తున్నాయి.. ఆ వేదిక వద్ద చాలా మ్యూజికల్ మూమెంట్స్‌ను స్టార్ల అభిమానులు ఆస్వాదిస్తున్నారు. ఖాన్‌ల త్రయంలో సల్మాన్, షారూక్, అమీర్ కలసి ఆర్ఆర్ఆర్ లోని నాటు..నాటు పాటకు స్టెప్పులేసిన వీడియోలు, ఫొటోలు వైరల్ అయ్యాయి.. ఒక సౌత్ సినిమా పాటకు వీరంతా అంబానీ పెళ్లిఒల



ప్రాధాన్యత నివ్వటం చర్చనీయాంశమైంది. తాజాగా నాటు నాటు.. దరువులకు నృత్యంచేయటానికి బాలీవుడ్ దిగ్గజాలు షారూక్, సల్మాన్, అమీర్‌ఖాన్‌లతో కలిసి వేదికపైకి వచ్చిన రామ్‌చరణ్ ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.. వీరంతా కలిసి నాటు నాటు.. పాటకు హుక్‌స్టెప్ వేసి అదరగొట్టారు. ఆహుతుల్లో జోష్ నింపారు..

## 'భీమా' అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది: గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ తాజా చిత్రం భీమా... ఈసినిమాకు ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ నిర్మించారు. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. మార్చి 8న శివరాత్రి పండుగ సందర్భంగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యం



లో హన్మకొండ వరంగల్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో గోపీచంద్‌మాట్లాడుతూ, భీమా చిత్రం అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. నిర్మాత రాధామోహన్ గారికి ధన్యవాదాలు అనాననరు.. సినిమా ఇంత బాగా రావటానికి కారణం అయనే అని, చాలా గ్రాండ్‌గా నిర్మించారని తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు ఏ.హర్ష, హీరోయిన్ మాళవిక శర్మ, డైలాగ్ రైటర్ అజ్జు మహంకాళి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, నిర్మాత కెకె రాధామోహన్ తదితరులు మాట్లాడారు.

## మలయాళం 'ప్రేమలు' తెలుగు ట్రైలర్

2024లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన మలయాళ చిత్రం ప్రేమలు.. బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. ప్రేక్షకులతోపాటు విమర్శకుల ప్రశంసలు పొందింది.. హృదయాన్ని హత్తుకునే ప్రేమ కథాంశంతో తెరకెక్కింది.. సినిమా స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులుఅద్భుతమని మెచ్చుకుంటున్నారు.. తెలుగు ప్రేక్షకులు సైతం ప్రేమలు..చిత్రం చూసి చాలా బావుందని అభినందిస్తున్నారు. ఈనేపథ్యంలో పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి తనయుడు ఎస్ఎస్



కార్తికేయ డిస్ట్రిబ్యూషన్ రంగంలోని అడుగుపెట్టటమే కాకుండా ప్రేమలు..చిత్రాన్ని తెలుగులోవిడుదల చేస్తున్నారు. మార్చి 8న ఈచిత్రం తెలుగులోరిలీజ్ కానుంది.. ఈక్రమంలో మేకర్స్ ట్రైలర్‌ను ఆవిష్కరించారు.. ఫన్ రైడర్‌గా అన్పిస్తున్న ప్రేమలు. ట్రైలర్ చూస్తుంటే సినిమా మరింత వినోదాత్మకంగా మార్చిన 8న అలరిస్తోందని అన్పిస్తోంది. భావన స్టూడియోస్‌తోపాటు పహాద్ ఫాజిల్, దిలీష్ పోతన్ , శ్యామ్ పుష్కరణ్ వంటి వారుకూడా నిర్మాణంలో భాగమయ్యారు..

## రూ.50 కోట్ల క్లబ్‌లోకి...

యామి గౌతమ్, ప్రియమణి, రాజ్ అర్జున్ ప్రధాన పాత్రల్లో ఆదిత్య సుహాస్ జంభ దర్శకత్వం వహించిన చిత్రం 'ఆర్టికల్ 370'.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలైంది. ఈచిత్రం తాజా గా మరో 5.25 కోట్ల వసూళ్లు రాబట్టు కుంది...దీంతో ఇప్పటివరకూ 47.19 కోట్ల వసూళ్లు రాబట్టుకుంది.. తాజాగా ఆదవారంతో రూ.50 కోట్ల క్లబ్‌లోకి చేరింది... పూల్వామా దాడి జరిగిన అనంతరం జమ్మూకశ్మీర్‌కు స్పెషల్ స్టేటస్‌ను ల్పించే విధంగా ఆర్టికల్ 370ను రద్దుచేసే అంశంపై సినిమా తెర కెక్కింది.జియో స్టూడియోస్ , బి62 స్టూడియోస్ బ్యానర్లపై నిర్మితమైంది.. ఈచిత్రంలో స్కంద్ సంజీవ్ ఠాకూర్, వైభవ్ తత్వఆడి , అరుణ్ గోవిల్, కిరణ్ కర్మాకర్ కీలకపాత్రల్లో నటించారు.



# అంతర్జాతీయ వేదికపై 'ఆమె' కథ!



టీచర్ అబ్బాయిలు మా ఫొటోలు తీస్తున్నారు' పరుగెత్తుకుంటూ వచ్చి ఫిర్యాదు చేసిందో అమ్మాయి. దానికి టీచర్ ఇచ్చిన సలహా..అబ్బాయిలతో మీకేంటి పని? అనవసర తలనొప్పులు తెచ్చుకోకుండా మీ హద్దుల్లో ఉండండనే! పైగా దుస్తులు ఎలా వేసుకోవాలి. ఆడపిల్లలంటే ఎలా ఉండాలన్న దానిపై క్లాస్ తీసుకుంటుంది. **ఇక ఇంటికొస్తే..** కాస్త ఆలస్యమైతే ఎందుకింత లేటైందంటూ ఆరా తీసే అమ్మ స్నేహితులెవరు? ఎవరితో మాట్లాడుతున్నావంటూ చిన్న సైజు గూఢచర్యమే చేస్తుంది. బాగా చదువు. మార్కులు తక్కువొస్తే మీ నాన్నతోపాటు ఇంట్లోవాళ్లంతా నేన్నే అంటారు అని పోరుతుంది. **మరి ఆ అమ్మాయి..?** టీనేజీ, బలవంతంగా రద్దే సంప్రదాయాలు ఒకవైపైతే ప్రేమో, ఆకర్షణో తెలియని వింత అనుభూతి మరోవైపు. ఎవరితో పంచుకోవాలో తెలియదు. ఏదో తెలుసుకోవాలనే ఆసక్తి. ఆడగాలంటే భయం. ఆ చిరాకు కోపం దాయలేక, బయటపెట్టలేక అనుభవించే సంఘర్షణ..దీన్నే కథావస్తువుగా తీసుకున్నారు సుచి తలాటి. తన ఫీచర్ సినిమా' గర్ల్స్ విల్ బి గర్ల్స్ ద్వారా టీనేజీ అమ్మాయిలు వాళ్ల ఎదుర్కొనే పరిస్థితులను చూపించారు. అయితే దీనిలో ఆవిడ అమ్మాయి కోణమే కాదు.. ఆమె తల్లి పడే సంఘర్షణపైనా దృష్టిపెట్టారు. తాజాగా ఈ చిత్రం 'సన్‌డాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరవడమే కాదు. ఆడియన్స్ అవార్డునీ అందుకుంది. దర్శకురాలిగా సుచీకీ మంచి పేరును తెచ్చిపెట్టింది. సుచీ తలాటీది గుజరాత్‌లోని మధ్యతరగతి కుటుంబం. ఇంగ్లీష్ లిటరేచర్‌లో డిగ్రీ,సోషల్ కమ్యూనికేషన్స్‌లో పిజి డిప్లొమా చేసిన ఆమె రచయిత కావాలనుకున్నారు. కానీ తర్వాత సినిమా రంగంవైపు ఆకర్షితురాలయ్యారు. యాడ్ ఫిల్మ్‌లే వగైరా చేశారు. అమెరికన్ ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ నుంచి ఫైన్ ఆర్ట్స్‌లో మాస్టర్స్ పూర్తిచేసి, ఫ్రీలాన్సర్‌గా కెరియర్ ప్రారంభించారు. బ్రూక్లిన్ ఫిల్మ్ మేకర్స్ కలెక్టివ్‌లో స్థానం సంపాదించి, పలు షార్ట్ ఫిల్మ్‌కి పనిచేశారు.




వలసలు, లింగ సమానత్వం, జాతి వంటి అంశాల చుట్టూనే ఆమె కథలు తిరుగుతాయి. సుచి దర్శకత్వం వహించిన 'ఎ పీరియడ్ పీస్', 'మే అండ్ ఆష్' అంతర్జాతీయంగా పలు పురస్కారాలూ అందుకున్నాయి. తాజా 'గర్ల్స్ విల్ బి గర్ల్స్'కీ అంతర్జాతీయ అవార్డు దక్కింది. అంతేకాదు, సినిమాలో ప్రధాన పాత్ర పోషించిన ప్రీతీ పాణిగ్రాహి కూడా యాక్టింగ్‌లో స్పెషల్ జ్యూరీ అవార్డు అందుకుంది. బాలీవుడ్ నటి రిచా చద్దా భర్తతో కలిసి దీన్ని నిర్మించింది. అన్నట్టూ ఈ సినిమాకి పనిచేసిన వారిలో ఎక్కువశాతం మహిళలే.

# సమానత్వంతో సంపద సృష్టి ..

**అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..**

పది లక్షల కోట్ల రూపాయలు.. ఇంత సంపదని మనందరం పంచుకోవచ్చు. అసలు ఇదేంటి.. ఇంతకంటే వేల రెట్ల సంపదే ఉంది. దీనికోసం 2030 వరకూ ఆగితే చాలు. అయితే 'ఒక షరతు! అంత డబ్బు తీసుకోవాలంటే ముందుగా మీరు కొంత పెట్టుబడి పెట్టాలి. ఇదేం తిరకాసు అనుకోవద్దు. మీరు పెట్టగలిగిందే మీ చేతుల్లో ఉన్నదే! చేయాలినసందల్లా.. ఆడపిల్లల విషయంలో సమానత్వం చూపిస్తూ..అవకాశాలు అందుకొనేలా చేస్తేచాలే. సంపదకీ, అమ్మాయిల అవకాశాలకీ సంబంధం ఏంటీ అనేగా అనుమానం. అదెలాగో తెలుసుకోవలంటే మహిళా దినోత్సవం సందర్భంగా ఐరాస ఈ ఏడాది ప్రకటించిన థీమ్ ఇన్వెస్ట్ ఇన్ విమెన్-యాక్సిలరేట్ ప్రోగెస్ గురించి తెలుసుకుందాం..

ఏటా రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడేవాళ్ల లెక్క తీస్తే 47 శాతం మంది ఆడవాళ్లే ఉంటారు. ఎందుకో తెలుసా? కార్లలోని సీట్ బెల్లులు పరీక్షించేటప్పుడు సగటు మగవాళ్ల దమ్మీని పెట్టి దానిపైనే ప్రయోగాలు చేస్తారు కాబట్టి. అంతెందుకు సెల్‌ఫోన్లు.. మగవాళ్ల చేతుల్లో అమరినట్టు మనకు అమరవు. ఎందుకంటే.. ఇవేమీ మహిళల్ని దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేయలేదు కాబట్టి. జనాభాలో సగం ఉన్నా.. మగవాళ్ల కోసం మాత్రమే డిజైన్ చేసిన ప్రపంచం ఇది అంటారు. ఇన్‌ఇజిబుల్ విమెన్ పుస్తకాన్ని రాసిన కరోలిన్ క్రియాడో. కానీ ఈ పరిస్థితిల్లో మార్పు వస్తే? కుటీర పరిశ్రమల్లో ఆడవాళ్లకు అవకాశాలు పెంచినా చాలు.. 2030 నాటికి రూ.పది లక్షల కోట్ల సంపదని సృష్టించవచ్చని గేట్స్ ఫౌండేషన్ అధ్యయనం చెబుతోంది. ఇక చదువు, ఉద్యోగాలు, యవసాయం, ఆరోగ్యం.. వీటిల్లోనూ సమాన అవకాశాలు, ప్రోత్సాహం దొరికితే ఆ సంపదని ఊహించను కూడా ఊహించలేం కావాలంటే మీరే చూడండి.

**హైస్కూల్ చదివినా..** 10 శాతం జిడిపి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో.. ప్రతి ఐదుగురు ఆడపిల్లల్లో ఒకరు ఐదో తరగతి కూడా పూర్తి చేయకుండానే చదువు మానేస్తున్నారు. ఏడుగురిలో ఒకరు 15 ఏళ్ల నిండకుండానే పెళ్లి పీటలు ఎక్కుతున్నారు. దీనికితోడు కొవిడ్, యుద్ధం, పర్యావరణ ప్రతికూలతలు ఈ పరిస్థితిని ఇంకా దిగజారుస్తూ, రానున్న కాలంలో 34 కోట్లమంది ఆడపిల్లల్ని కఠిన పేదరికంలోకి నెట్టేస్తున్నాయి. అలా కాకుండా వాల్లు హైస్కూల్ చదువుని పూర్తిచేస్తే, ఆయా దేశాల జిడిపి 2030 నాటికి 10శాతం పెరుగుతుందని యూనిసెఫ్ చెబుతోంది. ఆరో తరగతి తర్వాత చదువు కొనసాగించే ప్రతి ఏడాదికీ అమ్మాయిల ఆర్థిక ప్రగతి 20 శాతం పెరుగుతుందని యూఎన్ విమెన్ సంస్థ చెబుతోంది. అంటే దేశ సంపద ఆడపిల్ల చదువుపై ఆధారపడ్డట్లేగా !




**వ్యవసాయంలో...** మన దేశం ఉత్పత్తి చేస్తున్న ఆహారంలో 80 శాతానికి కారకులు మహిళలే. 43 శాతం మహిళలు వ్యవసాయంలో కీలక పాత్ర వహిస్తున్నారు. కానీ ఆ భూమిపై కనీసం 13 శాతం మందికి కూడా హక్కులేదు. ఆడవాళ్లకు భూమిపై హక్కు, అగ్రి టెక్నాలజీ వంటి నూతన సాంకేతికతపై పట్టు, పెట్టుబడులు అందిస్తే చాలు. మగవాళ్ల కంటే 30 శాతం అధిక దిగుబడులు వస్తాయనీ, ఆహార భద్రత 20 శాతం పెరుగుతుందనీ ఐరాస ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ నివేదికలు చెబుతున్నాయి.

**ఆరోగ్యంపై పెట్టుబడి పెడదాం...** 99 శాతం మాతృత్వ మరణాలు అభివృద్ధి చెదుతున్న దేశాలోనే ఉండటం బాధాకరమైన విషయం. గర్భ నిరోధక మాత్రలు, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో లేక ఏటా 7.3 కోట్ల మంది అవాంఛిత గర్భాల బారి పడుతున్నాయి. వాళ్లలో అత్యధికశాతం అసురక్షిత గర్భస్రావాలు చేయించుకుంటున్నారు. అదే ఆర్థికంమగా వెనకబడిన దేశాల్లో కాంట్రాసెప్టివ్ విధానాలు అందుబాటులోకి తీసుకొస్తే 60 శాతం అవాంఛిత గర్భాలు తగ్గుతాయట. అలాగే శానిటరీ నాప్కిన్లు అందుబాటులోకి వస్తే ఆడపిల్లల్లో అక్షరాస్యత శాతం పెరుగుతుంది.అవి అందుబాటులో లేకపే ప్రతి ఐదుగురిలో ఒక ఆడపిల్ల చదువు మానేస్తోంది. ఇలా ఆడవాళ్ల ఆరోగ్యంపై పెట్టిన ప్రతి రూపాయీ.. 2040 నాటికి 1300 కోట్ల రూపాయల సంపద రూపంలో వెనక్కి వస్తుందట.

**పనికి విలువ కడదాం...** ఇన్‌విజిబుల్ లేబర్ అంటే కంటికి కనిపించని శ్రమ మన ఆడవాళ్లది. ముఖ్యంగా ఇంటి పని. ఎంత చేసినా ఈ శ్రమకి గుర్తింపు ఉండదు. కానీ ప్రపంచ ఎకానమీలో తొమ్మిది శాతం వాటా ఈ కేర్ ఎకానమీది అంతర్జాతీయ లేబర్ ఆర్గనైజేషన్ అభిప్రాయం ప్రకారం ఈ కేర్ ఎకానమీ విలువని గుర్తించగలిగితే..2030 నాటికి 29.9 కోట్ల ఉద్యోగాలు వస్తాయట. అందులో 78 శాతం ఆడవాళ్లకే చెందుతాయి.


# జ్ఞాపకశక్తిని పెంచే వేరుశనగ



**ప్రయాణాల్లో పల్లీలు తింటుంటాం. ఇవి రుచిగానూ ఉంటాయి, ఆరోగ్యాన్నీ ఇస్తాయి.** వేరుశనగపప్పుల్లో కాల్షియం, ఐరన్, కాపర్, ఫోలేట్, భాస్వరం, మాంగనీస్, మెగ్నీషియం, బి1, బి3,బి6 ఇ-విటమిన్లు ఉన్నాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను, రక్తంలో చక్కెర స్థాయిని తగ్గిస్తాయి. గుండె జబ్బులను నిరోధిస్తాయి. జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తాయి. వీటిలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లు, ఫాటీ యాసిడ్స్ చర్మాన్ని సంరక్షిస్తాయి. పల్లీల్లోని పోలీ, మోనో ఆన్‌శాచ్చురేటెడ్ పాట్స్ విటమిన్ బి3లు మొదడును ఆరోగ్యంగా ఉంచుతాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. వయసు రీత్యా వచ్చే అల్జీమర్స్ లాంటి సమస్యలను కూడా తగ్గిస్తాయని పరిశోధనల్లో తేలింది. మూడ్స్‌ను క్రమబద్ధంచేసి, యాంటీడిప్రెసెంట్లుగా పనిచేసే ఎమినో యాసిడ్స్ పల్లీలు అందిస్తాయి. వాటివల్ల ఆందోళన తలెత్తదు.

వేరుశనగ ప్రొటీన్లు ఉన్న ఆహారం అయినందున ఆకలి తీరుతుంది. ఇంకా ఇంకా తినాలన్న భావన లేక సంతుష్టి కలుగుతుంది. దాంతో బరువు పెరగరు. రోజూ గుప్పెడు పల్లలు తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలెన్నో అందుతాయి. అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు. పల్లీలను వేయించి తింటే మరింత రుచిగా ఉండే మాట నిజం కానీ వీటిని ఉడికించి లేదా నానబెట్టి తినడమే మంచిది. మొలకలు వచ్చాక తింటే మరీ శ్రేష్టంవీటికి కొంచెం బెల్లం జతచేసి తింటే పైత్యం చేయదు. ఇన్ని లాభాలు చేకూర్చే పల్లీలను తగిన మోతాదులో తినమంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఇవి బాదం, జీడిపప్పులంత ఖరీదు కాదు కనుక అందరికీ ఒదుబాటులో ఉంటాయి.

# తడి స్పాంజితో తాజాగా !



మేకప్ సరిగా వేసుకోకపోతే ముఖంపై గీతలు కనిపిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. **అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించమంటున్నారు నిపుణులు.**

★ ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృతకణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిసిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది.

★ ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కీన్సలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి.

★ నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి.

★. ఈ కాలంలో పెదాలు పొడిబారి పగులుతుంటాయి. ఆ ఇబ్బంది లేకుండా తరచూ లిప్‌బామ్ రాసుకోవాలి. పంచదార, తేనె కలిపి రుద్దితే మృతచర్మం పోతుంది. ఆపై వేసే లిప్‌స్టిక్. మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది.

# పూలు లేని పుష్ప గుచ్ఛాలు

పెళ్లి, పదోన్నతి లాంటి శుభ సందర్భాల్లో ఫ్లవర్ బొకె ఇస్తాం! కానీ అవి కొద్ది సేపటికే వాడి పోతాయి. అలాగని నోరూరిస్తున్నాయి! నచ్చితే మీరూ ప్రయత్నించండి.























# కైలాసంలో సమాధానం ..



పార్వతీదేవి సమేతమై ఉన్న పరమేశ్వరుడికి నమస్కరించి వెనువెంటనే జరిగిన ఘోరం గురించి తెలిపారు. కుంభీపాక నరకం ఉన్నట్లుండి స్వర్గధామంగా మారి పోయిందని, దానికి కారణమేమిటో తెలియడం లేదని, పాపులంతా అలా స్వర్ణసుఖాలను అనుభవించటం ధర్మవిరుద్ధం కదా అని తెలిపారు. శివుడు వారి మాటలను విని..చిరునవ్వు నవ్వి.. దీనిలో వింత ఏమీ లేదు. నరకకూపం దగ్గరకు దూర్వాసుడు వెళ్లి లోనికి తొంగి చూసిన సమయంలో ముని నుదటి మీద ఉన్న మూడు విభూతి రేఖల్లోని కొన్ని అణువులు కెళ్లి ఆ కూపంలో పడ్డాయి. ఆ పవిత్ర అనువుల ప్రభావమే ఇది అని చెప్పారు. ఆ సమయంలోనే కుంభీపాక కూపంలో పడి ఉన్న ప్రాణి కోటి అంతా ద్వ విమానం అధిరోహించి కైలాసం చేరుకున్నారు. భరదగణాలు అనే పేరుతో ఇప్పటికీ వారక్కడే ఉంటున్నారు. పరమేశ్వరుడు ఆ కుంభీపాక కూపాన్ని పితృదేవతలకు పనికి వచ్చే ఉత్తమ తీర్థంగా మార్చారు. ఆ తీర్థం పక్కనే శివపర్వాతుల మూర్తులను ప్రతిష్ఠించమని చెప్పి ఆ మూర్తులు పూజలందు కుంటారని, ఆ ప్రాంతం పితృతీర్థంగా మారిపోతుందని చెప్పాడు. యముడు చేసేదిలేక పితృలోకానికి చాలా దూరంగా మళ్లీ ఒక కొత్త కుంభీపాక నరక కూపాన్ని నిర్మించి పరిసరాలకు విభూతి ధరించిన శివభక్తులెవరూ రాకుండా కట్టడి చేశాడు. విభూతిలోని కొన్ని కణాలకే అంతటి మహత్తర శక్తి ఉందని ఈ కథ తెలుపుతోంది. అందుకే విభూతిని ధరించటం మనతో పాటు ఇతరులకు శుభాన్ని అందిస్తుంది.



ఆధ్యాత్మికం

# కిచెన్‌లో సహజసిద్ధమైన క్లీనర్లు..

కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు..ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే? ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెడంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించవచ్చుంటున్నారు. ఇంతకీ, ఏంటవి? రండి తెలుసుకుందాం..



★. కిచెన్ సింక్, ప్లాట్‌పామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని అమ్లగుణాలు సహకరిస్తాయి.

★ వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది.

★ ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయి నప్పుడు. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయోజనం ఉంటుంది.

★. బేకాంగ్ సోడా, నీళ్ల కలిపి పేస్ట్‌లా తయారుచేసు కోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరక లపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు..దుర్వాసనలూ మాయమవుతాయి.

★కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంటప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది.

★ అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది.



★. పాత్రలు మాడి పోయినా,. వాటిపై జిడ్డు మరకలైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి.

★ గాలి తగలడంవల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి.

★. బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన్ క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్.. వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు.

## రచనలకు ఆహ్వానం

మార్చినెల అనగానే **'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'** అని మనకందరికీ తెలిసిందే. మహిళలు అన్నిరంగాల్లో శరవేగంగా ముందుకు దూసుకెళ్తున్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, శాస్త్ర, సాంకేతిక, సైన్యం తదితర రంగాల్లో స్త్రీలు సాధిస్తున్న విజయాలు, ఎదుర్కొంటున్న సమస్యలపై రచనలు రాసి మాకు పంపండి. సొంతంగా రాసిన రచనలుగా ఉండాలి, కాపీ కొట్టినవిగా ఉండకూడదు. ఆసక్తిగల వారు వెంటనే పంపగలరు. **మా చిరునామా:** 'చెలి', వార్త, ఎడిటర్, 396, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్, తెలంగాణ.
ఈ మెయిల్ : cheli@vaartha.com

## రోడ్డుప్రమాదంలో రాబిన్‌మింజ్‌కు గాయాలు!



**అహ్మదాబాద్:** ఐపిఎల్ మినీ వేలంలో రూ.3.60 కోట్లతో గుజరాత్ జట్టులోకి వచ్చిన ఆటగాడు రాబిన్‌మింజ్ రోడ్డుప్రమా దానికి గురయ్యాడు. ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మరో వాహనం ఢీకొనడంతో ఆతడికి గాయాలయ్యాయని తండ్రిఫ్రాన్సిస్ మింజ్ తెలిపారు. గాయం మరీ తీవ్రమైందికాదని, ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడని ఆయన చెప్పారు. ఈప్రమాదంలో ఆతడి వాహనం ధ్వంసంకాగా మోకాలికి గాయాలయ్యాయి. జార్ఖండ్‌లోని గుమ్లాజిల్లాకు చెందిన రాబిన్ మింజ్ ఐపిఎల్‌లో ఆడనున్న తొలిగిరిజన క్రికెటర్‌గా నిలతిచాడు. ఎటమచేతి వాటం కలిగినీ వికెట్‌కీపర్ బ్యాటర్ దేశవాళీ టోర్నీల్లో దైకుడైన ఆటతో వెలుగులోకి వచ్చాడు. మాజీ కెప్టెన్ ధోనీకి కెరీర్ మొదట్లో శిక్షణ ఇచ్చిన చంచల్‌భట్టా చార్యదగ్గరే మింజ్ శిక్షణ పొందుతున్నాడు. 2023లో ఐపిఎల్ వేలంలో రాబిన్‌ను ఏజట్టుకూడా కొనుగోలుచేయలేదు. ఈ సీజన్‌లో ముంబయి, లక్నో, ఢిల్లీ, కోల్‌కత్తా జట్లు పోటీపడగా గుజరాత్‌జట్టు భారీ ధరకు దక్కించుకుంది. మాజీక్రికెటర్ రాబిన్ ఉతప్ప ఆతడిని ఎడమచేతివాటం పోలార్డ్ అని కొనియాడాడు.




## డబ్ల్యుటిసి పట్టికలో భారత్ టాప్!

**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2023–25 సైకిల్‌లో టీమిండియా మళ్లీ టాప్‌లోకి చేరింది. టీమిండియాఇంగ్లండ్‌తోజరిగే నాలుగో టెస్టు ఫలితంతో సంబంధం లేకుండా నంబర్‌వన్ ప్లేస్‌కు వచ్చింది. న్యూజిలాండ్ వేదికగా ఆసీస్‌కివీస్ జట్లమధ్య జరిగిన తొలిటెస్టు ఇందుకు కీలకంఅయింది. ఆసీస్‌తో జరిగిన తొలిటెస్టులు ఆతిథ్య కివీస్ చిత్తుగా ఓడింది. ఆసీస్ చేతిలో 172 పరుగులతేడాతో ఓటమిపాలయింది. దీనితో డబ్ల్యుటిసి సైకిల్‌లో ఈమ్యాచ్‌ముందువరకూ అగ్రస్థానంలో ఉన్న న్యూజిలాండ్ తన స్థానం కోల్పోయింది. మూడోస్థానంలో ఉన్న రోహిత్‌సేన మళ్లీ టాప్‌లోకి చేరింది. పాయింట్ల పట్టికలో టీమిండియా 64.58 విజయాలశాతంతో టాప్‌లో ఉంది. న్యూజిలాండ్ 60శాతం, ఆస్ట్రేలియా 59.09శాతంతో రెండుమూడుస్థానాల్లో ఉన్నాయి. బంగ్లాదేశ్ 50శాతంతో నాలుగోస్థానం, పాకిస్థాన్ 36.66శాతంతో ఐదో స్థానంలో నిలిచాయి.ధర్మశాల టెస్టులో గెలిస్తే టాప్ స్థానం ఔజీచీ2తితాూళ;ుంప్టపదిలంగా ఉంటుంది. ఓడితే స్థానం మళ్లీమారుతుంది. గడచిన రెండు పర్యాయాల్లో 2021లో న్యూజిలాండ్, 2023లో ఆస్ట్రేలియాలు భారత్‌ను ఓడించి టెస్టు గదను తన్నుకుపోయాయి. ఈనేపథ్యంలో ఈసారి ఎలాగైనా గదను సాధించాలనే కసితో టీమిండియా ఆడుతోంది.

## చాహల్‌ను భుజాలపై గిరగిరా తిప్పేసిన మహిళా రెజ్లర్

**న్యూఢిల్లీ:** టీమిండియా సీనియర్ క్రికెటర్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్‌క్రికెట్‌లోనే కాకఉండా ఇతర త్రాకూడా చురుగ్గా ఉంటాడు. భార్య ధనశ్రీవర్మతో కలిసి రీల్స్‌చేస్తూ అందరిని ఎంటర్‌టైన్‌చేస్తాడు. తాజాగా ఆతడికి చెందిన ఒక విడియో నెట్టింట వైరల్ అవుతోంది. స్టార్ రెజ్లర్ సంగీత ఫోగట్ బక్కపల్చగా కాస్త ఎత్తు తక్కువగా ఉండే చాహల్‌ను అమాంతం ఎ త్తింది. సంగీత ఫోగట్ ఎవరోకాదు ప్రముఖ రెజ్లర్ భజరంగ్‌పూనియా భార్య.చాహల్ ఫోగట్‌లు ఇటీవల ఒక పార్టీలో కలుసుకున్నారు. ఝలక్



దిక్‌లాజా డ్యాన్స్‌షోలో వీరిద్దరూ భేటీ అయ్యారు. ఏంజరిగిందో తెలీదుకానీ సంగీత మాత్రం చాహల్‌ను తనభుజాలపైకి ఎత్తుకుని గిరగిరా రెండుమూడురౌండ్లు గాలిలో తిప్పేసింది. అందులో నన్ను వదిలేయ్ తల్లీ నాకు తలతిరుగుతోంది అనిచాహల్ సంగీతను సరదాగా అభ్యర్థించాడు.ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అయింది. కాగా చాహల్ భార్య ధనశ్రీ వర్మ మంచి డ్యాన్సర్ ధనశ్రీ ఈ డ్యాన్స్‌షోలో 11వ ఎడిషన్ ఫైనల్‌కు చేరింది.టైటిల్‌పోరుకు ఆమెతో కలిపి మొత్తం ఐదుగురు అర్హత సాధించారు. దీనితో షోకి వచ్చిన చాహల్ తన సతీమణి ధనశ్రీకి ఓటువేయాలని ప్రేక్షకులను కోరాడు.

## టోర్నీలో క్రికెటర్ తలకు తగిలిన బంతి!

**సిడ్నీ:** ఆస్ట్రేలియా క్రికెట్ మరోసారి ఉలిక్కిపడింది. బంతి తలకు తగిలి 26 ఏళ్ల విల్ పుకోస్కీ అనేక్రికెటర్ గాయపడ్డాడు. అదృష్టవశాత్తూ ఎలాంటి హాని జరగనప్పటికీ ఈఉదంతం దివంగత ఫిల్‌హ్యూస్ విషాదాన్ని గుర్తుచేసింది. 2014లో హ్యూస్‌షఫీల్డ్ షీల్డ్‌టోర్నీలో బంతి తలకు తగిలి ప్రాణాలు కోల్పోయాడు. ఇపుడు అదే షెఫీల్డ్ షీల్డ్‌లో ఇంచుమించు అలాంటి ఘటనే జరగడంతోక్రికెట్ ఆసీస్



ఉలిక్కిపడింది. పుకోస్కీఇ తగిలిన గాయం తీవ్రమైంది కానప్పటికీ ఆతడు మ్యాచ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. రిలే మెరిడిత్ వేసిన బంతి పుకోస్కీ హెల్మెట్‌ను బలంగా తాకడంతో కొద్దిసేపు ఆతడు నొప్పితో విలవిల్లాడిపోయాడు. పుకోస్కీ ఆస్ట్రేలియా తరపున ఓ టెస్టుమ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ఆతడు రెండు ఇన్నింగ్స్ ఆడి 72 పరుగులుచేసాడు. ఇందులో ఒక అర్ధశతకం కూడా ఉంది. మ్యాచ్ విషయానికొస్తే షెఫీల్డ్ షీల్డ్‌టోర్నీలోభాగంగా టస్మానియా టైగర్స్ విక్టోరియా జట్లమధ్య మ్యాచ్‌జరుగుతోంది. పుకోస్కీ విక్టోరియాకు, మెరిడిత్ టస్మానియాకు ఆడుతున్నారు. ఈమ్యాచ్‌లో విక్టోరియా విజయానికి చేరువగా ఉంది. మరో 69 పరుగులుచేస్తే జట్టు విజయం సాధిస్తుంది. చేతిలో మరో రెండు వికెట్లు మాత్రమే ఉండటంతో కొంత కలవరపడుతోంది.

## ఐపిఎల్‌స్టార్ ప్రోమో హల్‌చల్!



**ముంబయి:** మరో మూడు వారాల్లో ప్రారంభం కానున్న ఐపిఎల్17వ సీజన్ హంగామా మొదలయిపోయింది. కొద్దిరోజుల క్రితమే బిసిసిఐ ఐపిఎల్ 2024 తొలివిడత షెడ్యూలు విడుదలచేయగా తాజాగా ఈ లీగ్ అఫీషియల్ టెలివిజన్ పార్టనర్ స్టార్ ఐపిఎల్‌ప్రోమో విడుదలచేసింది. రిషబ్‌పంత్, శ్రేయస్ అయ్యర్, కెఎల్‌రాహుల్, హార్థిక్ పాండ్యాలు నటించిన ఈ ప్రమో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతోంది. 90 సెకన్ల నిడివి ఉన్న ఈ యాడ్‌తోస్టార్ ఐపిఎల్‌ప్రారంభంపై మరింత ఆసక్తినిపెంచింది. యాడ్‌లో పంత్ సిక్కువేషధారణలో కనిపించాడు. ఒకపంజాబీ దాబాలోకి వచ్చి గతేడాది ఐపిఎల్ ఫైనల్‌లో గుజరాత్‌టైటాన్స్‌పై సిక్సర్‌కొట్టి గెలిపించినజడేజాను ధోనీ హత్తుకోవడం చూసి కన్నీరు కారుస్తాడు.కెకెఆర్‌కెప్టెన్‌శ్రేయస్ అయ్యర్ యాడ్‌లో ప్యూర్ బెంగాలి అబ్బాయిగా కనిపించాడు. కండ్లకు పాతకాలం నాటి అద్దాలుపెట్టుకుని గత ఏడాది గుజరాత్‌పై రింకూసింగ్ చివరి ఓవర్‌లో ఐదుబంతుల్లో ఐదు సిక్సర్లు కొట్టిన విడియోను ఫ్యామిలీతోచూస్తూఎంజాయ్‌చేసినట్లు కనిపించాడు. లక్నో కెప్టెన్ రాహుల్ ఒక స్టడీ హాల్‌లో చదువుకుంటున్న విద్యార్థిగా కనిపించాడు. చివరిలో హార్థిక్ పాండ్యా కంపెనీ సిఇఒగా నటించాడు.

## రేప్‌కేసులో ఎన్బీయే ఆటగాడికి 90 యేళ్ల జైలు



**లాస్‌ఏంజెల్స్:** ప్రముఖ నటుడు అమెరికాలో నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ (ఎన్బీయే)లో ఆడిన మాజీ ఆటగాడు రషీత్ బైర్డ్‌కు లాస్ ఏంజెల్స్‌కోర్టు షాకిచ్చింది. సెలబ్రిటీ ముసుగులో పలువురిపై అత్యాచారానికి పాల్పడిన కేసుల్లో ఆతడబికి 90 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మూడున్నరేళ్లుగా పోలీసుల కస్టడీలోనే ఉన్న రషీద్‌కు తాజాగడా జైలుశిక్ష ఖరారయింది. ఎన్బీయేలో లాస్‌ఏంజెల్స్ డిఫెండర్స్ తరపున 2008–09 సీజన్‌లో ఆడిన ఈ 39 ఏళ్ల మాజీ ఆటగాడు విల్‌ఫరెల్ నటించిన బాస్కెట్‌బాల్ కామెడీ చిత్రం సెమీప్రోలో కూడా నటించాడు. లాస్‌ఏంజెల్స్ తరపున 22 మ్యాచ్‌లు ఆడినరషీద్ ఓ మహిళతో సెలబ్రిటీ ముసుగులో ముందు నమ్మకస్తుడిగా నటించి తర్వాత తనను లైంగికంగా వేధించి పలుమార్లు అత్యాచారంచేసాడని ఫిర్యాదులో వెల్లడించింది. 2005లో వాషింగ్టన్ లో రషీద్‌తనపై లైంగిక దాడికిపాల్పడినట్లు బాధితురాలు ఫిర్యాదుచేసింది. 2010లో ఒకసారి అరెస్టు అయ్యాడు. తర్వాత 2019లో మరోమహిళను వేధించినట్లు ఫిర్యాదురావడంతో లాస్‌ఏంజెల్స్ పోలీసులు 2020లో కస్టడీలోకి తీసుకుని విచారణతర్వాత ఈకేసులో 90 ఏళ్ల జీవితఖైదు ఖరారుచేసింది.

## 'టైటాన్'కు ఆపిల్ టాటా!

**ముంబై, మార్చి 3:** ఎలక్ట్రిక్ కార్ల పరిశ్రమ గ్లోబల్ వైడ్‌గా వేగంగా విస్తరిస్తోంది. ఆటో మొబైల్ రూపురేఖలను మార్చేస్తోంది. ముఖ్యంగా చైనా, యుఎస్‌ఎ వంటి దేశాల్లో జెట్ స్పీడ్‌తో ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణి దూసుకెళ్తోంది. ఈ క్రమంలో దిగ్గజ ఆటో మొబైల్ కంపెనీలతో పాటు పలు స్టార్టప్‌లు, వేరే రంగాల్లో టాప్ బ్రాండ్లుగా పేరొందిన సంస్థలు ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు, స్కూటర్ల ఉత్పత్తికి ముందడుగు వేశాయి. అలాంటి



వాటిల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సినవి రెండు ఉన్నాయి. అవి ప్రముఖ సెల్‌ఫోన్ కంపెనీలు అయిన జియోమీ, ఆపిల్. ఈ రెండు కంపెనీలు సెల్ఫ్ డ్రైవ్ కార్లను ఉత్పత్తి చేస్తున్నట్లు ప్రకటించాయి. అందులో భాగంగానే ఇటీవల జియోమీ తన కొత్త ఎలక్ట్రిక్ సెడాన్‌ను లాంచ్ చేసింది. కాగా ఆపిల్ మాత్రం అందుకు విరుద్ధంగా వెళ్తోంది. తన ఎలక్ట్రిక్ కార్ల ప్రాజెక్టును పూర్తిగా అటకెక్కించేసింది. కొంతకాలం క్రితం అట్టహాసంగా ప్రకటించిన ఆపిల్ ఎలక్ట్రిక్ కారు ప్రాజెక్టుకు ఆదిలోనే అడ్డంకులు వచ్చాయి. ఉత్పత్తి ప్రారంభం కాక ముందే ప్రాజెక్టుకు స్టాప్‌బోర్డు పడింది. సెల్ఫ్ డ్రైవింగ్ సామర్థ్యంతో తీసుకొస్తున్న ఆపిల్ టైటాన్‌కారు ఇక రోడ్డెక్కే పరిస్థితి లేదు. దాదాపు దశాబ్దకాలం దానిపై పనిచేస్తున్న ఆపిల్, ఏకంగా ప్రాజెక్టు మొత్తాన్నే నిలిపివేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంస్థ అంతర్గత సమావేశంలో ఉద్యోగులకు కంపెనీ సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. అయితే ఆపిల్ అధికారికంగా దీనికి సంబంధించి ఎలాంటి ప్రకటనా చేయలేదు. ఆపిల్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు టైటాన్ కోసం పనిచేస్తున్న సిబ్బందిని కూడా ఏఐ వింగ్‌కు బదిలి చేసినట్లు కూడా తెలిసింది. వాస్తవానికి 2014లోనే ఆపిల్ ఎలక్ట్రిక్ కారు ప్రాజెక్టును ప్రారంభించింది. 2020లో ఓ కీలక ప్రకటన చేసింది. 2024కల్లా సెల్ఫ్ డ్రైవింగ్ కారును తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏకంగా కారు తయారీనే నిలిపివేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనిపై టెక్ వర్గాల్లో విపరీతమైన చర్చ నడుస్తోంది. ఆపిల్ ఇప్పటి వరకూ ఈ కారు ఎలా ఉంటుందో వెల్లడించలేదు. కానీ సెలికాన్ వ్యాలీ రోడ్లపై దాన్ని పరీక్షించి నట్లు పలుమార్లు కథనాలు వెలువడ్డాయి.

## విప్రో సిబ్బందికి జీతాల పెంపు


**ముంబై, మార్చి 3:** అంతర్జాతీయ ఆర్థిక మందగమనం కారణంగా విదేశీ క్లయింట్స్ ఐటిపై వెచ్చించే మొత్తాన్ని తగ్గించుకుంటూ వచ్చారు. దీంతో ఇండియాన్ ఐటి రంగం కొంత మేర కుదేలైంది. ఇదికాస్తా ఉద్యోగుల వేరియబుల్ పే, హైక్‌లపై తీవ్ర ప్రభావం చూపించింది. ఇప్పుడిప్పుడే పరిస్థితులు చక్కబడుతున్న వేళ, ఇండియన్ సాఫ్ట్‌వేర్ దిగ్గజం విప్రో తన సిబ్బందికి గుడ్‌న్యూస్ అందించింది. గత రెండు త్రైమాసికాల్లో సగటున 80శాతం చొప్పున విప్రో తన ఉద్యోగులకు వేరియబుల్ పే విడుదల చేసింది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికంలో ఆ మొత్తాన్ని మరో 5శాతం పెంచినట్లు నివేదికలు చెబుతున్నాయి. అయితే కంపెనీ ఆదాయంలో మూడింట ఒక వంతు వాటా కలిగి ఉన్న ఫుల్‌స్ట్రైడ్ క్లౌడ్ బిజినెస్ శ్రేణికి సెప్టెంబర్ త్రైమాసికంలో 100 శాతం చెల్లించగా, డిసెంబర్‌లో 89.74 శాతం ఫిక్స్ చేయనున్నట్లు తెలుస్తోంది. వేరియబుల్ చెల్లింపు మూడు అంశాలకు లింక్ చేయబడుతుందని విప్రో తన ఉద్యోగులకు ఇటీవల పంపించిన మెయిల్‌లో పేర్కొంది. రాబడి 40శాతం, స్థూల మార్జిన్ 30శాతం, మొత్తం కాంట్రాక్ట్ విలువ 30శాతం ఆధారంగా పేమెంట్ చేయనున్నట్లు తెలిపింది. మార్జిన్లను పెంచడానికి కంపెనీ తన ఉద్యోగులకు జీతాల పెంపును రెండు నుంచి మూడవ త్రైమాసికానికి వాయిదా వేసింది. గత త్రైమాసికాలను పరిగణలోకి తీసుకుంటే విప్రో 22,205 కోట్ల ఆదాయంతో మార్కెట్ అంచనాలను అధిగమించింది. బలహీనమైనడిమాండ్, సీజనల్ కారణాలు, ఉద్యోగులకు జీతాల పెంపు వంటి గట్టి సవాళ్లు ఉన్నప్పటికీ, కంపెనీ మార్జిన్‌లు స్థిరంగా ఉన్నాయి.




## 91వేల కోట్లతో ధోలేరాలో చిప్ తయారీ యూనిట్

### టాటా తైవాన్ పిఎస్‌ఎంసి జాయింట్ వెంచర్‌లో ఏర్పాటు

**ముంబై, మార్చి 3:** దేశంలోని సెమికండక్టర్ పరిశ్రమరంగంలో మొట్టమొదటి చిప్ తయారీ ఫ్యాక్టరీ రాబోతోంది. టాటా, తైవాన్‌కు చెందిన పిఎస్‌ఎంసి భారత్‌లో మొట్టమొదటి చిప్‌ఫ్యాబ్ యూనిట్‌ను గుజరాత్‌లోని ధోలేరాలో ఏర్పాటు చేస్తోంది. మొత్తం రూ.91 వేల కోట్ల పెట్టుబడులతో ఈ చిప్ తయారీ యూనిట్ ఏర్పాటవుతోంది. అంతేకాకుండా నెలకు 50 వేల చిప్ వేఫర్స్ తయారీ సామర్థ్యంతో ఈ యూనిట్ ఏర్పాటవుతోంది. తైవాన్‌లో ఈ రంగానికి చెందిన పవర్‌చిప్ సెమి కండక్టర్ మాన్యుఫ్యాక్చరింగ్‌కార్ప్ (పిఎస్‌ఎంసి) కంపెనీ గుజరాత్‌లో తమ యూనిట్ ఏర్పాటుకు ముందుకువచ్చింది. రానున్న వందరోజుల్లో పనులు ప్రారంభిస్తుందని కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ప్రతి వేఫర్‌లోను ఐదువేలకుపైగా చిప్‌లుంటాయి. ఈ లెక్కన చూస్తే వార్షిక సామర్థ్యం 300 కోట్ల చిప్‌ల తయారీతో ఉంటుందని మంత్రి వివరించారు. దేశంలో మరో రెండు సెమికండక్టర్ యూనిట్లు ఏర్పాటుకు ఆనుమతులు ఇచ్చారు. టాటా సెమికండక్టర్ అసెంబ్లీ, టెస్ట్ యూనిట్‌ను అస్సాంలోనూ, సిజిపవర్ రెనెసాస్ ఎలక్ట్రానిక్స్ స్టార్స్ మైక్రో ఎలక్ట్రానిక్స్ జాయింట్ వెంచర్‌ను గుజరాత్‌లోని సనంద్‌లోను ఏర్పాటు చేస్తుంది. వీటి సమిష్టి పెట్టుబడులు 1.26 లక్షల కోట్లుగా ఉన్నాయని అశ్విని వైష్ణవ్ వివరించారు. గత యేడాది జూన్ లోనే గుజరాత్ వెంచర్‌కు అనుమతులు లభించాయి. మొత్తం మూడు యూనిట్లకుగాను 59వేల కోట్ల తొలి విడత పెట్టుబడులు ఉంటాయని, ఇందుకు కేంద్రం కూడా అనుమతించిందన్నారు. ప్రభుత్వ పరిధిలోని ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం పిఎల్‌ఐను ఈ చిప్స్ ఫ్యాక్టరీలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపింది. ఈ రంగానికి పిఎల్‌ఐ స్కీం కింద 76 వేల కోట్లుగా నిర్ణయించారు. ఇక మూడు నుంచి నాలుగేళ్ల



లోపు సెమికండక్టర్ యూనిట్ నిర్మాణాలు పూర్తవుతాయి. మైక్రాన్‌యూనిట్ నుంచి మొట్టమొదటి చిప్‌ను 2024 డిసెంబరులోనే ఎగుమతులుచేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేసారు.

## వాణిజ్యం

## పాతమోడళ్లపై మారుతి ఆఫర్లు

**ముంబై, మార్చి 3:** ప్రముఖ ఆటోమొబైల్ దిగ్గజం అయిన మారుతి సుజుకీ తన పాపులర్ మోడల్ కార్లపై అదిరే ఆఫర్లను ప్రకటించింది. క్లియరెన్స్ సేల్ కింద ఈ ప్రత్యేక తగ్గింపులను అందిస్తున్నట్లు పేర్కొంది. 2023లో తయారైన మోడళ్లు, ఇంకా అమ్ముడుపోకుండా ఉన్న వాటిపై భారీ తగ్గింపు ధరలను ఇస్తోంది. స్టాక్ ఉన్నంత వరకూ ఈ ఆఫర్లు ఉంటాయని కంపెనీ ప్రకటించింది. వాస్తవానికి ఫ్యాక్టరీ ఇన్వెంటరీని క్లియర్ చేయడానికి డీలర్లు 2023 చివరి నాటికి అధిక మొత్తంలో స్టాక్‌లను పెట్టారు. అయినప్పటికీ విక్రయాల సంఖ్య తక్కువగా ఉంది. ఈ క్రమంలో 2023 మోడళ్లను క్లియర్ చేసేందుకు ఆఫర్లు కొనసాగుతున్నాయి. మారుతి సుజుకీ గ్రాండ్ విటారా, ఇగ్నిస్, సియాజ్, జిమ్నీ వంటి మోడళ్లపై తగ్గింపు లభిస్తోంది. మారుతి సుజుకీ గ్రాండ్ విటారా హైబ్రిడ్, ఫ్రాంక్స్ టర్బో–పెట్రోల్ వేరియంట్‌లపై వరుసగా రూ.79వేలు, రూ.83 వేలు తగ్గింపు లభిస్తోంది. అదనంగా చాలా మంది మారుతి డీలర్లు అమ్మకాలను మరింత పెంచడానికి అన్ని మోడళ్లపై రూ.50వేలు అదనపు నగదు తగ్గింపును అందిస్తున్నారు. మొత్తం మీద 2023 గ్రాండ్ విటారా, ఫ్రాంక్స్ వేరియంట్‌లపై మొత్తం ప్రయోజనాలు రూ.1.30 లక్షల వరకూ ఉంటుంది. మారుతి సుజుకీ ఇగ్నిస్, సియాజ్ 2023 మోడళ్లపై వరుసగా రూ.61వేలు, రూ.48 వేలు అధికారిక తగ్గింపులువస్తాయి. అయితే చాలా డీలర్‌షిప్‌లలో రెండు మోడళ్లకు రూ.లక్షకుపైగా తగ్గింపుతో అందిస్తున్నట్లు చెబుతున్నారు. మారుతి సుజుకీ జిమ్నీ కారుపై అధికారికంగా రూ.1.50 లక్షల తగ్గింపుతో




పాటు, విక్రయాలను పెంచడానికి మారుతి సుజుకి థండర్ ఎడిషన్‌పై తాత్కాలికంగా ధరలను తగ్గించింది. థండర్ ఎడిషన్ ఆఫర్‌లు ప్రస్తుతం అందుబాటులో లేనప్పటికీ, డీలర్లు అధికారిక ఆఫర్‌పై అదనంగా రూ.50వేలు తగ్గింపును అందచేస్తున్నారు. అయితే దీని స్టాక్ చాలా తక్కువగానే ఉంది. ఇప్పటికే చాలా డిస్కౌంట్ యూనిట్లు అమ్ముడయ్యాయి. ఈ తగ్గింపులు ప్రాథమికంగా క్లియరెన్స్ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి అని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం. తగ్గిన ధర ఆకర్షణీయంగా ఉన్నప్పటికీ, సంభావ్య కొనుగోలు దారులు, ముఖ్యంగా రాబోయే 3–5 సంవత్సరాలలో తమ కారును విక్రయించాలని ప్లాన్ చేస్తున్న వారు, పునఃవిక్రయం విలువపై ప్రభావాన్ని పరిగణించాలి. కారు ఒక సంవత్సరం పాతది కాబట్టి, కొత్త 2024 మోడల్‌తో పోలిస్తే ఇది తక్కువ ధరకు పొందవచ్చు.

## బ్యాంకులకు దీటుగా పోస్టాఫీసులు..

**ముంబై, మార్చి 3:** చిన్న మొత్తాల్లో డబ్బు దాచుకునేందుకు పోస్టాఫీసు పథకాలు చాలా అనువుగా ఉంటాయి. స్థిరమైన ఆదాయంతో పాటు పన్ను మినహాయింపులు కూడా కలిగి ఉండడం వీటికి అదనపు హంగు అని చెప్పవచ్చు. పెట్టుబడిదారులకు అందుబాటులో ఉన్న వివిధ పోస్టాఫీసు పథకాలు ఇలా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన రాబడి ఇచ్చే సంస్థ కావడంతో పోస్టాఫీసు పథకాలపై ఈ మధ్య జనం మక్కువ చూపిస్తున్నారు. అందుకే స్టాక్ మార్కెట్, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల కంటే ఎక్కువగా నమ్ముతున్నారు. ఎఫ్‌డిలపై వచ్చే వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుండడం కూడా పోస్టాఫీసు పథకాల వైపు ప్రజలను మళ్లిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఇండియా పోస్ట్ 5 సంవత్సరాల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాను అందిస్తుంది. పోస్టాఫీస్ టైమ్ డిపాజిట్ ఖాతా లేదా నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్ అకౌంట్ స్కీమ్‌గా దీనిని పేర్కొంటారు. వరుసగా 1, 2, 3, 5 సంవత్సరాల పాటు సౌకర్యవంతమైన డిపాజిట్ కాలాన్ని ఆఫర్ చేస్తోంది. ఇది ఇఇఇ కేటరిగీ కిందకు వస్తుంది. తద్వారా పెట్టుబడి పెట్టేటప్పుడు, విత్‌డ్రా సమయంలోనూ టాక్స్ మినహాయింపు లభిస్తుంది. కనీస పెట్టుబడి కూడా కేవలం వెయ్యి రూపాయలే. పన్ను ఆదా చేయాలనుకునే వారి కోసం ఈ పోస్టాఫీస్ టాక్స్ సేవింగ్ ఎఫ్‌డిని పోస్టల్ విభాగం అమలు చేస్తోంది. దీని ద్వారా 7.5శాతం మేర వడ్డీ పొందవచ్చు. అన్ని ఇతర పోస్టాఫీసు ఎఫ్‌డిలలో ఇదే అత్యధిక వడ్డీరేటు కావడం విశేషం. ఇందులో 5యేళ్ల పాటు 10 లక్షలు పెట్టుబడి పెడితే, 4,49,948 మొత్తం వడ్డీ రూపంలో అదనంగా అందుతుంది. ఫలితంగా మెచ్యూరిటీ విలువ దాదాపు 15 లక్షల వరకు ఉంటుంది. ఆకట్టుకునే రాబడితో పాటు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద పన్ను ప్రయోజనాలను కూడా ఈ అయిదేళ్ల ఎఫ్‌డి అందిస్తుంది. కాబట్టి 1.50 లక్షల వరకు మినహాయింపును క్లెయిమ్ చేయవచ్చు.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.